జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 26 సెప్టెంబర్ 2026 | సంపుటి: 19 | సంచిక: 200 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , శ్రావణ మాసము , తిథి: చతుర్దశి - 10:34:59 వరకు నక్షత్రంమాఘ - 14:05:10 వరకు కరణంశకుని - 10:34:59 వరకు, చతుష్పాద - 21:43:34 వరకు పక్షంకృష్ణ యోగంసిద్ధ - 19:17:38 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## సీబీఎస్ఈ నూతన చైర్మన్‌గా మందీప్ కే బండారి..!

సీనియర్ ఐఏఎస్ అధికారి మందీప్ కే బండారి సీబీఎస్ఈ నూతన చైర్మన్‌గా నియమితులయ్యారు. ఇటీవల ప్లస్ టూ పరీక్షల ఆన్ స్క్రీన్ మార్కుల్లో అవకతవకలతో తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న సీబీఎస్ఈని ఇకపై ఆయన నడిపించనున్నారు. తదుపరి చైర్మన్‌గా ఆయన నియామకానికి క్యాబినెట్ కమిటీ శుక్రవారం ఆమోదం తెలిపింది. సీబీఎస్ఈ

మిగతా 2లో..

## అరికెపూడి గాంధీకి ఈడీ నోటీసులు

### సాహితీ ఇన్‌ఫ్రా కేసులో సమన్లు జారీ

హైదరాబాద్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు జారీ చేసింది. సాహితి ఇన్‌ఫ్రాటెక్ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మనీలాండరింగ్ కేసులో భాగంగా ఈ సమన్లు జారీ చేసింది. ఈనెల 27వ తేదీన విచారణకు హాజరుకావాలని అరికెపూడి గాంధీని ఈడీ ఆదేశించింది. సాహితి ఇన్‌ఫ్రా నుంచి అరికెపూడి గాంధీకి సంబంధించిన బ్యాంకు ఖాతాల్లోకి సుమారు

మిగతా 2లో..



# బైబై గణేశా..

## గంగమ్మ ఒడికి చేరిన మహాగణపతి

ఖైరతాబాద్ మహా గణేషుడి నిమజ్జనం ముగిసింది. గంగమ్మ ఒడికి చేరాడు భారీ గణనాథుడు. ఎన్టీఆర్ మార్గ్‌లోని క్రేన్ నెంబర్ 4 దగ్గర ఖైరతాబాద్ మహా గణేష్ నిమజ్జన ప్రక్రియ పూర్తయింది. బడా గణేష్ నిమజ్జనం తిలకించేందుకు హుస్సేన్ సాగర్‌కు భారీగా తరలివచ్చారు భక్తులు. దీంతో హుస్సేన్ సాగర్ పరిసర ప్రాంతాలు మొత్తం భక్తులతో కిక్కిరిపోయాయి. ఎన్టీఆర్ మార్గ్ మొత్తం డప్పు చప్పుళ్లు.. తీన్మార్ డాన్సర్లతో మార్మోగింది. ఆ మహా గణేషుడు గంగమ్మ ఒడికి చేరుతున్న తరుణంలో బై బై గణేశా అంటూ భక్తులు చేసిన నినాదాలతో పరిసర ప్రాంతాలు మొత్తం దద్దరిల్లాయి.

- ఖైరతాబాద్ గణపతి నిమజ్జనం పూర్తి
- జయజయధ్వనాల మధ్య నిమజ్జనం
- అశేషంగా తరలివచ్చిన భక్తజనులు
- భక్తులతో జనసంద్రంగా ఖైరతాబాద్
- భారీ భద్రతా వలయంలో నగరం
- నగర వీధుల్లో మ్రోగిన జై గణేశ నినాదాలు
- రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిమజ్జన ప్రక్రియ
- రూ.39 లక్షలు పలికిన బాలాపూర్ లడ్డూ
- 32 ఏళ్లుగా సాగుతున్న లడ్డూ వేలం పాట



ఖైరతాబాద్ గణేశుడి నిమజ్జనం విజయవంతంగా పూర్తయింది. ఈ ఏడాది 69 అడుగుల ఎత్తులో 'పంచముఖ సంకటహర మహాగణపతి'గా దర్శనమిచ్చిన స్వామి గంగమ్మ ఒడికి చేరాడు. ఎన్టీఆర్ మార్గ్‌లోని క్రేన్ నంబర్ 4 వద్ద మధ్యాహ్నం 2.15 గంటలకు భారీ క్రేన్ల సాయంతో నిమజ్జన ప్రక్రియను అధికారులు పూర్తి చేశారు. హుస్సేన్‌సాగర్ వద్దకు చేరుకుని భక్తులు బైబై గణేశా అంటూ నినాదాలు చేస్తుంటే గంగమ్మ ఒడికి



చేరాడు. శుక్రవారం ఉదయం ఖైరతాబాద్ గణేష్ శోభాయాత్ర ఆలస్యంగా ప్రారంభమైనా నిమజ్జనం మాత్రం కాస్త వేగంగా జరిగిందని చెప్పవచ్చు. ఉదయం 6 గంటలకు శోభాయాత్ర ప్రారంభ కావాల్సి ఉండగా, బాహుబలి క్రేన్ పైపులలో టెక్నికల్ ప్రాబ్లం కారణంగా దాదాపు మూడు గంటలు లేటయింది. ఉదయం 9.30 గంటలకు ఖైరతాబాద్ నుంచి బడా గణేశుడి శోభాయాత్ర కనులపండువగా ప్రారంభమైంది. సెన్సేషన్ థియేటర్, రాజ్‌దూత్ చౌరస్తా, టెలిఫోన్ భవన్ నుంచి ఇక్బాల్ మినార్, తెలంగాణ తల్లి చౌరస్తా మీదుగా ఎన్టీఆర్ మార్గ్ వరకు ఈ ఖైరతాబాద్ గణేషుడి శోభాయాత్ర సాగింది. ఈ ఏడాది కూడా బడా గణేషుడ్ని పర్యావరణ హితంగా మట్టితోనే రూపొందించారు. అంతకుముందు శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే దానం నాగేందర్ బడా గణేష్ వాహనం ముందు డ్యాన్స్ చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎమ్మెల్యే పదవిపై సుప్రీంకోర్టులోనూ

మిగతా 2లో..




### సీఈసీ తక్షణమే రాజీనామా

# చేయాల్సిందే

## ఈసి జ్ఞానేశ్‌కుమార్ అప్రూవర్‌గా మారాలి

- కాంగ్రెస్ పార్టీ, విపక్షాల క్షేత్రస్థాయి డిమాండ్
- దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టిన కాంగ్రెస్
- 13 కోట్ల మంది ఓటర్ల పేర్లు తొలగించారు
- బీజేపీ పార్టీ సాకులు చెప్పడం ఆపేయాలి
- కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ డిమాండ్
- ఢిల్లీలో ఈసీఐ వద్ద భారీగా భద్రత పెంపు



ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ దేశవ్యాప్తంగా శుక్రవారం నిరసనలు చేపట్టింది. ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసేలా, ఎస్ఐఆర్ ప్రక్రియలో అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ, సీఈసీ పదవి నుంచి ఆయనను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేసింది. జమ్మూకశ్మీర్, అసోం, ఉత్తరాఖండ్, బంగాల్, ఉత్తరప్రదేశ్, చంఢీగఢ్, మణిపుర్ తదితర రాష్ట్రాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఆయా రాష్ట్రాల్లోని ఎన్నికల సంఘం కార్యాలయాల వైపు ర్యాలీ చేస్తూ సీఈసీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు."ఓటు చోరీ

మిగతా 2లో..

## సీఈసీపై క్రిమినల్ దర్యాప్తు చేపట్టండి

### సుప్రీంకోర్టులో దాఖలులైన పిటిషన్

చీఫ్ ఎలక్షన్ కమీషనర్ జ్ఞానేశ్ కుమార్ పై సుప్రీంకోర్టులో పిల్ దాఖలైంది. సీఈసీ జ్ఞానేశ్‌పై క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేపట్టాలని ఆ పిల్‌లో డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో అక్రమ రీతిలో ఓట్లను డిలీట్ చేసినట్లు ఆయనపై ఆరోపణలు వస్తున్న

మిగతా 2లో..

## ఓటు బ్యాంక్ రాజకీయాలపై కాదు

### సామాజిక సంస్కరణలపై దృష్టి పెట్టండి

### కార్యకర్తలకు ప్రధాని మోదీ పిలుపు

ఓటు బ్యాంకు రాజకీయాలకు బదులుగా సామాజిక సంస్కరణలు, సానుకూల మార్పులపై దృష్టి సారించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బీజేపీ కార్యకర్తలకు శుక్రవారం పిలుపునిచ్చారు. వారణాసి నుంచి వాద్‌నగర్ వరకు సాగుతున్న సేవా యాత్ర (మోటార్ సైకిల్ ర్యాలీ)లో పాల్గొంటున్నవారితో వర్చువల్

మిగతా 2లో..

## ఆర్టీసీ ఎన్నికల్లో టీడబ్ల్యూయూకే కాంగ్రెస్ మద్దతు

### బొంతు రామ్మోహన్‌కు కీలక బాధ్యతలు ఇచ్చాం

### టీడబ్ల్యూయూకు నాయకులందరూ సహకరించాలి

### టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడి

తెలంగాణ ఆర్టీసీలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల వేడి మొదలైంది. దాదాపు 8 ఏళ్ల విరామం తర్వాత జరుగుతున్న ఈ ఎన్నికలకు అక్టోబర్ 9వ తేదీన పోలింగ్ నిర్వహించనుండగా.. ఇప్పటికే పలు కార్మిక సంఘాలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈ క్రమంలో అధికార కాంగ్రెస్ పార్టీ తన మద్దతును ఒక యూనియన్‌కు ప్రకటించడం చర్చనీయాంశంగా

మిగతా 12లో..

### కేరళం రాజకీయాలతో ఢిల్లీలో

# సునామీ రేపుతుంది

- మతతత్వ శక్తులను వ్యతిరేకించడమే నిజమైన నివాళి
- ఓట్లు, పార్టీలు, నిధుల దొంగతనం.. కేంద్రం నినాదం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శలు
- సీఎం రేవంత్ రెడ్డికి 'ఆర్యదాన్ మొహమ్మద్' అవార్డు
- కేసీ వేణుగోపాల్ చేతుల మీదుగా అవార్డు బహుకరణ
- తెలంగాణలో సంక్షేమ పథకాలకు గుర్తింపుగా ఎంపిక



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్ఠాత్మక 'ఆర్యదాన్ మొహమ్మద్ ఉత్తమ ప్రజాసేవ పురస్కారం-2026' అందుకున్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కేరళ మాజీ మంత్రి దివంగత ఆర్యదాన్ మొహమ్మద్ నాలుగో వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం కేరళలోని నీలంబూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ పురస్కారాన్ని స్వీకరించారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చేతుల మీదుగా రేవంత్ రెడ్డి ఈ అవార్డును అందుకున్నారు. తెలంగాణలో రైతులు, బడుగు బలహీన వర్గాలు, సామాన్య ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రేవంత్ రెడ్డి నాయకత్వ పటిమ, ప్రజాస్వామ్య విలువల పట్ల ఉన్న నిబద్ధతను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు ఆర్యదాన్ మొహమ్మద్ ఫౌండేషన్ ప్రకటించింది. ఈ అవార్డు కింద లక్ష రూపాయల నగదు బహుమతి, ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందజేశారు. ఎంపీ బెన్నీ బెహనాన్, కేరళ మంత్రి ఏపీ అనిల్ కుమార్, ప్రముఖ మేధావి కల్పేట నారాయణన్ సభ్యులుగా ఉన్న జ్యూరీ రేవంత్ రెడ్డిని ఈ

మిగతా 12లో..

# టీజీ టీమార్స్..

- ట్రాఫిక్ సమస్యకు శాస్త్రీయ పద్ధతులు
- అత్యాధునిక టెక్నాలజీ వినియోగం
- ప్రమాదాలపై వేగవంతమైన స్పందన
- ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి అడుగులు
- కీలక నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం



తెలంగాణలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, రోడ్డు ప్రమాదాలు, హైవేలపై భద్రతా సమస్యలకు సమగ్ర పరిష్కారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ట్రాఫిక్ నిర్వహణను కేవలం చలాన్ల జారీ, ఉల్లంఘనలపై చర్యలకే పరిమితం చేయకుండా.. శాస్త్రీయ పద్ధతులు, అత్యాధునిక టెక్నాలజీ, ప్రమాదాలపై వేగవంతమైన స్పందనకు ప్రాధాన్యం ఇస్తూ తెలంగాణ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ , రోడ్ అండ్ రైల్ సేఫ్టీ బ్యూరో (టీజీ-టీమార్స్)ను ఏర్పాటు చేసింది. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జీఓ 135 జారీ చేసింది. రాష్ట్ర పోలీస్ శాఖలో ప్రత్యేక విభాగంగా ఏర్పాటైన టీజీ-టీమార్స్ హైదరాబాద్ కేంద్రంగా పనిచేయనుంది. ఏడీజీపీ లేదా ఐజీపీ స్థాయి అధికారి దీనికి డైరెక్టర్‌గా వ్యవహరించనున్నారు. ఈ బ్యూరో రాష్ట్ర రోడ్డు భద్రతా మండలి పరిధిలో పనిచేస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఉన్న ఈ మండలి తీసుకునే నిర్ణయాలను క్షేత్రస్థాయిలో అమలు చేయడం, ట్రాఫిక్ విభాగాలకు ఉమ్మడి

మిగతా 2లో..

## మోటార్లు నడిపి రిజర్వాయర్లను నింపాలి

- ఎల్లంపల్లి వద్ద వరద ప్రవాహం పెరుగుతోంది
- చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏం లాభం?
- ఎల్‌నినోను సాకుగా చూపకుండా కళ్ళు తెరవండి
- మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి హరీష్‌రావు సూచన



ప్రస్తుతం గోదావరి నదిలో ఎల్లంపల్లి వద్ద వరద ప్రవాహం భారీగా కొనసాగుతున్నందున మోటార్లు నడిపి రిజర్వాయర్లను నింపాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు సూచించారు. ఈ మేరకు శుక్రవారం లేఖను రాశారు. ఇప్పటికైనా కళ్లు తెరచి , చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏం లాభం లేదని పేర్కొన్నారు. ఎల్‌నినోను సాకుగా చూపకుండా, అందివచ్చిన గోదావరి వరద జలాలను సద్వినియోగం చేసుకునేలా ఆన్-ఆఫ్ పద్ధతిలో కాకుండా 24 గంటల పాటు అన్ని మోటార్లు నడిపి జలాశయాలను నింపాలని డిమాండ్ చేశారు. గోదావరి జలాల ను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలనే

మిగతా 12లో..

# సంపాదకీయం

## విశ్వసనీయత ఎక్కడ?

దేశంలో కీలక స్థానంలో ఉండి ఎలక్షన్ వ్యవస్థను సవ్య దిశలో నడపాల్సిన సంస్థ నేడు దేశ వ్యాప్తంగా విమర్శలపాలు అవుతోంది. దీనికి కారణం భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ అని ప్రతిపక్షాలు, ఇటు సాధారణ ప్రజలు సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం పనితీరుపై విపక్షాలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నాయి. ఈ క్రమంలో భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై అభిశంసనకు సిద్ధమయ్యాయి. ఎన్నికల సంఘంలోనే విభేదాలు ఉన్నట్లు జాతీయ మీడియాల్లో వస్తున్న వరుస కథనాల నేపథ్యంలో ఆయనను తొలగించాలని కోరుతున్నాయి. ఈ మేరకు పార్లమెంట్ ఉభయ సభల్లో తీర్మానం ప్రవేశపెట్టేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ప్రస్తుతం ఈ అభిశంసన తీర్మాన నోటీసులకు సంబంధించి ముసాయిదా రూపొందించే పనిలో ఉన్నారని, న్యాయ నిపుణుల పరిశీలన తీసుకొని ఒకటి రెండు వారాల్లోగా లోక్‌సభ, రాజ్యసభల్లో నోటీసులు ఇవ్వనున్నట్లు సమాచారం. దీనికి సంబంధించి కాంగ్రెస్ ఇతర ప్రతిపక్ష పార్టీలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ప్రధానంగా సర్ ప్రక్రియ చుట్టూ తలెత్తిన వివాదాలే ఈ పరిణామానికి కారణంగా నిలిచాయి. ఎస్ఐఆర్‌కు సంబంధించిన నిర్ణయాలు, ఓటర్ల నమోదు, పేర్ల తొలగింపు, పునరుద్ధరణ వంటి అంశాలపై ఎన్నికల కమిషన్‌లోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయని జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ రిపోర్ట్ ప్రకారం– ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి గత 10 నెలల వ్యవధిలోనే ఎస్ఐఆర్‌కు సంబంధించిన నిర్ణయాలపై కనీసం 14 సార్లు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు పేర్కొంది. ఇంకా కొన్ని సౌకర్యాలకు సంబంధించిన యాక్సెస్ కోసం గోవా చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, ఢిల్లీలోని ఎన్నికల సంఘం అధికారులను 7 రోజుల్లో 8 సార్లు సంప్రదించినప్పటికీ స్పందన రాలేదని మరో నివేదికలో తెలిసింది. ఈ నేపథ్యంలోనే ఎన్నికల సంఘం పనితీరుపై కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. ఎన్నికల సంఘం పనితీరు రోజురోజుకూ అనుమానాస్పదం అవుతుండటం ఆందోళన కలిగిస్తుంది. ప్రజాస్వామ్య వ్యవస్థ ఆరోగ్యానికి ఇది ఏమాత్రం మంచిది కాదు. ఎన్నికల కమిషన్ 'సర్' ప్రక్రియ నిర్వహణలో ప్రధాన కమిషనర్ (సీఈసీ), ఇద్దరు కమిషనర్ల మధ్య అభిప్రాయభేదాలు పొడసూపడం, అవి చినికి చినికి గాలివానగా మారి మీడియాకు పొక్కడంతో ఇప్పటివరకు ఊహాగానాల రూపంలో కొనసాగిన అనుమానాలు ఇంకా బలపడ్డాయి. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ పనితీరు మొదటి నుంచి వివాదాస్పదంగానే ఉంటూ వచ్చింది. ఇప్పుడు ఆయన పనితీరుపై ఏకంగా కేంద్ర క్యాబినెట్ సెక్రటరీకి కమిషనర్లు ఫిర్యాదు చేసినట్లు వెలువడిన వార్తలు కమిషన్ కన్నా ఎక్కువగా ప్రభుత్వాన్ని ఆత్మరక్షణలో పడవేశాయి ఎన్నికల వ్యవస్థ పారదర్శకత, నిష్పాక్షికతపై నీలినీడలు అలుముకోవడం విచారకరం. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) మొదలైనప్పటి నుంచీ దీని తీరుపై విమర్శలు వెల్లువెత్తుతుండటం తెలిసిందే. అది సవరణ కాదని, పాలక పక్షానికి అనుకూలంగా ఓట్ల తొలగింపు మాత్రమేనని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. దీనికితోడు సీఈసీ వ్యవహార శైలి కూడా అభ్యంతరకరంగా ఉండటంతో కమిషన్ విశ్వసనీయత దెబ్బతిన్నది. ఆయన ఎన్నికల అధికారిలా కాకుండా చవకబారు రాజకీయ నాయకుడిలా మాట్లాడుతుండటం చర్చనీయాంశమవుతున్నది. ఆటలో రిఫరీ తటస్థంగా ఉండాలి అనేది వేరే చెప్పాల్సిన పనిలేదు. పార్టీలు తొండాట ఆడకుండా చూడాల్సిన ఎన్నికల సంఘం పక్షపాత వైఖరి అవలంబించినట్టు కనిపించడం ఏమాత్రం అభిలషణీయం కాదు. ఎన్నికల ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా సాగకపోతే ప్రజాస్వామ్యమే అర్థరహితం అవుతుంది. ఇటీవలి కాలంలో, మరీ ముఖ్యంగా కేంద్రంలో బీజేపీ అధికారం చేపట్టాక ఒకటొకటిగా రాజ్యాంగ సంస్థలు తమ స్వతంత్ర ప్రతిపత్తిని తాకట్టు పెట్టి సర్కార్‌కు 'జీ హుజూర్.. జో హుకుం'గా తయారు కావడమనే విపరీత ధోరణి మొదలయ్యింది. ఆ జాబితాలో ఎన్నికల సంఘం చేరడం ప్రజాస్వామ్యానికి ఉత్పాతమే. ఇటీవలి కాలంలో ఈసీ పాలక పక్షానికి పూర్తి అనుకూలంగా వ్యవహరించడంతో ఆ అనుమానాలు బలపడుతున్నాయి. టీఎన్ శేషన్ సీఈసీగా ఉన్నరోజుల్లో ఏకవ్యక్తి ఆధిపత్యం పతాకస్థాయికి చేరుకోవడంతో భిన్నమైన ఆలోచనలకు వీలు కల్పిస్తూ ముగ్గురు కమిషనర్ల పద్ధతి ప్రవేశపెట్టారు. అయినప్పటికీ సదరు ముప్పేటవ్యవస్థను తోసిరాజని ప్రస్తుత సీఈసీ ఇష్టారాజ్యం చెలాయిస్తున్నారని అనడానికి గత 10 నెలల కాలంలో 14 సార్లు కమిషనర్లు ఫిర్యాదు చేయడంతో కమిషన్ వ్యవహారశైలిపై ప్రశ్నలు రేకెత్తుతు న్నాయి. కమిషనర్లు సీఈసీపై చేసిన ఫిర్యాదుల్లో ప్రధానమైనవి ఎన్నికల డాటాబేస్ కేంద్రీకరణ, ఎలాంటి చట్టపరమైన మద్దతు లేకుండానే ఫామ్ 6 మార్చేయడం, ఓటర్ల చేర్పునకు వ్యతిరేకంగా అప్పీళ్లను అనుమతించడం వంటివి ఉన్నాయి. ముఖ్యంగా గోవాలో అర్హులైన 97 మంది ఓటర్లకు జాబితాలో చో టు దక్కకపోవడం అనేది మరో ఫిర్యాదు. తనమీద కమిషనర్లే ఫిర్యాదులు చేస్తుంటే సీఈసీ మాత్రం 'ఏకగ్రీవ నిర్ణయాలు తీసుకున్నట్టు' బుకాయించడం ఏ మాత్రం సరైంది కాదు. ఇదంతా చినికి చినికి కాలివానగా మారిన ట్టు తాజాగా కమిషనర్ల ఎంపిక ప్రక్రియ కూడా వివాదాల్లో చిక్కుకోవడం చాలా దారుణం. ఎంపిక కమిటీలో ప్రధాని, ప్రతిపక్ష నేత, సీజేఐ ఉండాలని సుప్రీంకోర్టు ఇదివరకు సూచించింది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆ సూచనను తుంగలో తొక్కి సీజేఐ స్థానంలో కేంద్ర హోంమంత్రిని చేరుస్తూ 2023లో చట్టం తెచ్చింది. ఈ కేసుపై విచారణ జరుపుతున్న సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం విస్తృత స్థాయిలో ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనానికి దానిని పంపించాలని నిర్ణయించడం సమస్య తీవ్రతను తెలియజేస్తున్నది. మరోవైపు తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా గురువారం దిల్లీలోని పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌లో సీఈఓ జ్ఞానేశ్ కుమార్‌పై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఏకపక్ష నిర్ణయాలు, విధివిధానాల ఉల్లంఘన, ఓటరు జాబితాల్లో మార్పులకు సంబంధించి అవకతవకలకు పాల్పడ్డారంటూ ఆమె ఆరోపణలు చేశారు. సీఈసీ అండ్ ఈసీ యాక్ట్ 2023 సెక్షన్ 16 కింద, ఎన్నికల సంఘంలోని ముగ్గురు కమిషనర్లు కలిసి తీసుకునే ఉమ్మడి నిర్ణయాలకే చట్టపరమైన రక్షణ (ఇమ్యూనిటీ) వర్తిస్తుందని, ఒంటరిగా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్న సీఈసీకి ఈ రక్షణ వర్తించదని ఆమె వాదించారు. కాంగ్రెస్ సీనియర్ నేత ప్రమోద్ తివారీ కూడా ఎన్నికల కమిషన్ తాజా నిర్ణయాలపై తీవ్రంగా విమర్శించారు. సీఈసీపై వస్తున్న ఆరోపణలకు ఎన్నికల కమిషన్ లేదా సీఈసీనే సమాధానం ఇవ్వాల్సి ఉండగా, బీజేపీ నేతలు ఎందుకు స్పందిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. మరోవైపు ఎస్ఐఆర్ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని కాంగ్రెస్ ఎంపీ, సీనియర్ నేత రణదీప్ సుర్జేవాలా డిమాండ్ చేశారు. ఎన్నికల కమిషన్‌పై తీవ్ర ఆరోపణలు చేస్తూ సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని, ఆయనపై క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ చేయాలని కోరారు. ఈ ఎస్ఐఆర్ కారణంగా 19 రాష్ట్రాల్లో ఏకంగా 13 కోట్ల మందిని ఓటరు లిస్ట్ నుంచి తొలగించారని, కర్ణాటకలోనే 1.08 కోట్ల పేర్లు తొలగించారని ఆరోపించారు. మరో 43 లక్షల మందికి నోటీసులు కూడా ఇచ్చారని మండిపడ్డారు. సీఈసీని తొలగించడానికి ప్రతిపక్షాలు సిద్ధపడటం ఇదేం తొలిసారి కాదు. గతంలోనూ ఇది జరిగింది. ఈ ఏడాదే మార్చిలో ఒకసారి, మళ్లీ ఏప్రిల్‌లో కూడా సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని నోటీసులు సమర్పించాయి. అయితే అప్పుడు సరైనంత సంఖ్యాబలం లేకపోవడం, ఇతర ప్రక్రియల నేపథ్యంలో అవి తిరస్కరణకు గురయ్యాయి. ప్రస్తుతం మరోసారి ఉభయ సభల్లో నోటీసులు ఇచ్చేందుకు ప్రతిపక్షాలు సిద్ధమవుతున్నాయి. ఏదేమైనా ఇలా అబాసుపాలు కావడం దేశ చరిత్రలో మొదటి సారి కావడం విశేషం. ఇక ఈసి తన నిజాయితీని నిరూపించుకొని కొనసాగుతారా? లేక దిగిపోతరా? అన్నది నేడు అందరి మదిలో మెదులుతున్న ప్రశ్న.

### సీఈసీ తక్షణమే రాజీనామా

# చేయాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

చేస్తూ ఎన్నికల సంఘం బీజేపీ ప్రభుత్వాలను అధికారంలోకి తెస్తోంది. రాహుల్ గాంధీ ఈ విషయాన్ని గత మూడేళ్లుగా చెబుతూ వస్తున్నారు. ఈ రోజు అది వాస్తవమని రుజువైంది. రాహుల్ దృఢ సంకల్పానికి నేను సెల్యూట్ చేస్తున్నాను. ఇది దేశానికి ఎంతో మేలు చేస్తుంది. మాకు నిష్పక్షపాతమైన, స్వచ్ఛమైన ఎన్నికలు కావాలి" అని ఉత్తరాఖండ్ పీసీసీ అధ్యక్షుడు గణేశ్ గోడియాల్ అన్నారు. యూపీలోని లఖ్‌నవూలో కాంగ్రెస్ కార్యకర్తలు ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా ప్రదర్శనలు నిర్వహించారు. హజ్రత్ గంజ్‌లోని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయాన్ని ముట్టడించేందుకు వారు ప్రణాళికలు వేస్తున్నట్లు సమాచారం. మణిపుర్‌లో కాంగ్రెస్ నేతలు సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను అరెస్టు చేసి, విచారణ చేయాలని డిమాండ్ చేస్తూ లాంఫెల్‌పట్‌లోని ప్రధాన ఎన్నికల కార్యాలయంవైపు ర్యాలీ నిర్వహించారు. తర్వాత ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. తర్వాత ఈ నిరసన కార్యక్రమం హింసాత్మకంగా మారింది. దీనితో పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. కాంగ్రెస్ నిరసనల నేపథ్యంలో పోలీసులు జమ్మూకశ్మీర్‌లో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. అయితే శ్రీనగర్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు శాసన సభ లోపల నిరసన ప్రదర్శనలు చేశారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ బ్యానర్లు ప్రదర్శించారు. అలాగే గువాహటి, చండీగఢ్, దేహ్రాదూన్, లఖ్‌నవూ, కోల్‌కతాల్లో కూడా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు నిరసనలు చేపట్టారు. మరోవైపు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) తమ రాష్ట్ర విభాగాలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఆయా రాష్ట్రాల్లోని ఎన్నికల సంఘాల కార్యాలయాల వరకు పాదయాత్రలు నిర్వహించాలని స్పష్టం చేసింది. మరోవైపు బీఎల్ఓ అప్లికేషన్ లో ప్రత్యేకంగా 'మార్క్ వీఐపీ' ఫీచర్‌ను సృష్టించి, ఓటర్ సమానత్వంపై ఎన్నికల సంఘం దాడి చేసిందని కాంగ్రెస్ ఆరోపించింది. అసలు ఎన్నికల సంఘం భారతీయ ఓటర్లను ఎందుకు, ఏ ప్రాతిపదికన వేరు చేస్తోందని ప్రశ్నించింది. అందుకే సీఈసీ జ్ఞానేశ్ కుమార్ అప్రూవర్‌గా మారాలని, విచారణను ఎదుర్కోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. అంతేకాదు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌లను వదిలిపెట్టబోమని స్పష్టం చేసింది. కాగా, సీఈసీ తీసుకున్న ఎస్ఐఆర్‌తో సహా పలు కీలక నిర్ణయాలు చెల్లవని కాంగ్రెస్ అధికార ప్రతినిధి పవన్ ఖేడా పేర్కొన్నారు. సుప్రీంకోర్టు జరుగుతున్న అన్ని పరిణామాలను గమనిస్తోందని, సరైన సమయంలో సరైన చర్యలు తీసుకుంటుందనే నమ్మకం తమకు ఉందని ఆయన అన్నారు. ఎస్ఐఆర్‌కు సంబంధించిన నిర్ణయాలు, ఆదేశాలపై ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి 10 నెలల వ్యవధిలో కనీసం 14సార్లు అభ్యంతరం వ్యక్తం చేశారని గురువారం ఓ ప్రముఖ పత్రిక తన నివేదికలో పేర్కొంది. దీనితో ఒక్కసారిగా దేశవ్యాప్తంగా నిరసనలు చెలరేగాయి. పలు ప్రతిపక్షపార్టీలు, సీజేపీ సీఈసీ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనలు చేపట్టాయి. అయితే ఎన్నికల కమిషనర్లు తెలిపిన సంస్థాగత అభ్యంతరాలను అసమ్మతిగా అభివర్ణించడాన్ని ఎన్నికల సంఘం తోసిపుచ్చింది. ఇవన్నీ తమ రోజువారీ పనిలో భాగమేనని తెలిపింది. ఎస్ఐఆర్‌తో సహా అన్ని విషయాల్లో తుది నిర్ణయం ఏకగ్రీవంగానే తీసుకున్నట్లు స్పష్టం చేసింది. ఏదేమైనప్పటికీ, పార్లమెంట్ ఉభయ సభల్లో సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై విపక్ష పార్టీలు అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టే ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఈ సెప్టెంబర్ 29న దిల్లీలో జరగనున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఎస్ఐఆర్, ఎన్నికల సంఘం అంతర్గత పనితీరు మొదలైన అంశాలపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై వివాదం చెలరేగిన నేపథ్యంలో, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ శుక్రవారం బీజేపీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎస్ఐఆర్ చేపట్టి దేశంలో 13 కోట్ల మంది పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించారని ఆమె ఆరోపించారు.

తన సోదరుడు రాహుల్ గాంధీ ఇందుకు సంబంధించిన ఆధారాలను ప్రజలందరికీ అందుబాటులో ఉంచారని అన్నారు. ఈ విషయంపై అధికార బీజేపీ ఇచ్చిన వివరణలను ఆమె తోసిపుచ్చారు. ఈ సమస్యను కేవలం ఒక రాజకీయ ఆరోపణగా కొట్టిపారేయలేమని అన్నారు."క్షమించండి. ఇది చాలా పాతబడిన, బలహీనమైన వాదన. ఎస్ఐర్ ప్రక్రియలో అక్రమాలు జరిగాయన్న దానికి ఆధారాలు ఉన్నాయి. నా సోదరుడు చాలా విలేకరుల సమావేశాల్లో వాటిని చూపించారు. ప్రజల ముందు ఆ ఆధారాలను ఉంచారు. ఇప్పుడు ఆ విషయం స్పష్టమైంది. దేశవ్యాప్తంగా 13 కోట్ల మంది ఓటర్ల పేర్లు తొలిగించారు. దీనిపై బీజేపీ కుంటిసాకులు చెప్పడం మానేయాలి" అని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. "ఎన్నికల ప్రక్రియలో ఏ రకమైన జోక్యం చేసుకున్నా, అది ప్రజాస్వామ్యపరంగా, రాజ్యాంగపరంగా తీవ్రమైన నేరం అవుతుంది. వారు (బీజేపీ) మన ఎన్నికల్లో జోక్యం చేసుకుంటుంటే, వారి నాయకత్వం ఎన్నికల సంఘం చేత ఇలా చేయిస్తుంటే, అది దేశద్రోహ చర్య అవుతుంది. వారు ఈ విషయాన్ని గ్రహించాలి. అలాగే వారు ఆ బాధ్యతను తీసుకోవాలి. ఒకవేళ వారు ఎలా చేయకపోతే ఎందుకు బహిరంగంగా చెప్పలేకపోతున్నారు. దేనికి వాళ్లు భయపడుతున్నారు?" అని ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. అంతేకాదు ఎన్నికల ఫలితాలను తారుమారు చేసే పద్ధతి చాలా కాలంగా కొనసాగుతోందని ప్రియాంక గాంధీ ఆరోపించారు. "వారు ఎన్నికలను రిగ్గింగ్ చేయడం మొదలు పెట్టిన ఎన్ని ఏళ్లు అయ్యింది?" అని నిలదీశారు. ఎస్ఐఆర్, ఎన్నికల సంఘం పనితీరుపై రాజకీయ ఘర్షణలు తీవ్రమవుతున్న నేపథ్యంలో ఆమె ఈ ఘాటు విమర్శలు చేయడం గమనార్హం.

## ఓటు బ్యాంక్ రాజకీయాలపై కాదు

మొదటిపేజీ తరువాయి..

గా మాట్లాడారు. గత 12 ఏళ్లలో దేశంలోని నగరాలు, గ్రామాల మధ్య అంతరం గణనీయంగా తగ్గిందని, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ఎంతో మెరుగుపడ్డాయని మోదీ పేర్కొన్నారు. దేశంలో మహిళల్లో స్వయం సమృద్ధి కూడా పెరిగిందని ఆయన అన్నారు. "మహాత్మా గాంధీ జీవితాన్ని పరిశీలిస్తే, బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడటం, స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించడంతో పాటు, ఆయన ఒక గొప్ప సామాజిక సంస్కర్తగా కూడా నిలిచారని మనకు అర్థమవుతుంది. సమాజంలో ఉన్న దురాచారాలకు వ్యతిరేకంగా ఆయన ఎల్లప్పుడూ కృషి చేశారు. కాబట్టి రాజకీయ కార్యకర్తలుగా మనం కూడా ఓటు బ్యాంకుల గురించి ఆలోచించకుండా, సామాజిక సంస్కరణ, సానుకూల మార్పు దిశగా కృషిని కొనసాగించాలి. సమాజానికి సేవ చేసేవారు గౌరవం పొందడానికి అర్హులు" అని మోదీ అన్నారు. అదే సమయంలో ప్రయాగ్‌రాజ్‌లో పారిశుధ్య పనులు చేపట్టిన వారిని ప్రధాన మంత్రి మోదీ ప్రశంసించారు. వారి కృషి వల్ల కుంభమేళా పరిశుభ్రత విషయంలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, తద్వారా దేశ గౌరవం పెరిగిందని ఆయన పేర్కొన్నారు. అందుకే భారత్ గౌరవాన్ని ఇంతగా పెంచిన వారి పాదాలను కడిగి, వారి ఆశీస్సులు పొందాలని తాను భావించినట్లు చెప్పారు. తన వ్యక్తిగత జీవితంలో 'సేవా యాత్ర' చాలా ముఖ్యమైన పాత్ర పోషించిందని, దేశంలో తాను సందర్శించని జిల్లాలు దాదాపు లేవని మోదీ చెప్పారు. చాలా జిల్లాల్లో రాత్రిపూట బస చేసే అవకాశం తనకు లభించిందని చెప్పారు. ప్రతి ప్రయాణం, అందులో పొందిన ప్రతి అనుభవం నేటికీ తనకు గురువులా మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నాయని మోదీ తెలిపారు. ఆ ప్రయాణాలు తనకు ఎంతో నేర్పించాయని అన్నారు. మోదీ 76వ పుట్టినరోజున అంటే సెప్టెంబర్ 17న వాద్‌నగర్, వారణాసిలో మొత్తం రెండు బైక్ ర్యాలీలు ప్రారంభమయ్యాయి. అవి అక్టోబర్ 7న ముగుస్తాయి. ప్రధాన మంత్రి మోదీ 25 ఏళ్ల ప్రజా సేవను పురస్కరించుకుని వాద్‌నగర్ నుంచి వారణాసికి, వారణాసి నుంచి వాద్‌నగర్‌కు ఆ బైక్ ర్యాలీలు జరుగుతాయి.

# బైబై గణేశా..

మొదటిపేజీ తరువాయి..

ఎదురుదెబ్బ తగిలినా.. శోభాయాత్ర సమయంలో అక్కడికి చేరుకుని హుషారుగా డ్యాన్స్ చేస్తూ భక్తుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఎన్టీఆర్ మార్గ్‌కు చేరుకున్న తర్వాత ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మహాగణపతికి చివరగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఖైరతాబాద్ బడా గణేశుడితో పాటు రకరకాల రూపాల్లో హుస్సేన్ సాగర్ తీరానికి చేరుకుంటున్న నిమజ్జనాలను వీక్షించేందుకు భక్తులు వేలాదిగా భక్తులు ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్‌కు తరలివచ్చారు. అవాంఛిత ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. కాగా ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా తాపేశ్వరం నుంచి ప్రతి ఏడాది ఖైరతాబాద్ గణేశుడికి భారీ లడ్డూను ప్రసాదంగా సమర్పించుకుంటారు. ఈ సంప్రదాయాన్ని తాపేశ్వరం శ్రీ భక్తాంజనేయ సురుచి ఫుడ్స్ యూనిట్స్ యజమాని పి.వి.వి.ఎస్.మల్లికార్జునరావు 2010 నుంచి పాటిస్తున్నారు. అప్పట్లో 500 కిలోల లడ్డూను సమర్పించగా, అప్పటి నుంచి ప్రతి ఏడాది వివిధ పరిమాణాల్లో లడ్డూలను సమర్పిస్తున్నారు. ఈ ఏడాది సుమారు 50 కిలోల బరువున్న లడ్డూను ఖైరతాబాద్ గణనాథుడికి సమర్పించారు. ఈ లడ్డూ ప్రత్యేక పద్ధతిలో తయారు చేస్తారు. తాపేశ్వరంలోని సురుచి ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో ఈ లడ్డూను తయారుచేస్తారు. స్వచ్ఛమైన నెయ్యితో ఎలాంటి కృత్రిమ పదార్థాలు, రంగులు కలపకుండా తయారు చేస్తారు. లడ్డూ తయారీలో పాల్గొనే కళాకారులు గణపతి దీక్ష పాటిస్తూ ప్రత్యేక వస్త్రధారణలో ఉంటారు. ఈ ఏడాది కూడా బడా గణేశుడి నిమజ్జనం అనంతరం లడ్డూను ప్రసాదంగా పంపిణీ చేయనున్నారు. ఈ సంప్రదాయమే ఖైరతాబాద్ గణేశుడి లడ్డూకు ఓ ప్రత్యేకతను తీసుకొచ్చింది. ఈ లడ్డూ ప్రసాదం కోసం భక్తులు పోటీపడతారు. లడ్డూతో పాటు మహా గణపతికి మెడలోని రుద్రాక్ష మాలలోని రుద్రాక్షలను భక్తులకు పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

మరోవైపు ఉదయం ఖైరతాబాద్ గణేష్ శోభాయాత్రకు ముందే అక్కడ విషాదం చోటుచేసుకుంది. డ్యాన్స్ చేస్తున్న యువకులపై పోలీసులు లాఠీ ఛార్జ్ చేయడంతో, భయాందోళనకు గురైన 20 ఏళ్ల యువకుడు తప్పించుకునే క్రమంలో ప్రమాదవశాత్తూ ట్రక్ కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఖైరతాబాద్ వద్ద మెట్రో పిల్లర్ నంబర్ 1167 సమీపంలో ఈ ఘటన జరిగింది. పోలీసుల అత్యుత్సాహం వల్లే ఈ ఘోరం జరిగిందని మృతుడి స్నేహితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనతో ఆగ్రహించిన తోటి యువకులు, మృతుడి స్నేహితులు ఖైరతాబాద్ జంక్షన్ వద్ద రహదారిపై బైఠాయించి ఆందోళనకు దిగారు. బాధ్యులైన పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అయితే నిరసనకారులను పోలీసులు బలవంతంగా అక్కడి నుంచి లాగిపడేసి ఆందోళనను విరమింపజేసేందుకు యత్నించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించి మృతుడి వివరాలపై దర్యాప్తు చేపట్టారు. కాగా బాలాపూర్ గణేశుడి లడ్డూ వేలం పాట ముగిసింది. ఏటేటా భక్తుల్లో అంచనాలను పెంచుతూ దేశ విదేశాల్లోని తెలుగు వారిని ఆకర్షించే ఈ లడ్డూ వేలం పాట, ఈ ఏడాది మరింత రసవత్తరంగా సాగింది. ఈసారి నిర్వహించిన వేలంలో రికార్డు స్థాయిలో రూ.39 లక్షలు పలికింది. ఈసారి వనస్థలిపురం సాహెబ్‌నగర్‌కు చెందిన సామ ప్రణీత్ రెడ్డి లడ్డూను దక్కించుకున్నారు. వేలంలో పాల్గొనేందుకు 8 మంది తమ పేర్లను నమోదు చేసుకోగా, చివరికి ప్రణీత్ రెడ్డిని అదృష్టం వరించింది. గతేడాది బాలాపూర్ లడ్డూ రూ.35 లక్షలు పలికిన సంగతి తెలిసిందే. ఖైరతాబాద్ వినాయకుడి తర్వాత భాగ్యనగరంలో అందరి దృష్టిని ఆకర్షించేది బాలాపూర్ గణేశుడి లడ్డూ వేలం పాట. ఇక్కడి గణపయ్య చేతిలో ఉండే లడ్డూ వేలం పాటతో ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తుంది. లడ్డూను ఎవరు దక్కించుకుంటే వారింట సిరి సంపదలు కలుగుతాయనేది భక్తుల విశ్వాసం. అందుకే గణేశుడి లడ్డూ వేలం పాట కోసం అంతా ఆసక్తిగా ఎదురు చూస్తుంటారు. 32 ఏళ్లుగా ఇక్కడ లడ్డూ వేలం పాట కొనసాగుతుంది. చాలా ప్రాంతాల్లో లడ్డూ వేలం పాటలు నిర్వహిస్తున్నప్పటికీ, ఇక్కడి వేలం పాటపై తరతరాలుగా సర్వత్రా ఆసక్తి కొనసాగుతోంది. ప్రతి ఏటా నిర్వహిస్తున్న వేలం పాటలో లడ్డూ రికార్డు స్థాయి ధర పలుకుతుంది. అందుకే భక్తులంతా బాలాపూర్ లడ్డూ వేలం పాట కోసం ఎంతో ఆతృతగా ఎదురు చూస్తుంటారు. 1994 సంవత్సరంలో రూ.450తో మొదలైన లడ్డూ వేలం, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రూ.వందలు, రూ.వేలు దాటి అత్యధికంగా రూ.లక్షలు పలుకుతోంది. స్థానికులు, స్థానికేతరుల మధ్య జరిగే ఈ వేలం పాటలో నువ్వా–నేనా అన్నట్లు వేలం జరుగుతుంది. 2001 వరకు బాలాపూర్ లడ్డూ రూ.వేలల్లోనే పలికింది. 2002లో తొలిసారిగా కందాడ మాధవరెడ్డి రూ.1.5 లక్షలకు లడ్డూ దక్కించుకున్నారు. ఆ తర్వాత ఏడాది నుంచి ఒక్కో రూ.లక్ష పెరుగుతూ వచ్చింది. 2007లో స్థానికుడు రఘునందన చారి రూ.4.15 లక్షలకు పాట పాడి లడ్డూను దక్కించుకున్నారు. అప్పటి వరకు ఒక్కో రూ.లక్ష పెరుగుతూ వచ్చిన లడ్డూ ధర, ఆ సంవత్సరం ఏకంగా రూ.2 లక్షలు దాటింది. 2015లో బాలాపూర్ లడ్డూ రూ.10 లక్షలు దాటి రికార్డు సృష్టించింది.

## సీబీఎస్ఈ నూతన చైర్మన్‌గా మందీప్ కే బండారి..!

మొదటిపేజీ తరువాయి..

చైర్మన్ పదవి తాత్కాలికంగా అడిషనల్ సెక్రటరీ స్థాయికి మారినందున ఆయన జీతభత్యాలు కూడా అదే ర్యాంకులో ఉండనున్నాయి. ఎంబీబీఎస్‌లో గోల్డ్ మెడలిస్ట్ అయిన మందీప్ 2001 బ్యాచ్ అగ్మట్ కేడర్ ఐఏఎస్. సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్‌కు కొత్త చైర్మన్ వచ్చేశారు. పరీక్షల్లో సంస్కరణల పరంగా ఇటీవల సవాళ్లు ఎదుర్కొన్న ఈ బోర్డు నూతన చైర్మన్‌గా ఐఏఎస్ అధికారి మందీప్ కే బండారి నియమితులయ్యారు. దాదాపు రెండు దశాబ్దాలకు పైగా పరిపాలనా విభాగంలో సేవలందించిన ఆయన.. ఇక విద్యా వ్యవస్థ పురోగతిలో భాగం కానున్నారు. మాజీ డాక్టర్ అయిన మందీప్.. 2001 బ్యాచ్ అగ్మట్ కేడర్ ఐఏఎస్. లూథియానలోని దయానంద వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ చదివిన మందీప్.. ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించారు. ఆపై సివిల్స్‌కు సన్నద్ధమైన ఆయన.. 2001లో ఐఏఎస్‌కు ఎంపికయ్యారు. లేహ్, జమ్ము కశ్మీర్‌లో డిప్యూటీ కమిషనర్‌గా విధులు నిర్వహించారు. జమ్ము కశ్మీర్‌లో విద్య, వైద్యం విభాగాలను కూడా చూసుకున్నారు మందీప్. అనంతరం కేంద్రంలో కేంద్ర మానవ వనరుల శాఖలో ప్రైవేట్ సెక్రటరీగా ఆయన పని చేశారు. ఆపై వైద్య, కుటుంబ సంక్షేమం శాఖలో జాయింట్ సెక్రటరీ హోదాకు చేరుకున్నారు. ప్రస్తుతం జమ్ము కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్‌కు ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న మందీప్.. ఇకపై సీబీఎస్ఈ చైర్మన్‌గా వ్యవహరించనున్నారు.

## అరికెపూడి గాంధీకి ఈడీ నోటీసులు

రూ.2.1 కోట్ల మేర నిధులు బదిలీ అయినట్లు ఈడీ దర్యాప్తులో గుర్తించినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఈ ట్రాన్సాక్షన్ల స్వభావం, వాటిని ఎందుకు పంపించారు, వాటికి చట్టబద్ధమైన వ్యాపార కారణాలు ఉన్నాయా అనే అంశాలపై ఈడీ అధికారులు.. అరికెపూడి గాంధీ నుంచి వివరాలు తెలుసుకోనున్నారు. సాహితి ఇన్‌ఫ్రా మనీలాండరింగ్ కేసులో భాగంగా ఈడీ ఇప్పటికే పలు ఆర్థిక లావాదేవీలను పరిశీలిస్తోంది. ఈ క్రమంలోనే అరికెపూడి గాంధీకి సంబంధించిన ఖాతాల ద్వారా సుమారు రూ.2.1 కోట్ల మేర నిధులు వెళ్లినట్లు గుర్తించినట్లు దర్యాప్తు సంస్థ పేర్కొంది. ఈ మొత్తానికి సంబంధించిన లావాదేవీలు ఎప్పుడు జరిగాయి.. ఎలాంటి ప్రయోజనం కోసం నిధులు బదిలీ అయ్యాయి.. వాటికి సాహితి ఇన్‌ఫ్రా కార్యకలాపాలతో ఏమైనా సంబంధం ఉందా అనే అంశాలపై ఈనెల 27వ తేదీన జరిగే విచారణలో ఈడీ అధికారులు వివరాలు కోరే అవకాశం ఉంది. సాహితి ఇన్‌ఫ్రాటెక్ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్టుల్లో ఫ్లాట్లు, విల్లాలు అందిస్తామని చెప్పి ప్రీ లాంచ్ ఆఫర్ల ద్వారా కొనుగోలుదారుల నుంచి నిధులు సేకరించినట్లు ఆరోపణలు వచ్చాయి. ప్రాజెక్టులు పూర్తికాకపోవడంతో పలువురు కొనుగోలుదారులు తెలంగాణ పోలీసులను ఆశ్రయించారు. వారి ఫిర్యాదుల ఆధారంగా నమోదైన ఎఫ్ఐఆర్‌లను ఆధారంగా చేసుకుని ఈడీ మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద దర్యాప్తు చేపట్టింది. తొలుత ఈ ప్రాజెక్టులకు సంబంధించి సుమారు రూ.248 కోట్ల మేర మోసం జరిగినట్లు కేసుల్లో ఆరోపణలు వచ్చాయి. ఆ తర్వాతి దర్యాప్తులో మొత్తం వ్యవహారంలో సుమారు రూ.842 కోట్ల మేర నిధులు ఉన్నట్లు ఈడీ అంచనా వేసింది. సాహితి ఇన్‌ఫ్రా ప్రమోటర్లు సేకరించిన నిధుల్లో కొంత మొత్తాన్ని వ్యక్తిగత, కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాలకు మళ్లించినట్లు ఈడీ ఆరోపిస్తోంది. సంస్థ ఎండీ బి. లక్ష్మీనారాయణ, మాజీ డైరెక్టర్ సందు పూర్ణచంద్రరావులపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈడీ వివరాల ప్రకారం సుమారు రూ.126 కోట్ల నిధుల దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. 2018 నుంచి 2020 మధ్య కాలంలో సుమారు రూ.50 కోట్లను నగదు రూపంలో తీసుకున్నారనే ఆరోపణలను కూడా దర్యాప్తు సంస్థ పరిశీలించింది. ఈ ఆరోపణలకు సంబంధించిన తుది న్యాయపరమైన నిర్ణయం ఇంకా రావాల్సి ఉంది. కేసు దర్యాప్తులో భాగంగా ఈడీ ఇప్పటికే భారీగా ఆస్తులపై చర్యలు చేపట్టింది. తొలిదశలో సుమారు రూ.161 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసినట్లు అధికారులు వెల్లడించారు. అనంతరం మరో విడతలో రూ.12.6 కోట్ల విలువైన ఆస్తులను కూడా అటాచ్ చేసినట్లు తెలిపారు. అలాగే కేసుకు సంబంధం ఉన్నట్లు గుర్తించిన 56 బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేసినట్లు ఈడీ తెలిపింది. నిధుల మళ్లింపుతో సంబంధం ఉన్న ఆస్తులు, వాటి కొనుగోలు విధానం, లబ్ధిదారుల వివరాలపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు తాజా నివేదికలు పేర్కొంటున్నాయి. ఈ సాహితి ఇన్‌ఫ్రాటెక్ కేసులో సంస్థ ఎండీ బి. లక్ష్మీనారాయణను ఈడీ 2024 సెప్టెంబర్‌లో అరెస్ట్ చేసింది. అనంతరం కేసుకు సంబంధించి దర్యాప్తును కొనసాగించింది. సంస్థపై నమోదైన మనీలాండరింగ్ కేసులో బి. లక్ష్మీనారాయణ, సందు పూర్ణచంద్రరావుపై ఈడీ ప్రాసిక్యూషన్ కంప్లైంట్ దాఖలు చేసింది. ఈ ఫిర్యాదుపై హైదరాబాద్‌లోని ఎంఎస్‌జే కోర్టు ఈ ఏడాది జనవరి 5వ తేదీన కాగ్నిజెన్స్ తీసుకున్నట్లు ఈడీ అధికారిక రికార్డులు వెల్లడిస్తున్నాయి.

# టీజీ టీమార్స్..

మొదటిపేజీ తరువాయి..

ప్రమాణాలు, సాంకేతిక విధానాలు, శిక్షణ, డేటా విశ్లేషణ, సమీక్ష వ్యవస్థలను తీసుకురావడం బ్యూరో ప్రధాన బాధ్యతల్లో ఉన్నాయి. ప్రస్తుతం తెలంగాణలో 32 వేల కిలోమీటర్లకు పైగా రోడ్లు, 1.8 కోట్లకు పైగా వాహనాలు ఉన్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ట్రాఫిక్ నిర్వహణను సమన్వయంతో చేపట్టాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఇప్పటికే కమిషనరేట్లు, జిల్లాల పరిధిలో కొనసాగుతున్న ట్రాఫిక్ విభాగాలపై టీజీ–టీమార్స్ పర్యవేక్షణ ఉంటుంది. కొత్త వ్యవస్థలో అత్యంత కీలకమైన అంశాల్లో ఒకటి రోడ్ యాక్సిడెంట్ రెస్పాన్స్ ఆఫీసర్ నియామకం. ప్రతి పోలీస్ స్టేషన్‌లో ఈ బాధ్యతను ఒక అధికారికి అప్పగిస్తారు. ప్రమాదం జరిగిన వెంటనే ఘటనాస్థలికి చేరుకోవడం, అవసరమైన సహాయక చర్యలు చేపట్టడం, క్షతగాత్రులను వీలైనంత త్వరగా ఆస్పత్రికి తరలించేలా చూడటం ఈ రోడ్ యాక్సిడెంట్ రెస్పాన్స్ ఆఫీసర్ బాధ్యతగా ఉంటుంది. ముఖ్యంగా ప్రమాదం తర్వాత తొలి గంటను కీలకంగా భావించే 'గోల్డెన్ అవర్'లో వైద్యం అందేలా చర్యలు తీసుకోనున్నారు. హైవేలపై ప్రమాదాలు, అతివేగం, ఇతర ట్రాఫిక్ ఉల్లంఘనలను కంట్రోల్ చేసేందుకు ప్రత్యేక హైవే పెట్రోలింగ్ యూనిట్స్ ఏర్పాటు చేయనున్నారు. ఔటర్ రింగ్ రోడ్, నేషనల్ హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేలు, 50 కిలోమీటర్లకు పైగా ఉన్న గుర్తించిన హైవేలపై ఈ యూనిట్లు పనిచేస్తాయి. పెట్రోలింగ్ వాహనాల్లో స్పీడ్ డిటెక్టర్లు, డ్యాష్‌బోర్డ్ కెమెరాలు, ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ వంటి టెక్నికల్ డివైజ్‌ను ఉపయోగించనున్నారు. దీంతో అతివేగం, వాహనాల కదలిక, ఉల్లంఘనలను మరింత సమర్థంగా గుర్తించే అవకాశం ఉంటుంది. టీజీ–టీమార్స్ నిర్వహణ కోసం ప్రత్యేకంగా ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ ఫండ్ ఏర్పాటు చేశారు. మోటార్ వెహికల్స్ చట్టం, నిబంధనల కింద పోలీసులు వసూలు చేసే కాంపౌండింగ్ ఫీజులు, జరిమానాల్లో 40 శాతం ఈ నిధికి జమ చేయనున్నారు. ఈ నిధులను ఎలక్ట్రానిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పరికరాలు, పెట్రోలింగ్ వాహనాలు, ట్రాఫిక్ కంట్రోల్ రూమ్‌లు, టెక్నాలజీ, సిబ్బంది శిక్షణ, అత్యవసర రోడ్డు పనులు, రోడ్డు భద్రత చర్యలకు వినియోగించనున్నారు. ట్రాఫిక్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు ప్రతి పోలీస్ కమిషనరేట్‌లో జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) పోస్టును, ప్రతి జిల్లాలో అదనపు ఎస్పీ (ట్రాఫిక్) పోస్టును ఏర్పాటు చేయనున్నారు. అలాగే ఇతర పోలీస్ విభాగాల నుంచి 300 పోస్టులను టీజీ–టీమార్స్‌కు బదిలీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే ఉన్న ట్రాఫిక్ వింగ్స్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లు, ఈ–చలాన్ కార్యకలాపాలు కూడా బ్యూరో పర్యవేక్షణలోకి వస్తాయి. ట్రాఫిక్ సిబ్బందికి ఆధునిక శిక్షణ అందించేందుకు స్టేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ అకాడమీను కూడా ఏర్పాటు చేయనున్నారు. ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, ఇంటెలిజెంట్ ట్రాఫిక్ సిస్టమ్స్, ఎలక్ట్రానిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్, రోడ్డు ప్రమాదాల స్పందన, క్రాష్ ఇన్వెస్టిగేషన్ వంటి అంశాల్లో సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నారు. అదేవిధంగా ఈ–చలాన్ వ్యవస్థ, ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌పై పర్యవేక్షణ, డేటా విశ్లేషణ, ప్రమాదాల దర్యాప్తు, హైవే పెట్రోలింగ్‌తో పాటు మెట్రో, రైల్వే భద్రత కూడా టీజీ–టీమార్స్ పరిధిలోకి రానుంది. కొత్త బ్యూరో పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించే ప్రక్రియను ఆరు నెలల్లో పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్దేశించింది. మొత్తంగా చూస్తే తెలంగాణలో ట్రాఫిక్ నిర్వహణను విడివిడిగా ఉన్న విభాగాల నుంచి ఒక సమన్వయ వ్యవస్థలోకి తీసుకురావడమే టీజీ–టీమార్స్ లక్ష్యంగా కనిపిస్తోంది.

## సీఈసీపై క్రిమినల్ దర్యాప్తు చేపట్టండి

మొదటిపేజీ తరువాయి..

విషయం తెలిసిందే. సీఈసీ జ్ఞానేశ్ ఏకపక్షంగా వ్యవహరిస్తూ తన బాధ్యతలను ఉల్లంఘించినట్లు పిల్‌లో ఆరోపించారు. ఓటర్ల రివిజన్ ప్రక్రియ కోసం అనేక నిర్ణయాలను తమ ఆమోదం లేకుండానే తీసుకున్నట్లు ఇద్దరు ఎన్నికల కమీషనర్లు ఆరోపించిన విషయం తెలిసిందే. అయితే సీఈసీ జ్ఞానేశ్‌పై క్రిమినల్ దర్యాప్తు చేపట్టాలని అడ్వకేట్ శైలేంద్ర మని త్రిపాఠి పిల్ వేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 ప్రకారం ఆయన ఆ పిల్ దాఖలు చేశారు. సీఈసీ తీసుకున్న నిర్ణయాలు, మార్గదర్శకాలు, సూచనలు, సాఫ్ట్‌వేర్ మార్పులను తక్షణమే రద్దు చేయాలని ఆ పిల్‌లో కోరారు.

## వినాయక నిమజ్జనాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

### బోత్ సీఐ గురుస్వామి



**సోనాల, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి) :** సోనాల మండల కేంద్రంలో శుక్రవారం జరగబోయే నిమజ్జన శోభాయాత్ర పై బోత్ సిఐ గురుస్వామి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. వినాయక నిమజ్జన ఉత్సవాలను ప్రజలందరూ ప్రశాంతమైన మరియు ఆనందోత్సాహాల వాతావరణంలో నిర్వ హించుకోవాలని కోరారు. ఉత్సవాల నిర్వహణపై స్థానిక మండపాల నిర్వాహకులు, శాంతి కమిటీ సభ్యులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఊరేగింపులు మరియు నిమజ్జన సమయాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలి. శబ్ద కాలుష్యం నివారించేందుకు మరియు ఇతరులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు రాత్రి వేళల్లో అధిక శబ్దాలతో డిజే సౌండ్ సిస్టమ్‌లను వాడకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ బిందుజా సుధీర్ రెడ్డి మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు

## విద్యార్థులకు హ్యాండ్‌రైటింగ్ నోట్‌బుక్స్ విరాళం



**మామడ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి) :** మామడ మండలంలోని పొన్కల్ విద్యార్థుల విద్యాభివృద్ధికి చేయూత అందించేందుకు సరిత మేడం ముందుకు వచ్చారు. పొన్కల్ పాఠశాలలో 3వ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం హ్యాండ్‌రైటింగ్ నోట్‌బుక్స్‌ను విరాళంగా అందజేశారు.

చిన్నారుల్లో చక్కటి చేతిరాతను పెంపొందించడంతో పాటు, చదువుపై ఆసక్తి, ఏకాగ్రత పెంచేందుకు ఈ నోట్‌బుక్స్ ఎంతగానో ఉపయోగపడతాయని ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి విద్యా సామగ్రిని అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి సరిత అందించిన సహకారం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## వియత్నాం విద్యా విధాన అధ్యయనానికి జన్నారం టీచర్ ఎంపిక



**జన్నారం, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి) :** విదేశీ విద్యా విధానాన్ని అధ్యయనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిన 32 మంది ఉపాధ్యాయుల జాబితాలో జన్నారం మండల అక్కపెల్లి గూడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు చోటు దక్కించుకున్నారు. ప్రభుత్వం విదేశీ విద్యా అధ్యయనంలో భాగంగా ఫిన్లాండ్, వియత్నాం వంటి దేశాలకు ఉపాధ్యాయులను పంపుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా వియత్నాంలోని విద్యా విధానాన్ని అధ్యయనం చేయడానికి రాష్ట్రవ్యాప్తంగా 32 మంది ఉపాధ్యాయులను ప్రభుత్వం ఎంపిక చేసింది. మంచిర్యాల జిల్లా నుండి జన్నారం మండలం అక్కపెల్లిగూడ ప్రాథమిక పాఠశాలకు చెందిన అంకం కరుణ ఎంపికయ్యారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు అజ్మీర రమేష్, నెమలికొండ కృష్ణ, కొంత మంజుల, గంధం శ్రీలత, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఎన్. విజయ్ కుమార్, ఎంఈఓ బానావత్ రాజేందర్, చైర్మన్ రమాదేవి, పీఆర్టీయూ అధ్యక్షుడు కట్ట రాజమౌళి, ప్రధాన కార్యదర్శి అనుముల రాజన్న తదితరులు కరుణను అభినందించారు.

## గుంతలమయంగా గుండి లింక్ రోడ్డు

– 600 మీటర్ల రోడ్డును మధ్యలోనే వదిలేసిన డీబీఎల్ కంపెనీ

– స్పందించకుంటే కలెక్టరేట్ ముట్టడిస్తాం: డీవైఎఫ్ఐ



**ఆసిఫాబాద్, సెప్టెంబరు 25 ప్రజా జ్యోతి :** జిల్లా కేంద్రంలోని బైపాస్ గుండి లింక్ రోడ్డు గుంతలమయంగా మారి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని డీవైఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి గొడిసెల కార్తీక్ ఆరోపించారు. శుక్రవారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో రోడ్డుపై నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బైపాస్ రహదారి నిర్మాణాన్ని డీబీఎల్ కంపెనీ పూర్తి చేసినప్పటికీ, పక్కనే ఉన్న సుమారు 600 మీటర్ల లింక్ రోడ్డును మధ్యలోనే వదిలేసిందన్నారు. రోడ్డు పూర్తి చేయాలని గతంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయడంతోపాటు కంపెనీ ప్రతినిధులను కలిసి కోరగా, పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అయితే ఇప్పటివరకు పనులు ప్రారంభించలేదన్నారు. గుంతల కారణంగా వాహనదారులు ప్రమాదాలకు గురై గాయపడుతున్నారని పేర్కొన్నారు. జిల్లా కేంద్రానికి ఆనుకుని ఉన్న రోడ్డుకే ఈ పరిస్థితి ఉంటే గ్రామీణ ప్రాంతాల రహదారుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ స్పందించి రోడ్డును వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కరించకుంటే కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కోశాధికారి దుర్గం నిఖిల్‌తోపాటు పవన్, శ్రీకాంత్, కళ్యాణ్, శశికాంత్, సాగర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంపై విద్యార్థులకు అవగాహన

**పొన్కల్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా క్విజ్ పోటీలు**





**మామడ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి) :** మామడ మండలంలోని పొన్కల్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పోషకాహార వారోత్సవాల సందర్భంగా అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు.

చిన్నారుల్లో పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోషకాహారం ప్రాముఖ్యత, సమతుల్య ఆహారం, పండ్లు--కూరగాయలు, ఆకుకూరలు, పాలు, పప్పులు తదితర పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలపై ప్రశ్నలు అడిగి క్విజ్ పోటీ నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. పోటీలో ప్రతిభ కనబరిచిన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పోషకాహారం ఎంతో ముఖ్యమని, చిన్న వయస్సు నుంచే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

విద్యార్థులకు పోటీలు నిర్వహించడం ద్వారా పోషకాహారంపై అవగాహనతో పాటు వారి జ్ఞాపకశక్తి, ఆలోచనా సామర్థ్యం, పోటీ స్ఫూర్తి పెంపొందుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శారద, అంగన్వాడీ సిబ్బంది రాధా,రమాదేవి,రేణుకా ,ఇందిరా, సలోమి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బావాపూర్‌లో బురదబాట.. మురుగునీటి మోత

– మూడేళ్లుగా రోడ్లు, డ్రైనేజీ కోసం ఎదురుచూపులు – చిన్నపాటి వర్షానికే వీధులు బురదమయం







**ఆసిఫాబాద్, సెప్టెంబరు 25 ప్రజాజ్యోతి :** ఆసిఫాబాద్ మండలం బావాపూర్ గ్రామంలో మౌలిక వసతుల లేమితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో గ్రామస్థుల అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. మూడేళ్లుగా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి వర్షం కురిసినా గ్రామం లోని వీధులన్నీ బురదమయంగా మారుతున్నాయి. దీంతో నడిచి వెళ్లేందుకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెబుతున్నారు. అత్యవసర సమయాల్లో వాహనాల రాకపోకలకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని పేర్కొం టున్నారు. మరోవైపు డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగునీరు రోడ్లపైనే నిలిచిపో తోంది. దుర్వాసనతో పాటు దోమల బెడద పెరుగుతోందని గ్రామస్థులు తెలిపారు. నిల్వ నీటితో సీజనల్ వ్యాధుల ముప్పు ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి శాశ్వత రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టి సమస్యకు పరిష్కారం చూపాలని బావాపూర్ గ్రామస్థులు కోరుతున్నారు.

# సింగరేణి బకాయిలు వెంటనే చెల్లించాలి

- కార్మికుల 6 ప్రధాన డిమాండ్లను పరిష్కరించాలి
- కార్మికుల సమస్యలపై ఈ నెల 30న సీసీసీ కార్నర్‌లో ధర్నా
- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి




**మంచిర్యాల, 25, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలను ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే చెల్లించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి డిమాండ్ చేశారు. నస్పూర్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30న సీసీసీ కార్నర్‌లో ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సింగరేణి సంస్థకు రావాల్సిన రూ.55 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. ఈ నిధులు సింగరేణి సంస్థ ఆర్థిక బలోపేతంతో పాటు సంస్థ అభివృద్ధి, కార్మికుల సంక్షేమానికి కీలకమని అన్నారు. సింగరేణి సంస్థ ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు కార్మికుల సంక్షేమం, భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. సింగరేణి కార్మికుల హక్కులు, సంక్షేమం, భద్రత కోసం ఆరు ప్రధాన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని అన్నారు. 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సింగరేణి వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించి, అందులో 40 శాతం వాటాను కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుల శ్రమకు తగిన గుర్తింపుగా లాభాల్లో న్యాయమైన వాటా అందించాలన్నారు. కార్మికులకు మెడికల్ బోర్డు విషయంలో జాప్యం లేకుండా ప్రతి నెల మూడు మెడికల్ బోర్డులు నిర్వహించాలని, ఎలాంటి అక్రమాలు, అన్యాయాలకు తావులేకుండా పారదర్శకంగా అర్హులైన కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. కార్మికుల సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు రెండు గుంటల స్థలం కేటాయించి, ఇల్లు నిర్మించుకునేందుకు బ్యాంకు రుణ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల ప్రాణ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన పనిముట్లు, హెల్మెట్లు, సేఫ్టీ షూస్, ఇతర భద్రతా పరికరాలను నాణ్యతతో సకాలంలో అందించాలని అన్నారు. డిస్మిస్ అయిన కార్మికుల కేసులను మానవతా దృక్పథంతో, నిబంధనలకు అనుగుణంగా పునఃపరిశీ లించి, అర్హత ఉన్న కార్మికులకు మరో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. "కార్మికుల శ్రమకు గౌరవం-హక్కులకు రక్షణ – కుటుంబాలకు భద్రత" అనే లక్ష్యంతో సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి బీజేపీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. "సింగరేణి బలపడాలి... కార్మిక కుటుంబాలు బాగుపడాన్నారు. ఈ సమావేశంలో బీజేపీ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు కమలాకర్ రావు, సీనియర్ నాయకులు బెర సత్యనారాయణ, నస్పూర్ పట్టణ అధ్యక్షులు కుర్ర చక్రవర్తి, నస్పూర్ జనరల్ సెక్రెటరీ చిరంజీవి, శ్రీరాంపూర్ ప్రధాన కార్యదర్శులు పొన్నవేని సదయ్య, రమణవేణి శ్రీనివాస్, శ్రీరాంపూర్ మహిళా మోర్చా అధ్యక్షురాలు జిట్టవేణి రేణుక, ప్రధాన కార్యదర్శి బొంగోని శిరీష, సృజన, కార్మిక సెల్ జిల్లా అధ్యక్షులు గొల్ల మహేందర్, నాయకులు బొజ్జ నరసయ్య, అటుకుపురం సమ్మయ్య, బొద్దున రమేష్, బీఎంఎస్ ఏరియా సెక్రెటరీ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు పీటీజీ విద్యార్థులు ఎంపిక

**ఆసిఫాబాద్, సెప్టెంబరు 25 ప్రజా జ్యోతి :** జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన పీటీజీ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 17న ఆసిఫాబాద్ గిరిజన క్రీడా పాఠశాలలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పీటీజీ పాఠశాలకు చెందిన యు.అంజన్న 100 మీటర్ల పరుగు, ఆర్.అర్జున్ 1000 మీటర్ల పరుగులో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ నెల 26, 27 తేదీల్లో హనుమకొండలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో వారు పాల్గొననున్నారు. విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని ప్రిన్సిపాల్ ఎన్.సుజాత తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ కృష్ణచారి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ గణేష్, అధ్యాపకులు సత్యనారాయణ, వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ హైదర్, సారంగపాణి ఎంపికైన విద్యార్థులను అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి గుండం లక్ష్మణ్, కోచ్ విద్యాసాగర్ ఆకాంక్షించారు.



## గణపతి నిమజ్జనం భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో

# సజావుగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలి

– మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

– గణపతి నిమజ్జనం సందర్భంగా ప్రత్యేక పూజలు





**మంచిర్యాల, 25, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** గణపతి నిమజ్జనం భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కోరారు. గణపతి నిమజ్జనోత్సవం సందర్భంగా మంచిర్యాల పట్టణం లోని విశ్వనాథ స్వామి ఆలయం, లక్ష్మీ నారాయణ ఆలయంలో శుక్రవారం గణనాథుడిని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు దర్శించుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, భక్తులు, యువత, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు నిమజ్జన సమయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. వినాయకుని ఆశీస్సులతో మంచిర్యాల జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావును స్థానిక కార్పొరేటర్ మాదంశెట్టి సత్యనారాయణ, ఆలయాల కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ భాస్కర్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, మంచిర్యాల జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు పూదరి తిరుపతి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సల్ల మహేష్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు గుండ సుధాకర్, కార్పొరేటర్లు, నాయకులు, గణేష్ ఉత్సవాల కమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహార మాసోత్సవాల్లో వ్యాసరచన పోటీలు



**మామడ సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** పోషకాహార మాసోత్సవాల సందర్భంగా మామడ అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పోషకాహారం ప్రాముఖ్యతపై వ్యాసరచన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మామడ అంగన్వాడీ టీచర్లు పాల్గొని విద్యార్థులకు పోషకాహారం, సమతుల ఆహారం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల ప్రాముఖ్యతను వివరించారు. చిన్నారులు ఆరోగ్యంగా ఎదగాలంటే పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. పోషకాహారంపై నిర్వహించిన వ్యాసరచన కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ఉట్టి కొట్టే కార్యక్రమం

**జారుడు గుంజ ఎక్కేందుకు యువకుల పోటీ.. విజేతలకు నగదు బహుమతులు**



**సోన్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి) :** గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని సోన్ మండలం కడ్తాల్ గ్రామంలో ప్రతిష్ఠించిన గణనాథుడి నిమజ్జన వేడుకలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలో నిర్వహించిన ఉట్టి కొట్టే (జారుడు గుంజ) కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జారుడు గుంజ ఎక్కి ఉట్టి కొట్టేందుకు యువకులు ఉత్సాహంగా పోటీపడ్డారు. హల్చల్ యూత్, రాక్ స్టార్ యూత్ సభ్యులు పోటాపోటీగా పాల్గొని ఉట్టికొట్టారు. విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. యువకుల ఉత్సాహభరిత పోటీని గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఆసక్తిగా తిలకించారు. అనంతరం హనుమాన్ ఆలయం వద్ద ప్రతిష్ఠించిన వినాయకుడి వద్ద వీడీసీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుర్రం రాము, వీడీసీ కోశాధికారి రవి, వివిధ కుల సంఘాల పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కడ్తాల్‌లో ఇంటింటికి సర్వే సీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బంది అప్రమత్తం



**సోన్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి) :** సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న నేపథ్యంలో సోన్ మండలం కడ్తాల్ గ్రామంలో శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఇంటింటి జ్వర సర్వే నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి జ్వరంతో బాధపడుతున్న వారి వివరాలను సేకరించారు. అవసరమైన మందులు అందజేశారు. చికిత్స అవసరమైన వారిని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పాత టైర్లు, కూలర్లు తదితర వాటిలో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. దోమల వృద్ధిని అరికట్టేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సాయినాథ్, ఆశా వర్కర్లు సరోజ, సుజాత, రాధా, తదితరులు పాల్గొన్నారు.

## చాయ్ బస్టర్ నూతన షాప్ ప్రారంభం



**తిర్యాణి, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):** తిర్యాణి మండల కేంద్రంలోని కొమురం భీమ్ చౌరస్తా వద్ద మన గ్రోమోర్ ఎదురుగా ఏర్పాటు చేసిన చాయ్ బస్టర్ నూతన షాప్‌ను శుక్రవారం అనిల్ అన్న యువ సైన్యం ఫౌండర్ జువ్వాజి అనిల్ గౌడ్, తిర్యాణి సర్పంచ్ మడవి రాజేష్, ప్రారంభించారు. ముందుగా రిబ్బన్ కట్ చేసి, అనంతరం జ్యోతి ప్రజ్వలనతో షాప్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ యజమాని ఎడెల్లి సాగర్‌కు వారు శుభాకాంక్షలు తెలియజేసి, వ్యాపారం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. స్థానిక ప్రజలకు నాణ్యమైన టీ, ఇతర పానీయాలు అందిస్తూ చాయ్ బస్టర్ మంచి ఆదరణ పొందాలని వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు, యువకులు, వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వే పనులను వేగవంతం చేయాలి:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

## భూ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

గద్వాల సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి ప్రతినిధి):
భూ సంబంధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ నుంచి అన్ని మండలాల తహసిల్దార్లతో వేబెక్స్ ద్వారా నిర్వహించిన సమావేశంలో రీ సర్వే, భూభారతి,సాదా బైనామా తదితర రెవెన్యూ అంశాలపై సమీక్షించారు.ఈ నెల 28న వనపర్తిలో నిర్వహించనున్న ఉమ్మడి జిల్లా స్థాయి రెవెన్యూ సమావేశానికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో జిల్లాకు సంబంధించిన సమగ్ర రెవెన్యూ సమాచారంతో అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. భూభారతి, సాదా బైనామా తదితర దరఖాస్తులను పెండింగ్లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.తిరస్కరించిన దరఖాస్తులకు తగిన కారణాలను పేర్కొంటూ నివేదిక సమర్పించాలని సూచించారు.రీ సర్వే పనులను వేగవంతం చేయడంతో పాటు లైసెన్స్డ్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.జిల్లాలో ఇప్పటివరకు తొమ్మిది గ్రామాల్లో రీ సర్వే పనులు ప్రారంభించగా, రెండు గ్రామాల్లో మాత్రమే సర్వే పూర్తయిందని కలెక్టర్ తెలిపారు.మిగిలిన గ్రామాల్లోనూ రీ సర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుమోహన్,సర్వే ఏడీ నూకరాజు,ఆయా మండలాల తహసిల్దార్లు,ఇతర అధికారులు పాల్గొన్నారు.



# జూరాల నీటి విడుదల.. బీఆర్ఎస్ పోరాట ఫలితమే!

## రైతుల ఆందోళనతో దిగివచ్చిన సర్కారు: గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్

వనపర్తి, సెప్టెంబరు 25 (ప్రజాజ్యోతి):
జూరాల ప్రాజెక్టు నుంచి రైతాంగానికి నీటిని విడుదల చేయడం బీఆర్ఎస్ పోరాట ఫలితమేనని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ అన్నారు. పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోలేదని, మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ప్రత్యక్ష పోరాటానికి పిలుపునివ్వడంతోనే ప్రభుత్వం స్పందించిందని



ఆరోపించారు. కర్ణాటక ప్రభుత్వాన్ని ముందుగానే సంప్రదించి ఉంటే రైతులకు నష్టం తప్పేదని అన్నారు. జూరాల నీటి కేటాయింపులపై ఎమ్మెల్యే మేఘారెడ్డి చేస్తున్న ప్రకటనల్లో అవగాహన లోపించిందని విమర్శించారు. '299 టీఎంసీల నీరు కేటాయించారంటూ చేస్తున్న ప్రచారం వాస్తవాలకు భిన్నం' అని పేర్కొన్నారు. కృష్ణా నదీ జలాల విషయంలో తెలంగాణ హక్కులను కాపాడటంలో ప్రభుత్వం విఫలమైందని వారు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రచారం ఎక్కువ.. పనులు తక్కువగా ఉన్నాయని విమర్శించారు. డీఎస్పీ భీమ్‌రెడ్డి బినామీగా వ్యవహరించి కోట్ల రూపాయలు కొల్లగొట్టారన్న ఆరోపణలపై సాయిచరణ్‌రెడ్డిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వాకిటి శ్రీధర్ డిమాండ్ చేశారు. మణికొండలో సాయిచరణ్‌రెడ్డి ఇంట్లో సోదాలు జరిగాయని పేర్కొంటూ, ప్రభుత్వం స్పందించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని కోరారు. సమావేశంలో నందిమల్ల అశోక్, కురుమూర్తి యాదవ్, గంధం పరంజ్యోతి, ఎద్దుల సాయికుమార్, ఎం.రాజశేఖర్, పెద్దింటి వెంకటేష్, నాగన్న యాదవ్, బొబ్బిలి ప్రేమ్‌కుమార్, నీలస్వామి, సునీల్ వాల్మీకి, చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిశీలనకు ఎస్టీ కమిషన్ సభ్యుడి పర్యటన

## 463 ఎకరాల భూ సమస్యపై పరిశీలన

వనపర్తి, సెప్టెంబరు 25 (ప్రజాజ్యోతి): జిల్లాలో దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకోని భూ సమస్యలను పరిశీలించేందుకు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాట్రోత్ హుస్సేన్ నాయక్ సెప్టెంబరు 29న పర్యటించనున్నట్లు బీజేపీ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రవి



నాయక్ తెలిపారు. శుక్రవారం వనపర్తిలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కమ్మతాడ, వనిగితాడ, లటేమల్లితాడ తదితర ప్రాంతాల్లో సుమారు 463 ఎకరాల భూమిని స్థానికులు దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్నప్పటికీ పట్టాలు, భూ హక్కుల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. కొన్ని కుటుంబాలు సుమారు 80 ఏళ్లుగా భూములను సాగు చేస్తున్నా హక్కుల కోసం ఎదురు చూస్తున్నాయని తెలిపారు. భూసేకరణ జరిగినా పరిహారం అందని కుటుంబాలు ఉన్నాయని పేర్కొన్నారు. వనపర్తి మెడికల్ కళాశాల సమీపంలోని పెద్దగూడెం తండాలోనూ సుమారు 73 ఏళ్లుగా భూములు సాగు చేసుకుంటున్న వారి సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. గన్‌పూర్ ప్రాంతంలోనూ భూ సమస్యలు ఉన్నాయని తెలిపారు. గతంలో ట్రై జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడికి సమర్పించిన వినతిపత్రం మేరకు సెప్టెంబరు 29న ఆయా ప్రాంతాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారని చెప్పారు. భూ సమస్యలతో పాటు గిరిజన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందకపోవడం, ఉన్నత విద్యకు ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్న అంశాలను కూడా కమిషన్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు రవి నాయక్ తెలిపారు. సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షుడు రెడ్యా నాయక్, నాయకులు తిరుపతి, లక్ష్మణ్, వసిరాం నాయక్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# నర్వలో ఘనంగా గణేశుల నిమజ్జనోత్సవం

నర్వ సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి
నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలో శుక్రవారం గణేష్ నిమజ్జన ఉత్సవం ఘనంగా జరిగాయి, వినాయక పండుగ సందర్భంగా నర్వ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఏడు భారీ వినాయకలు 11 రోజుల పాటు పూజలు అందుకొని నిమజ్జనానికి తరలి వెళ్లాయి, ఈ సందర్భంగా నర్వలోని రామాలయం గణపతి, అంబేద్కర్ నగర గణపతి, గొల్ల గిరి వాల్మీకి, తదితర గణనాకులను, డిజేల పాటలతో యువకులు ఆటపాటలాడుతూ, గణనాథులకు స్వాగతం పలికి నిమజ్జనానికి తరలించారు, రాత్రంతా గ్రామం డీజే ల సౌండ్ తాకిరిలకు గ్రామ ప్రజలు తట్టుకోలేక కొందరు దూరంగా వెళ్లిపోవడం అరే ఇదేంటి రా బాబోయ్ బీజేలు లేకుండా ఉంటేనే బాగుంటుంది అనే విధంగా మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కొత్త వెసులుబాటు

## - ఇల్లు కట్టుకోలేని వారికి ప్రభుత్వ భరోసా - గుడిసెలు లేని వనపర్తే లక్ష్యం: ఎమ్మెల్యే మేఘా రెడ్డి

వనపర్తి ప్రతినిధి, సెప్టెంబరు 25 (ప్రజాజ్యోతి):
ఆర్థిక స్థోమత లేక ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించని లబ్ధిదారులు స్వచ్ఛందంగా అంగీకరిస్తే కాంట్రాక్టర్ల ద్వారా ఇళ్లు నిర్మించి ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. శుక్రవారం వనపర్తి ఐడీవోసీ సమావేశ మందిరంలో ఆర్థిక ఇబ్బందులున్న లబ్ధిదారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వనపర్తి నియోజకవర్గంలో తొలి విడతగా 3,500 ఇళ్లు మంజూరు కాగా 3,164 మందికి మంజూరు పత్రాలు అందించామని కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. రెండో విడతలో మరో 258 ఇళ్లు మంజూరు కావడంతో మొత్తం 3,422 మంది లబ్ధిదారులకు పత్రాలు అందించామన్నారు. ఇప్పటి వరకు 1,040 ఇళ్లు పూర్తయ్యాయని, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయని చెప్పారు. జిల్లాలో మంజూరు పత్రాలు పొందినప్పటికీ సుమారు 443 మంది ఇళ్ల నిర్మాణం ప్రారంభించలేదని, వారికి కాంట్రాక్టర్ ద్వారా నిర్మించే అవకాశం కల్పిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. లబ్ధిదారుల అంగీకారంతోనే ఈ విధానం అమలవుతుందని స్పష్టం చేశారు. సొంతంగా నిర్మించుకోవాలనుకునే వారు ఆ విధంగానే నిర్మించుకోవచ్చన్నారు. ఈ రెండు మార్గాల్లోనూ నిర్మాణం చేపట్టకపోతే మంజూరు రద్దయ్యే అవకాశం ఉందని తెలిపారు. కాంట్రాక్టర్ ద్వారా నిర్మించే ఇంటికి లబ్ధిదారు, కాంట్రాక్టర్, బ్యాంకు పేర్లతో ప్రత్యేక ఖాతా ఏర్పాటు చేసి, నిర్మాణ దశలవారీగా ప్రభుత్వం నిధులు జమ చేసి కాంట్రాక్టర్‌కు బదిలీ చేసే విధానం ఉంటుందని ఎమ్మెల్యే వివరించారు. 418 చదరపు అడుగుల విస్తీర్ణంలో హాల్, పడకగది, వంటగది, మరుగుదొడ్డి, స్నానాల గదితో ఇల్లు నిర్మిస్తామని, ఒప్పందం చేసుకున్న మూడు నెలల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇంటి నిర్మాణం కోసం అవసరానికి మించి అప్పులు చేసి ఆర్థిక ఇబ్బందుల్లో పడొద్దని ఎమ్మెల్యే లబ్ధిదారులకు సూచించారు. వివిధ దశల్లో ఉన్న ఇళ్లకు త్వరలో ఒకేసారి బిల్లులు చెల్లించేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో పీడీ హౌసింగ్ విటోబా, వనపర్తి మున్సిపల్ ఛైర్‌పర్సన్ మాధవి రమేష్, వైస్ ఛైర్మన్ మధుసూదన్‌గౌడ్, పెబ్బేరు మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.




# కనుల పండువగా అనంత పద్మనాభ స్వామి వ్రతం

## వేదమంత్రోచ్చారణల మధ్య గోపూజ,హోమాలు–భక్తులకు అనంత పద్మనాభ సూత్రాల పంపిణీ

గద్వాల సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి ప్రతినిధి):
జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం పెద్ద చింతరేవుల గ్రామంలోని ఆలయంలో అనంత పద్మనాభ స్వామి వ్రతాన్ని శుక్రవారం వేదోక్తంగా ఘనంగా నిర్వహించారు.ఉడిపి పద్మనాభ స్వామి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరించడం ద్వారా కుటుంబంలో సుఖశాంతులు,ఐశ్వర్యం,సౌభాగ్యం కలగాలని భక్తులు స్వామివారిని ప్రార్థించారు.భక్తి, నియమం,దానం,సత్య నిష్ఠ,సద్గుణాలను పెంపొందించుకోవడం ఈ వ్రతం ప్రధాన







పాలిమార్ పీఠాధిపతుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఆలయ ప్రధాన అర్చకులు ఆద్య చక్రవర్తి కేశవాచార్యులు తెలిపిన వివరాల ప్రకారం,పాలిమార్ మఠం పీఠాధిపతులు శ్రీ 1008 శ్రీ విద్యాధీశ తీర్థ శ్రీపాదులు,శ్రీ 1008 శ్రీ విద్యారాజేశ్వర తీర్థ శ్రీపాదులు తొలుత మూలరాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆంజనేయ స్వామివారికి సంస్థాన పూజ,నవగ్రహ పూజలు,హోమాలు నిర్వహించారు. జంట ఆవులకు గోపూజ చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా పీఠాధిపతులు భక్తులకు భాగవతం,రామాయణంపై ప్రవచనాలు అందించారు.అనంత ఆధ్యాత్మిక సందేశమని నిర్వాహకులు తెలిపారు.పీఠాధిపతులు భక్తులకు వేద ఆశీర్వచనాలు అందించి అనంత పద్మనాభ సూత్రాలను (ధారలను) పంపిణీ చేశారు. పెద్ద చింతరేవుల అన్నప్రసాద ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.పీఠాధిపతుల చాతుర్మాస దీక్షలు శనివారం ఉదయం 9 గంటలకు ముగియనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అర్చకులు ఆద్య వామనాచారి,ఆద్య కిష్టాచారి,ఆద్య మద్వాచారి,స్వామి వారి దివాన్ గిరీశాచార్యులు, ఉడిపి వేద బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బధిరుల హక్కులకు భంగం కలిగించరాదు

## బధిరులను దూషిస్తే శిక్ష తప్పదు

వనపర్తి, సెప్టెంబరు 25 (ప్రజాజ్యోతి): బధిరుల మనోభావాలు, హక్కులకు భంగం కలిగించరాదని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి దీప కాసరగడ్డ అన్నారు. అంతర్జాతీయ బధిరుల దినోత్సవం సందర్భంగా నాగవరం శివారులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ డిగ్రీ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వైద్యశాఖ ఆధ్వర్యంలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా దీప కాసరగడ్డ మాట్లాడుతూ.. బధిరులను అవమానించేలా మాట్లాడటం, వారి వైకల్యాన్ని ఉద్దేశించి దూషించడం చట్ట ప్రకారం శిక్షార్హమని తెలిపారు. బధిరులకు






ప్రభుత్వం కల్పించిన హక్కులు, సౌకర్యాలు అందేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈఎన్‌టీ వైద్య నిపుణుడు డాక్టర్ శ్రావణ్‌కుమార్ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి చికిత్స అందించారు. జ్ఞానేంద్రియాలను కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను డాక్టర్ మారుతినందన్ వివరించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, మధుమోహన్, వైద్యురాలు విద్యారాణి, కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎంబీ.బిఎస్ మాల పావని భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ప్రజా సంఘాల నాయకులు

అలంపూర్ సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి):
జోగులాంబ గద్వాల జిల్లా, అయిజ పట్టణ కేంద్రంలో 9వ వార్డు కు చెందిన అయిజ మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ మాల నర్సింహులు గారి తమ్ముడు మాల చింతలన్న కూతురు పావని ఎంబీ.బిఎస్ పాలమూరు జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో సీటు సాధించింది. కానీ అంతలోనే 20 గత





కొన్ని రోజులుగా హైదరాబాదు నందు బ్రెయిన్ డెడ్ తో నిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతూ నిన్న సాయంత్రం 4 గంటల సమయంలో మరణించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకొని ఈరోజు ఉదయం అయిజ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మాల నర్సింహులు నివాసానికి చేరుకొని పావని భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ మనోధైర్యం చెప్పారు, ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మెడికల్ తిరుమలరెడ్డి , మాజీ టిడిపి నాయకులు అంజిబాబు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆంజనేయులు , ఎస్పి హనుమంతు రియల్ ఎస్టేట్, ఉప్పల దేవన్న మాదిగ, తెలంగాణ ఉద్యమ ఫోరం అధ్యక్షుడు మిట్టదొడ్డి నరసింహులు, డాక్టర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేయాలి

## –జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

నాగర్ కర్నూల్ : 25 సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):
నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గ పెం ట్లవెల్లి మండలం వేంకల్ మల్లేశ్వరం గ్రామంలో జి ల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ శుక్రవారం పర్య టించి పలుఅభివృద్ధి





పనులను పరిశీలించి గ్రామం లోని అంగన్వాడీ కేంద్రాన్ని తనఖీచేసి చిన్నారుల కు అందుతున్న సేవలు,మౌలిక వసతులు,తాగునీ రు, పారిశుద్ధ్యం ఆరోగ్య సంరక్షణ,ప్రీ–స్కూల్ విద్య వంటి సేవలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పా టు చిన్నారులకు సురక్షితమైన,ఆహ్లాదకరమైన వా తావరణం కల్పించాలన్నారు.అంగన్వాడికి సొంత భవనం మంజూరు చేయాలని గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేయడంతో సానుకూలంగా స్పం దించిన కలెక్టర్ అంగన్వాడి భవనానికి అవసరమై న స్థలాన్ని పరిశీలించి ప్రతిపాదనలను పంపాలని అధికారులకు సూచించారు.అనంతరం గ్రామంలో నిర్మిస్తున్న విపో భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి నిర్మాణ పనుల ప్రస్తుత పురోగతి,ఇప్ప టివరకు పూర్తయిన పనులు, ఇంకా చేపట్టాల్సిన పనుల వివరాలను అధికారుల నడిగితెలుసుకుని నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పని సరిగా పాటించాలన్నారు.నిర్మాణంలో ఉపయోగిం చే మెటీరియల్ నాణ్యతను పరిశీలించి పనులను పర్యవేక్షిస్తూ నిర్దేశిత ప్రమాణాల మేరకు నిర్మాణం జరిగేలా చూడాలని, పనుల్లో జాప్యం లేకుండా ని ర్ణీత గడువులోగా పూర్తి చేసి భవనాన్ని అందుబా టులోకి తీసుకురావాలని, ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ భవనాల నిర్మాణంలో నాణ్యతతో పాటు పనుల వేగానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అనంతరం వేంకల్ గ్రామములో కొనసాగుతున్న రీ సర్వే ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ రీ సర్వే పను ల పురోగతి,ఇప్పటివరకు చేపట్టిన సర్వే వివరాలు భూములకు సంబంధించిన రికార్డుల పరిశీలన త దితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని,రీ సర్వే ప్రక్రియను పారదర్శకంగా పక డ్బందీగా,తప్పులు లేకుండా నిర్వహించాలని,భూ యజమానులకు ఇబ్బందులు కలగకుండా వారికి అవసరమైన సమాచారం అందిస్తూ సర్వే ప్రక్రియ ను పూర్తి చేయాలని,ప్రభుత్వ,అటవీ భూములతో పాటు ప్రజల పట్టాభూముల వివరాల నమోదును హద్దుల నిర్ధారణ తదితర అంశాల్లో జాగ్రత్తలు తీ సుకోవాలని, క్షేత్రస్థాయిలో వచ్చే సమస్యలను వెం టనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని, రీ సర్వే పూర్తయిన అనంతరం భూ రికార్డులు మరింత స్ప ష్టంగా, కచ్చితంగా ఉండేలా అధికారులు సమన్వ యంతో పనిచేయాలన్నారు.గ్రామంలో చేపడుతు న్న అభివృద్ధి,సంక్షేమ,మౌలిక వసతుల పనులను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు మె రుగైన సేవలందెలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్,జిల్లా సర్వేయర్ గిరిధర్,పెం ట్లవె ల్లి తాహసిల్దార్,గ్రామ సర్పంచులు, ఆయా శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన

చిన్నంబావి, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):
మారుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు కొత్తకొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్నారని, వారి వలలో చిక్కకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని చిన్నంబావి ఎస్సై రామన్‌గౌడ్ సూచించారు.మండల పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన 'సురక్షా కా తిరంగ్' సైబర్ క్రైమ్ అవేర్‌నెస్ కార్యక్రమంలో ప్రజలకు ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. బ్యాంకు అధికారులు, పోలీసులు, వివిధ సంస్థల ప్రతినిధుల పేర్లతో సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి నమ్మించి డబ్బులు దోచుకుంటున్నారని తెలిపారు. తెలియని లింకులు, మెసేజ్‌లు, ఫోన్‌కాల్స్‌కు స్పందించవద్దని, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం కార్డు నంబర్, పిన్, ఓటీపీ వంటి రహస్య సమాచారాన్ని ఎవరికీ వెల్లడించవద్దని హెచ్చరించారు.బహుమతులు,ఉద్యోగాలు, రుణాలు, ఇతర ఆకర్షణీయమైన ఆఫర్ల పేరుతో వచ్చే అనుమానాస్పద సందేశాలను నమ్మవద్దన్నారు. తెలియని యాప్‌లను డౌన్‌లోడ్ చేయడం, అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయడం వంటివి చేయకూడదని సూచించారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని పరిమితంగా పంచుకోవాలని, బలమైన పాస్‌వర్డ్‌లను ఉపయోగించాలని తెలిపారు.మోసపోతే వెంటనే 1930కు ఫోన్ చేయాలి సైబర్ మోసానికి గురైన వారు ఆలస్యం చేయకుండా వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయడంతో పాటు సమీప పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్సై సూచించారు. సకాలంలో ఫిర్యాదు చేస్తే మోసపోయిన నగదును నిలిపివేసే అవకాశం ఉంటుందని తెలిపారు. అప్రమత్తతతోనే సైబర్ మోసాలను అడ్డుకోవచ్చన్నారు.మైనర్లకు ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలు నడపడానికి తల్లిదండ్రులు ఇవ్వొద్దని ఎస్సై హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడుపుతున్నట్లు గుర్తిస్తే వాహనాలను సీజ్ చేసి, తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. పిల్లల భద్రతతో పాటు ఇతరుల ప్రాణాలకు ముప్పు కలగకుండా తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సై తో పాటు హెడ్ కానిస్టేబుల్ జీవన్,పోలీసు సిబ్బంది, రాంబాబు, ఎండి గౌస్,అనిత, వాహనదారులు, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ యోగ సాధన చేయాలి..

### అదనపు కలెక్టర్ ఎన్. రవి..



**హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 ప్రజాజ్యోతి :** ఆరోగ్య ప్రయోజనాల కోసం ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ యోగ సాధన చేయాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్, టూరిజం నోడల్ అధికారి ఎన్. రవి అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ఎన్. రవి ముఖ్య అతిథిగా హాజరై వివిధ శాఖల అధికారులు, యోగా సాధకులు, విద్యార్థులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజూ యోగ సాధన చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చన్నారు. ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడిని తగ్గించుకోవడంలో యోగా దోహదపడుతుందని తెలిపారు. యోగా వల్ల కలిగే ప్రయోజనాలను ప్రతి ఒక్కరూ తెలుసుకుని, తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఆయుష్, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, వాలంటీర్లు, యోగా సాధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నీళ్ల చేనును తలపిస్తున్న మిర్చి తోట...

### సిల్వర్ మల్చింగ్‌తో కనువిందు.. తొలిచూపులో నీటితో నిండినట్టే..!



**కాటారం, సెప్టెంబర్ 25, ప్రజా జ్యోతి :** మండలంలోని శంకరంపల్లి గ్రామ సమీపంలో ఓ రైతు సాగు చేసిన మిర్చి తోట చూపరులను ఆకట్టుకుంటోంది. మిర్చి సాగులో ఆధునిక పద్ధతులను అవలంబిస్తున్న రైతులు సిల్వర్ మల్చింగ్‌ను వినియోగిస్తున్నారు. ఇందులో భాగంగా మిర్చి మొక్కల వరుసల మధ్య నేలపై సిల్వర్ రంగు మల్చింగ్ షీట్లను పరచి, మొక్కలను నాటారు. దీంతో చేనంతా వెండి రంగులో మెరిసిపోతూ దూరం నుంచి చూస్తే నీటితో నిండిన పొలంలా కనిపిస్తోంది. సిల్వర్ మల్చింగ్ షీట్లపై ఆకాశం ప్రతిబింబించడంతో "చేనులో ఇంత నీరు ఎక్కడి నుంచి వచ్చింది?" అన్నట్టుగా చూపరులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. దగ్గరికి వెళ్లి చూస్తే అసలు విషయం అర్థమవుతోంది. మిర్చి మొక్కలు చిన్నగా ఉన్నప్పటికీ వరుసలన్నీ ఒకే క్రమంలో ఉండటం, చేనంతా సిల్వర్ రంగులో మెరుస్తుండటంతో ఈ దృశ్యం ప్రత్యేకంగా కనిపిస్తోంది. మల్చింగ్ విధానంతో నేలలో తేమ ఎక్కువకాలం నిలిచి ఉండటంతో పాటు కలుపు మొక్కల పెరుగుదలను నియంత్రించేందుకు రైతులకు ఉపయోగపడుతుందని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు. దీంతో నీటి వినియోగాన్ని తగ్గించుకోవడంతో పాటు పంట సాగులో కొంత ప్రయోజనం ఉంటుందని పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఈ మిర్చి తోటకు సంబంధించిన దృశ్యం చూపరులను విశేషంగా ఆకట్టుకుంటోంది.

## కష్టాల్లో ఉన్న కుటుంబాలకు భరోసా కల్పించేందుకే పరామర్శ...

### – మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు
### – గంగారంలో మృతుడి కుటుంబానికి పరామర్శ..



**కాటారం, సెప్టెంబర్ 25, ప్రజాజ్యోతి:** కష్టాల్లో ఉన్న కుటుంబాలకు భరోసా కల్పించి, అండగా ఉండేందుకే పరామర్శ కార్యక్రమాలు చేపడుతున్నట్లు బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు తెలిపారు. శుక్రవారం మండలంలో పర్యటించిన పుట్ట మధు పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. మండలంలోని గంగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు చిపెల్లి చిన్న పోచయ్య అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రామిల్ల కిరణ్, జక్కు శ్రావణ్, మానేం రాజబాబు, గాజుల విక్రమ్, ఇప్ప నాగరాజు, కుడుదుల రాజబాబు, చిట్యాల సమ్మయ్య, చల్ల శేఖర్, మారుపాక బాపు, సుదర్శన్, రాగుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధాశ్రమంలో వైద్య శిబిరాన్ని పర్యవేక్షించిన డీఎంహెచ్ఓ..





**హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 ప్రజాజ్యోతి :** వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా జిల్లాలోని వృద్ధాశ్రమాల్లో నిర్వహిస్తున్న వైద్య శిబిరాల్లో భాగంగా పెద్దమ్మగడ్డ అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలోని స్వయం కృషి మహిళా సొసైటీ ఆధ్వర్యంలోని వృద్ధాశ్రమంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఏ.అప్పయ్య పర్యవేక్షించారు. అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మదన్ మోహన్‌తో కలిసి శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వృద్ధులకు నిర్వహించిన ఆరోగ్య పరీక్షలు, అందించిన వైద్య సేవలు, అవసరమైన మందుల పంపిణీ తదితర అంశాలను డీఎంహెచ్ఓ పరిశీలించారు. వృద్ధుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వృద్ధులకు అవసరమైన వైద్య సేవలను నిరంతరం అందించాలని సిబ్బందికి సూచించారు. వృద్ధుల్లో సాధారణ అనారోగ్య సమస్యలతో పాటు దీర్ఘకాలిక వ్యాధులను గుర్తించి, అవసరమైన వారికి తదుపరి వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్ఓ సూచించారు. వృద్ధుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, డాక్టర్ విజయరెడ్డి, డాక్టర్ సృజన, హెచ్ఈఓలు సాయిని వెంకటేశ్వర్లు, ప్రతాపగిరి ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్లు హరిప్రసాద్, మధు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వృద్ధాశ్రమం నిర్వాహకురాలు శుభశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆశయాలు ఆదర్శనీయం

### బిజెపి పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్



**నర్సంపేట సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా నర్సంపేట భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ పాల్గొని దీన్ దయాల్ ఉపాధ్యాయ సేవలను, దేశం పట్ల ఆయన అంకితభావాన్ని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా గూడూరు సందీప్ మాట్లాడుతూ పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన'అంత్యోదయ సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు చేరాలనే ఆలోచన నేటికీ ఎంతో ప్రాసంగికమన్నారు.దేశం, సమాజం కోసం ఆయన చేసిన సేవలు,చూపిన మార్గం ప్రతి కార్యకర్తకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు బీజేపీ కార్యకర్తలు నిరంతరం ప్రజాసేవలో భాగస్వాములు కావాలనిఆయనపిలుపునిచ్చారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ నాయకులు జూలూరు మనీష్ గౌడ్,బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు, బిజెపి నాయకులు ముత్యాల శ్రీనివాస్, నర్సయ్య, అజీమ్, అనిల్, రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమడూరులో కన్నుల పండువగా గణనాథుడికి కుంకుమార్చన

### ఛత్రపతి శివాజీ గజానన మండలి ఆధ్వర్యంలో వేడుకలు



**దేవరుప్పుల సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):** మండలం లోని పెద్దమడూరు గ్రామంలో ఛత్రపతి శివాజీ గజానన మండలి కమిటీ ఆధ్వర్యంలో జరుగు తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగు తున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం వినాయక మండపం వద్ద మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారికి సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళలు ఒకే విధమైన సంప్రదాయ వస్త్రధారణలో విచ్చేసి భక్తిప్రపత్తులతో పూజల్లో పాల్గొ న్నారు. ముందుగా విఘ్నేశ్వరుడికి వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక అభిషేకాలు, అష్టోత్తర పూజలు జరిపారు. అనంతరం మహిళలు కుంకుమ, పసుపు, వివిధ రకాల పుష్పాలతో స్వామివారిని సామూహికంగా అర్చించారు. భక్తుల నామస్మరణతో మండప పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. తమ కుటుంబ సభ్యులతో పాటు గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, పాడిపంటలు సమృద్ధిగా పండా లని ఈ సందర్భంగా స్వామి వారిని మహిళలు వేడుకు న్నారు. అనంతరం భక్తులకు నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కుంకుమార్చన కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యురాలు గొడిశాల వరలక్ష్మి మామిండ్ల యాదగిరి, గొడిశాల యాదగిరి, బోనగిరి పరశురాములు, అంతటి యకన్న, సంగి రాజు, గొడిశాల శ్రీకాంత్, ప్రశాంత్, శివ, హరీష్, సోమన్న తదితరులతో పాటు ఛత్రపతి శివాజీ గజానన మండలి కమిటీ సభ్యులు, గ్రామ మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## రూ.3 లక్షల ఎల్‌ఓసీ మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్‌బాబు

### అనారోగ్యంతో బాధపడుతున్న శారదకు వైద్య చికిత్స కోసం ఆర్థిక సాయం



**కాటారం, సెప్టెంబర్ 25, ప్రజాజ్యోతి:** మండలంలోని దేవరంపల్లి గ్రామానికి చెందిన వేల్పుల శారద అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య చికిత్సకు ఆర్థిక సాయం అందించాలని కుటుంబ సభ్యులు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కోరారు. స్పందించిన మంత్రి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.3 లక్షల ఎల్‌ఓసీ మంజూరు చేయించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అనారోగ్య సమయంలో ప్రభుత్వం అందించే సీఎంఆర్ఎఫ్ సహాయం అండగా నిలుస్తుందని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్యం నిలిచిపోకుండా అవసరమైన సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మంజూరైన ఎల్‌ఓసీని హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి ఆస్పత్రి సహాయకులు శారద కుటుంబ సభ్యులకు అందజేశారు. వైద్య చికిత్సకు ఆర్థిక సాయం అందేలా చొరవ తీసుకున్న మంత్రి శ్రీధర్‌బాబుకు శారద కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## దూసరి సత్తెమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి నిత్యావసరాలు పంపిణీ చేసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కేశవపురం గ్రామంల దుసరి సత్తెమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా, శుక్రవారం వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ తరపున 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, స్థానిక నాయకులు అయిన మొల్గురి పున్నమయ్య, అలుగోజు రమేష్, చిలుముల యాకయ్య, జలగం మల్లయ్య, గోలి చంద్రా రెడ్డి, తాళ్లపెల్లి నాగన్న, గాజుల రవీందర్, మొల్గురి శ్రీను, నీలం నవీన్, ఆనంతుల శ్రీను, తాళ్లపెల్లి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## షాడ టైగర్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన



**లింగాల గణపురం, సెప్టెంబర్, 25 (ప్రజా జ్యోతి) :** మండలంలోని కుందారం గ్రామంలో షాడ టైగర్స్ యూత్ అసోసియేషన్ ఎస్సీ కాలనీ పాత ఎల్లమ్మ దేవాలయం లో గణేష్ మండపం వద్ద శుక్రవారం సామూహిక కుంకుమార్చన కార్యక్రమం వేద పండితులు శరత్ కుమార్ కనకములచే ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు చాడ కన్నయ్య , ఉపాధ్యక్షులు చాడ ప్రకాష్, రామ్ చరణ్ , రాఘవ ,పాల్సన్ రాజ్, రిక్విత్ కుల పెద్దమనిషి చాడ నరసింహులు చాడ పరుశురాములు, చాడ భానుచందర్, యాదగిరి, శ్రీను, యాకన్న ,రవి తదితరులు పాల్గొన్నారు

## నేటి నుంచి ఓపీ సేవలు..



**పరకాల, సెప్టెంబర్ 25 ప్రజాజ్యోతి :** పరకాల పట్టణంలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం (సెప్టెంబర్ 26) నుంచి ఓపీ సేవలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు శుక్రవారం రెవెన్యూ డివిజన్ అధికారి ఆసుపత్రిని పరిశీలించి, ఓపీ సేవల ప్రారంభానికి సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించారు. ఓపీ సేవలు సజావుగా కొనసాగేందుకు ఆసుపత్రి సిబ్బందికి అవసరమైన సూచనలు, సలహాలను ఆర్డీవో అందజేశారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వైద్య సేవలు అందించేందుకు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. పరకాల రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రజలు ఈ విషయాన్ని గమనించి, సెప్టెంబర్ 26 నుంచి వంద పడకల ఆసుపత్రిలో అందుబాటులోకి రానున్న ఓపీ వైద్య సేవలను వినియోగించుకోవాలని ఆర్డీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ టి. విజయలక్ష్మి, డాక్టర్ల బృందం, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలి..

### – ఏఈఓ అహ్మద్ రజా..



**పరకాల, సెప్టెంబర్ 25 ప్రజాజ్యోతి :** పట్టాదారు పాస్‌బుక్ కలిగిన ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకుని ఫార్మర్ ఐడీ పొందాలని ఏఈఓ అహ్మద్ రజా సూచించారు. రాజిపేట శివారులో నిర్వహించిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ వ్యవసాయ, సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు ఫార్మర్ ఐడీ ఎంతో ముఖ్యమని తెలిపారు. భవిష్యత్తులో ఎరువుల బుకింగ్‌తో పాటు పత్తి, వరి, ఇతర పంటల కొనుగోలు ప్రక్రియలోనూ ఫార్మర్ ఐడీ అవసరం ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా రైతులకు అందించే ఇతర సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు కూడా ఫార్మర్ ఐడీ ఉపయోగపడుతుందని తెలిపారు. ముఖ్యంగా ఫర్టిలైజర్ ఫ్రేమ్ వర్క్ ఫర్ సేల్ యాప్ ద్వారా ఎరువుల బుకింగ్ చేసుకోవడానికి రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని సూచించారు. పట్టాదారు పాస్‌బుక్ కలిగిన ప్రతి రైతు సమీపంలోని మీ సేవ కేంద్రం, కామన్ సర్వీస్ సెంటర్ (సిఎస్సి)లో లేదా సంబంధిత ఏఈఓను సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని కోరారు.

## పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం..



**పరకాల సెప్టెంబర్ 25 ప్రజాజ్యోతి :** పద్మశాలి సేవా సంఘం సీతారాంపురం ఆధ్వర్యంలో ఇటీవల మృతి చెందిన దుంపేటి సారయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ఆర్థిక సహాయం అందించారు. కుటుంబానికి సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సంఘ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం సీతారాంపురం అధ్యక్షులు దుంపేటి నాగరాజు, గౌరవ అధ్యక్షులు వలస శ్రీనివాస్, కోశాధికారి వెల్దండి భాస్కర్, సంఘ సభ్యులు వెల్దండి రవికుమార్, దుంపేటి శ్రీనివాస్, దుంపేటి రమేష్, సాగర్, కనుకుంట్ల రాజు, తుమ్మ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 9వ వార్డులో మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించాలి



**భూపాలపల్లి టౌన్, ప్రజాజ్యోతి, సెప్టెంబర్ 25 :** భూపాలపల్లి పట్టణంలోని 9 వార్డులోని ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, వినాయక కాలనీ, శివ దత్తాత్రేయ కాలనీ, శ్రీనివాస కాలనీ, బీసీ కాలనీ, కుందూరుపల్లి, పిల్లోనిపల్లిలో ఎన్నో రోడ్లు మరియు డ్రైనేజీ, పారిశుధ్య సమస్యలు ఉన్నాయని, వర్షాలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ ప్రాంతాల్లో సిసి రోడ్లు మరియు డ్రైనేజీల మరమ్మత్తులు మెరుగుపరచాల్సిన అవసరం ఉందని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పెండింగ్లో ఉన్న కొత్త cc రోడ్లు మరియు డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సమస్యలు పరిశీలించి ప్రజలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని బి.ఆర్.ఎస్ పార్టీ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిల్లి వేణు యాదవ్ డిమాండ్ చేశారు.



# ఇండిపెండెంట్ అభ్యర్థిగా విజయం

## ప్రజల సమస్యల పరిష్కరమే ప్రధాన లక్ష్యం

## పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధికి అడుగులు

**అభివృద్దే ఊపిరిగా దూసుకెళ్తున్న కుర్మపల్లి గ్రామ సర్పంచి కట్ట మహేష్**



స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేవారికి పార్టీల మద్దతు ఉన్నప్పటికీ గెలుపు కోసం అనేక ప్రయత్నాలు చేయాలి.అయినప్పటికీ గెలుస్తామనే ధీమా ఉండదు.అలాంటిది స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి గెలవాలంటే ప్రజల మద్దతుపై ఆధారపడి ఉంటుంది దీంతో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెంది ఉండాలి.స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఎవరు ఉంటారు అనే కోణంలో ప్రజలు ఆలోసిస్తారు. కుర్మపల్లి గ్రామంలో కూడా ప్రజల అనుకున్నదే జరిగిందని చెప్పొచ్చు.

చింతపల్లి సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి): స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేవారికి పార్టీల మద్దతు ఉన్నప్పటికీ గెలుపు కోసం అనేక ప్రయత్నాలు చేయాలి.అయినప్పటికీ గెలుస్తామనే ధీమా



ఉండదు.అలాంటిది స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి గెలవాలంటే ప్రజల మద్దతుపై ఆధారపడి ఉంటుంది దీంతో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెంది ఉండాలి.స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఎవరు ఉంటారు అనే కోణంలో ప్రజలు ఆలోసిస్తారు.కుర్మపల్లి గ్రామంలో కూడా ప్రజల అనుకున్నదే జరిగిందని చెప్పొచ్చు.స్థానికంగా ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించే వ్యక్తివైపే మొగ్గు చూపారు.ఇక చింతపల్లి మండలంలోని మొత్తం 36 గ్రామపంచాయతీలు ఉండగా గడియగౌరారం,గౌడుకొండ్ల,కుర్మపల్లి గ్రామంలో ఇండిపెండెంట్ అభ్యర్థులు పోటీచేసి విజయం సాధిస్తే ఇందులో మూడు గ్రామపంచాయతీల్లో ఏకగ్రీవం చేయగా మిగిలిన పంచాయతీలో వివిధ పార్టీల తరుపున పోటీచేసి గెలుపొందిన అభ్యర్థులే ఉన్నారు.ఇక కుర్మపల్లి గ్రామపంచాయతీలో మాత్రం రాజకీయ పార్టీలకు భిన్నంగా పోటీ జరిగింది. కరుగట్టిన రాజకీయ నాయకులు ఉండగా ప్రధాన పార్టీలో పోటీచేసే నాయకులను పోలిస్తే ఇండిపెండెంట్ గా పోటీ చేసిన కట్ట మహేష్ మాత్రం గెలిచే అవకాశం లేదని ఎన్నికల సమయంలో ప్రచారం జరిగింది ఆ ప్రచారం మాత్రం నీళ్ళమీద రాతల్లా మారాయి.2008 సంవత్సరంలో మొదలైన కట్ట మహేష్ రాజకీయ ప్రస్థానం 2025లో సర్పచిగా నిలనెట్టింది.2008లో ఆవాహన లేని వయసులో మొదటిసారిగా 100 మందితో లోక్ సత్తా పార్టీ జెండాను ఆవిష్కరించారు.అక్కడ మొదలైన రాజకీయం ఎవరికి తలొగ్గకుండా వివిధ పార్టీల్లో పని చేస్తూ ప్రజాల మన్ననాలు పొందుతూ మొదటిసారిగా వార్డు సభ్యునిగా పోటిచేసి గెలుపొందారు.అదే తరహాలో కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ 2025 స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సర్పచి అభ్యర్థిగా అవకాశం ఇస్తుందనే ఆలోచన కట్ట మహేష్ లో మొదలైన చివరికి ఆశించినట్లుగా టికెట్ రాకపోవడంతో చివరికి నిరాశే ఎదురైంది.ఇక చేసేది ఏమి లేక వెనుదిరగలన్న ఆలోచన లేకుండా కట్ట మహేష్ ఒంటరిగా స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకిదిగాడు.దీంతో నువ్వా నేనా అన్నట్లుగా ప్రధాన పార్టీలు అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారం చేసుకున్నారు.కానీ ప్రజలు మాత్రం పార్టీలను,డబ్బును చూడలేదు ప్రధానంగా స్థానికంగా ఎవరు ఉంటారన్న ప్రజల ఆలోచననే మహేష్ విజయానికి దారితీసింది.దీంతో ఇండిపెండెంట్ గా పోటీ చేసిన కట్ట మహేష్ కి పట్టం కట్టారు.దీంతో గ్రామంలో ఒక్కసారిగా రాజకీయం తారుమారు అయింది.ఈ పంచాయతీలో మొత్తం 2155 ఓట్లు ఉండగా ప్రస్తుతం సర్పచిగా ఉన్న అభ్యర్థి కట్ట మహేష్ కి 636, ఓట్లు,కాంగ్రెస్ అభ్యర్థికి 633 ఓట్లు,బీజేపీ అభ్యర్థికి 375,బిఆర్ఎస్ అభ్యర్థికి 271 ఓట్లు రాగా మిగిలి ఇద్దరు ఇండిపెండెంట్ అభ్యర్థులకు తలో 7,9ఓట్లు వచ్చినట్లు తెలుస్తోంది.ఇండిపెండెంట్ పోటీ చేసిన కట్ట మహేష్ 03 ఓట్లతో గెలుపొందారు.ఇక గ్రామస్తులకు ఇచ్చిన హామీలను నెరవేర్చు కోసం నిత్యం గ్రామస్తులతో మమేకమై ఒక్కొక్కటిగా సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తెలుస్తోంది.కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన గ్రామ అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీతోనే సాధ్యం అనుకున్నాడు.దీంతో సర్పచి గ్రామ సమస్యలను ఎమ్మెల్యే బాలు నాయక్ దృష్టికి తీసుకుపోవడంతో సమస్యలను పరిష్కరొస్తున్నట్లు సర్పచి తెలిపారు.కుర్మపల్లి గ్రామంలో ఉన్న పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణంతో పాటు రెండు నీళ్ల బోర్లు వేసినట్లు ఆయన తెలిపారు.గత 50 ఏళ్ల క్రితం గ్రామపంచాయతీ భూమి కబ్జాకు గురైనట్లు తెలిపారు అదే భూమిని గ్రామపంచాయతీ స్వాధీనం చేసుకున్నట్లు సర్పంచి తెలిపారు.ఇలా వివిధ పనులకు గ్రామ అభివృద్ధి కోసం దాదాపు 35 నుండి 40 లక్షల ఖర్చు చేసినట్లు గుర్తు చేశారు.

గ్రామంలో ప్రధాన సమస్యలు:గ్రామంలో ప్రధానంగా రోడ్ల సమస్యలు తీవ్రంగా ఉంది.వర్షాలు కురిస్తే గ్రామం ఇరువైపులా నుండి గ్రామంలోకి రావాలన్న వర్షపు నీరు నిలువ ఉండటంతో గుంతలు ఉండే ప్రదేశాన్ని గుర్తించక పోవడంతో ప్రమాదాలు జరిగిన సంఘటన కూడా చోటుచేసుకుంది.దీంతో పాటు సీసీ కెమెరాల ఏర్పాటు,డ్రైనేజీ సమస్య గ్రామస్తులను పట్టిపీడిస్తుంది. వర్షాలు కురవడంతో వచ్చే నీరు ఇండ్లలోకి వెళ్లడంతో గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు.ఇక గ్రామంలో కరంట్ సమస్య సమస్యతో రైతులతో పాటు గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు.ఈ సమస్యలను ఎమ్మెల్యే బాలు నాయక దృష్టిలో పెట్టుకొని గ్రామానికి నిధులు కేటాయిచి గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తారని సర్పచి కట్ట మహేష్ ఆశాభావం వ్యక్తం చేశాడు.

## వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

నార్కట్ పల్లి, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి): తెలంగాణ ఉద్యమకారులు ఈనెల 27 ఆదివారం చలో యాదగిరిగుట్ట కృతజ్ఞత సభ పోస్టర్ను ఆవిష్కరించి, ఆ యొక్క సభ కు ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని



విజయవంతం చేయాలని టి యు ఎఫ్ మండల అధ్యక్షులు కత్తుల దాస్ మహాజన్, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోమండల నాయకులు ఆది మల్ల యాదగిరి, ముంత వెంకన్న, మిరియాల సైదులు, సత్తయ్య, యూసఫ్, నరేష్, ప్రసాద్, నాగరాజు, రమేష్, శేఖర్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెలగాలి

**రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చివరి వెంకన్న యాదవ్**

**గణేశుని లడ్డూకు రూ.56 వేల ధరకు దక్కించుకున్న వెంకన్న యాదవ్ కుటుంబం**

**భక్తిశ్రద్ధలతో గణేశుని శోభాయాత్రలో పాల్గొన్న చెవిటి వెంకన్న యాదవ్ కుటుంబం**

తుంగతుర్తి, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి): మద్దిరాల మండలం గుమ్మడవెల్లి గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో



ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన గణేశుని లడ్డూ భారీ వేలంలో సూర్యాపేట డీసీసీ మాజీ అధ్యక్షులు, రాష్ట్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ కుమారుడు చెవిటి సూర్య యాదవ్ పాల్గొని రూ.56 వేల తో గణేశుని లడ్డూను దక్కించుకున్నారు.

అనంతరం నిర్వహించిన గణేశుని శోభాయాత్రలో చెవిటి వెంకన్న యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. గణేశుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.గ్రామంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తి భావంతో మెలుగుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నిర్వాహకులు కోరారు.

## అక్టోబర్ 5 తేదీన బైక్ ర్యాలీని జయప్రదం చేయాలి

ఆలేరు సెప్టెంబర్ 25( ప్రజా జ్యోతి): అక్టోబర్ 5వ తేదీన అడ్డగూడూరు మండలం నుండి భువనగిరి వరకు జరుగు బైకు ర్యాలీని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూరేల రమేష్ ఆధ్వర్యంలో కరపత్ర ఆవిష్కరించారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా



మోటకొండూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మేడి పాపన్న ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు కేదాసు మోహన్ పిలుపుమేరాకు జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ అధ్యక్షతన కరపత్ర ఆవిష్కరణ చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ అభయాసం పథకాన్ని అమలుపరచడానికి మరియు ఎస్సీల అసైన్డ్ భూములను పట్టా భూములుగా మార్చాలని అలాగే అర్హులైన మాదిగలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి బైరపాక నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి సంఘీ స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, కార్యదర్శి వెంకట్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్ గౌరవాధ్యక్షులు బిక్షపతి జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ యాదయ్య రమేష్ సురేష్ చిరంజీవి కృష్ణ మచ్చ గిరి బాలరాజు మురళి గిరి నరేష్ చంద్రయ్య మధు తదితరులు పాల్గొన్నారు.

## రాములు పార్థివ దేహానికి పూలమాలలు

ఆలేరు సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ లక్కాకుల రాములు అనారోగ్యంతో మృతిచెందగా శుక్రవారం ఆలేరు ఎమ్మెల్యే



ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్, వైస్ చైర్మన్ ఆంజనేయులు, కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణనాథుని శోభాయాత్ర

నూతనకల్.. సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని శ్రీ గణేష్ యూత్ చింత బజార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన



గణనాథుని శోభాయాత్ర శుక్రవారం భక్తిశ్రద్ధలతో గణనాథుని విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి ప్రధాన వీధుల మీదుగా శోభయాత్ర చేపట్టారు యువత భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుని నామస్మరణాలతో సందడి చేశారు భక్తి గీతాలు డప్పు వాయిద్యాలు నడుమ శోభాయాత్ర ఘనంగా కొనసాగింది ఈ కార్యక్రమంలో శ్రీ గణేష్ యూత్ చింత బజార్ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ట్రైబల్ హాస్టల్‌లో ఎస్సీ, ఎస్టీ కమిషన్ తనిఖీ

కొండమల్లేపల్లి, సెప్టెంబరు 25, (ప్రజాజ్యోతి): కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌ను తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు శుక్రవారం తనిఖీ చేశారు. కమిషన్ సభ్యుడు బక్కి వెంకటయ్య ఆధ్వర్యంలో నేనావత్ రాంబాబు నాయక్, శంకర్, రేణిగుంట్ల ప్రవీణ్‌కుమార్, కొంకటి లక్ష్మీనారాయణ, కుశురాం నీలాదేవి తదితరులు హాస్టల్‌ను సందర్శించారు.



విద్యార్థులకు అందుతున్న వసతులు, సౌకర్యాలను పరిశీలించారు.హాస్టల్‌లో విద్యార్థులకు అందిస్తున్న భోజనం, తాగునీరు, వసతి, పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించిన కమిషన్ సభ్యులు.. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. హాస్టల్‌లో నెలకొన్న సమస్యలను ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా తాగునీటి సౌకర్యం, ప్రహరీ గోడ తదితర సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులతో చర్చించారు. సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలో విద్యే సమాజ మార్పుకు ప్రధాన సాధనమని కమిషన్ సభ్యులు పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ప్రగతిశీల తల్లిదండ్రుల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు గ్యార యాదగిరి, సహాయ కార్యదర్శి రామావత్ బాలు నాయక్ కమిషన్ సభ్యులను శాలువాతో సత్కరించారు. అనంతరం జిల్లాలోని



గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను కమిషన్ సభ్యుల దృష్టికి తీసుకెళ్లారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో సబ్‌కలెక్టర్, ఆర్‌సీవో, ప్రిన్సిపాల్, ప్రభుత్వ అధికారులు, స్థానిక సర్పంచ్‌తో పాటు నాయకులు, హాస్టల్ సిబ్బంది, అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు ,బాలింతలు పోషకాహారం తీసుకోవాలి

**పోషణ అభియాన్ నిర్వాహకులు స్వప్న , నికిత**

ఆలేరు సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి): గర్భిణీలు బాలింతలు పోషకాహారం తీసుకోవాలని పోషణ అభియాన్ నిర్వాహకులు స్వప్న నికిత అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలోని ఎనిమిదవ అంగన్వాడి సెంటర్లో సూపర్వైజర్ ఉమారాణి, ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తుకు మొదటి 1000 రోజులు చాలా కీలకమని అన్నారు. గర్భం దాల్చినప్పటి నుండి రెండు సంవత్సరాల వరకు సరైన పోషకాహారం అందిస్తే పిల్లలు ఆరోగ్యంగా తెలివిగా ఎదుగుతారని అన్నారు. రక్తహీనతను నివారించడానికి ఆకుకూరలు పండ్లు పప్పు దినుసులు తీసుకోవాలని చెప్పారు. గర్భిణీలు



బాలింతలు చిన్నారుల తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న బాలవర్ధక ఆహారం గుడ్లు పాలు ప్రతి ఒక్కరు చదివిని యోగం చేసుకోవాలని అన్నారు ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కళ్యాణి, అంగన్వాడీ టీచర్లు శారద, అనురాధ సరిత ఆయా కవిత పాల్గొన్నారు.

## పబ్లిక్ కి జాన్ గయేతక్ దేక్తే క్యా కమిషనర్ సాబ్ బోలో?

**కుక్కలు నివారించాలని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ వద్ద ధర్నా**

**రెండు రోజుల్లో కుక్కలు పట్టకపోతే మున్సిపాలిటీ ని ముట్టడిస్తాం**

**అల్టీమేటం జారీ చేసిన పట్టణ బిఆర్ఎస్ నాయకులు**

భువనగిరి,సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి): భువనగిరి పట్టణం లోని 35వార్డుల్లో కుక్కలు కోతులు పసి పిల్లలను,మరియు,సామాన్య ప్రజలను కరుస్తున్నాయని




పట్టణ,ప్రజలు భయం భయం తొ జీవితం ఎల్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ కార్యాలయం వద్ద,బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించిన మున్సిపాలిటీ డి ఈ కి వినతి పత్రం అందజేసిన పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొద్ది రోజుల ముందు 32వ, వార్డు పరిధిలోని చిన్న బాబును కుక్కలు పీక్కోని తిన్నాయని బాబు కనుగుడ్డు సైతం పోయిందని కంటి చూపు కూడా కోల్పోవడం జరిగిందని గుర్తు చేసారు. అదే విధంగా రెండు రోజుల క్రితం 27వ,వార్డు లొ చిన్న బాబును సైతం కుక్కలు ఇష్టం వచ్చినట్టు కొరికాయని అతడికి తీవ్ర రక్త స్రావం అయిందని అన్నారు. కోతులు కుక్కలు భువనగిరి పట్టణం లొ విపరీతంగా పెరిగిపోయాయని నామ మాత్రం గా కమిషనర్ కొన్ని కుక్కలు కోతులను పట్టుకొని అయిపో యాయని చెప్పడం విడ్డురమని అన్నారు.ఇక పోతే ఇప్పుడు రెండు రోజుల్లో కుక్కలు కోతులు భువనగిరి పట్టణ వార్డు ల్లో పట్టుకొని అడవిలోకి వదిలేయకాపోతే బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లొ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి పలు వార్డుల కౌన్సిలర్లు మైనారిటీ నాయకులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## స్కూల్ పిల్లలను మానసికంగా వేధింపులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

ఆలేరు సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఏకశిలా హై స్కూల్ యజమాన్యం స్కూల్ పిల్లలను మానసికంగా వేధింపులకు గురి చేస్తున్న విషయంపై తగు చర్యలు తీసుకోవాలని ఆలేరు మున్సిపాలిటీకి చెందిన శాగంటి కృష్ణ మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మి కి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆలేరు మున్సిపాలిటీలోని ఏకశిలా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో యజమాన్యం అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు ఫీజులు చెల్లించినప్పటికీ అదనపు ఫీజులు అంటూ బెదిరింపులకు



గురి చేస్తున్నారు. స్కూల్ విద్యార్థులకు సరైన టీచింగ్ స్టాఫ్ లేకుండా వారికి సరైన విద్యా అర్హతలు లేకున్నా వారితో టీచింగ్ చేయిస్తూ కేవలం ఫీజు కొరకే స్కూల్ నడిపిస్తున్నారని. ఎవరైనా విద్యార్థులు అదే అకాడమిక్ ఫీజులు చెల్లించకుంటే తల్లిదండ్రులకు చెప్పాల్సి ఉండగా అలా చేయకుండా తోటి విద్యార్థుల ముందే వారిని నిలబెట్టి విద్యార్థులను మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారు. దీంతో స్కూల్ వెళ్లాల్సిన విద్యార్థులు ఏకశిర స్కూల్ అంటేనే భయపడుతున్నారు. కావున ఫీజులు చెల్లించకుంటే విద్యార్థులను మానసికంగా వేధిస్తూ వారిని ఎండలో నిలబెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్న ఏకశిలా స్కూలు యజమాన్యంపై చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

♦ సిర్నాపల్లిలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ఇందల్వాయి (ప్రజాజ్యోతి) సెప్టెంబర్. 25** ఇందల్వాయి: మండలంలోని సిర్నాపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన రూ.62,000 విలువైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ మహిళా సీనియర్ నాయకురాలు సుక్కబట్ల గంగమణి ఆధ్వర్యంలో శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదేశాల మేరకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబాలకు అందించినట్లు గంగమణి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏ. సాయిలు, నవీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుక్కబట్ల గంగమణి మాట్లాడుతూ.. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పాటు పేదలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అక్టోబర్ 1 నుంచి పింఛన్ల పెంపు వంటి అంశాలపై ప్రభుత్వం ప్రకటించిన విషయాలను ప్రజలు గమనించాలని ఆమె కోరారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల ప్రయోజనాలు అందేలా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని గంగమణి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రిజర్వ్ ఫారెస్ట్‌లో ప్రత్యేక నిఘా







**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్. 25** ఇందల్వాయి: మండల కేంద్రంలోని రిజర్వ్ ఫారెస్ట్‌లో అటవీ శాఖ అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. అడవిలో వేటగాళ్లు సంచరిస్తున్నారనే సమాచారంతో అటవీ అధికారులు అప్రమత్తమై అడవిలో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ రహిమోన్ బట్ మాట్లాడుతూ.. అటవీ ప్రాంతంలో అనుమతి లేకుండా టేకు చెట్లను గానీ, ఇతర అటవీ సంపదను గానీ, అటవీ భూమిని గానీ ముట్టుకోవడం, వినియోగించడం నిషేధమని తెలిపారు. అటవీ సంపదను కాపాడేందుకు నిరంతరం నిఘా కొనసాగుతుందని పేర్కొన్నారు. అడవిలో సంచరించే వన్యప్రాణుల సంరక్షణ, వాటి యోగక్షేమాలను పర్యవేక్షించేందుకు అటవీ సిబ్బంది క్రమం తప్పకుండా అడవిలో పర్యటిస్తున్నారని తెలిపారు. వన్యప్రాణులకు ఎలాంటి హాని కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని, అక్రమ వేటకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎఫ్ఆర్ఓ స్పష్టం చేశారు.

# వికాస్ గ్రామపంచాయతీ రూపకల్పన గ్రామ ప్రజలదే



**బాల్కొండ ఆర్‌సి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 25** నిజామాబాద్ జిల్లా మండల పరిషత్ కార్యాలయం భీమ్గల్‌లో భీంగల్ వేల్పూర్ మండల సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు, మండల స్థాయి అధికారులకు, వీబీ గ్రామగ్ సిబ్బందికి వీబీ గ్రామగ్ వీజీపీపీ వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికల పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా బాబా నగర్ గ్రామానికి సంబంధించి సామాజిక పటము మరియు వనరుల పటము వేసి వీబీగ్రామజీవ్ పథకంలో ఏలాంటి పనులు గుర్తించవచ్చు ప్రజల భాగస్వామ్య తో వీఆర్ఏ పద్ధతిలో వివరించడం జరిగింది తదుపరి మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో సమావేశం ఏర్పాటు చేసి ప్రణాళిక తయారీలో చేపట్టవలసిన మార్గదర్శకాలను జిల్లా రిసోర్స్ పర్సన్స్ ద్వారా వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి శ్రీ జి సాయన్న హాజరైనారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్త పనులు గుర్తింపు ప్రక్రియలో ప్రజా ప్రతినిధులు మరియు ప్రజలు గ్రామస్థాయి అధికారులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ప్రజలకు ఉపయోగపడే పనులను గుర్తించాలని ఈ సందర్భంగా తెలిపినారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ సంతోష్ కుమార్ మాట్లాడుతూ వీబీగ్రామజీవ్ పథకంలో 375 రకాల పనులు ఉంటాయని వాటిలో మీ గ్రామానికి అవసరమైన నాణ్యమైన పనులను గుర్తించాలని తెలిపినారు ఈ కార్యక్రమంలో ఏపీడి గంగా మోహన్, వేల్పూరు ఎంపీడీవో, వేల్పూర్ మరియు భీమ్గల్ మండలానికి సంబంధించిన సర్పంచ్ లు, మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు వీబీగ్రామగ్ హామీ సిబ్బంది, ఏపీవోలు జీ నర్సయ్య, అశోక్ పాల్గొన్నారు.

# డీజేలను పక్కన పెట్టి బ్యాండ్‌తో గణేష్ ఊరేగింపు



**డోంగ్లీ సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి)** డీజేలకు దూరంగా...సంప్రదాయ డప్పు వాయిద్యాలకు దగ్గరగా గణేష్ నిమజ్జన వేడుకలను నిర్వహిస్తూ లింబూర్ రామ్ సేన యువకులు ప్రత్యేకంగా నిలిచారు. గణేష్ నిమజ్జన వేడుకల్లో సంప్రదాయ బ్యాండ్ చప్పుళ్లకు విశేష ప్రాధాన్యత ఇస్తూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పారు. ఇటీవల కాలంలో విపరీతమైన శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న ఆధునిక డీజే సౌండ్ సిస్టమ్స్ బదులుగా మన సంప్రదాయ బ్యాండ్ వాయిద్యాల వైపు భక్తులు మొగ్గు చూపుతున్నారనడానికి లింబూర్ రామ్ సేన చేపట్టిన కార్యక్రమం చక్కటి నిదర్శనంగా నిలిచింది. కామారెడ్డి జిల్లా డోంగ్లీ మండలం లింబూర్ గ్రామంలో రామ్ సేన యువకులు ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా బ్యాండ్ చప్పుళ్ల మధ్య వినాయకుడిని ఊరేగించారు. పలువురు యువకులు నృత్యాలు చేస్తూ గణనాథుడి ఊరేగింపును సందడిగా నిర్వహించారు. డీజేలకు బదులుగా బ్యాండ్ వాయిద్యాలను ఉపయోగిస్తూ తమ సంప్రదాయాలను కాపాడుకోవాలనే సందేశాన్ని చాటారు.గ్రామీణ, పట్టణ సంస్కృతిలో బ్యాండ్ వాయిద్యం ఒక ప్రత్యేక ప్రతీకగా నిలుస్తోంది. గణనాథుడి వీడ్కోలు వేడుకల్లో బ్యాండ్ చప్పుళ్లు భక్తుల్లో భక్తితో కూడిన ఉత్సాహాన్ని నింపాయి. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన ఊరేగింపు కార్యక్రమంలో రామ్ సేన యువకులతో పాటు గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## లింబూర్ గ్రామశీలో పోషణ మాంస
# కార్యక్రమం నిర్వహించిన అంగన్వాడి టీచర్





**డోంగ్లీ సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలంలోని లింబూర్ గ్రామశీ లో 1వ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం భాగంలో తేదీ 9 సెప్టెంబర్ నుండి 8 అక్టోబర్ వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అంగ న్వాడి టీచర్ సురేఖ అన్నారు. ఆమె మాట్లాడుతూ ఈరోజు పోషణ మాసం భాగంలో క్విజ్ పోటీ ప్లాన్ చేశాము, అంగన్వాడీ పరిధిలో ఉన్న తల్లులు గర్భిణీలు బాలింతలు కిషోర్ బాలికలు క్విజ్ పోటీ పెట్టీ మేము అడిగే ప్రశ్నలకు వాళ్ల సమాధానం చక్కగా సమాధానం ఇచ్చారు. బాలింతలకు గంట లోపు తల్లి మొుర్రుపాలు ఆరు నెలల వరకే పట్టాలి. ఆరు నెలలు తర్వాత ఏడో నెల నుండి మూడు సంవత్సరాల వరకు తల్లిపాలుతో పాటు బాలామృతం మరియు ఇంట్లో ఉండే పప్పు పప్పులతో ఉగ్గ తయారుచేసి పిల్లలకు పౌష్టికాహారం పెట్టవచ్చు అన్నారు. అదేవిధంగా గర్భిణీలకు బాలింతలు కిశోర్ బాలికలు రక్త పరీక్షలో హివెూగ్లోబిన్ పెరుగుదలకు ఐరన్ మాత్రలు, గుడ్లు, బెల్లంపల్లిలు, నువ్వులు, చేపలు, మరియు ధాన్యాలు రెండు ద్రాక్ష గింజలు ఆకుకూరలు కూరగాయలు ప్రోటీన్స్ ఎక్కువ పదా ర్థాలు ఉండే తీసుకోవాలి. మన మండల గర్భిణీలు మన పిఎస్ హెల్త్ చెకప్ వెళ్ళాలి మరియు డెలివరీ గవర్నమెంట్ హాస్పిటల్ లోనే చేయించుకోవాలని చెప్పారు. పిల్లలకు టీకాలు మరియు బరువు తగ్గ కుండా తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి. ఈ కార్యక్రమంలో అంగన్వాడి మేడం సురేఖ, బాలింతలు, తదితరులు పాల్గొనడం జరిగింది.



## మల్లెపల్లి జెడ్పీ ఉన్నత
# పాఠశాలను సందర్శించిన అధికారులు

♦ విద్యార్థులతో కలిసి భోజనం చేసిన తహసీల్దార్ అశోక్

♦ ఆహారం, బోధన, పాఠశాల సౌకర్యాలపై పరిశీలన



**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని మల్లెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల విద్యాధికారి బెల్జావత్, మల్లెపల్లి సర్పంచ్ ఏ. భావన బలవంత్ రెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నిఖిల్, జీపీఓ రాఘవేందర్‌లతో కలిసి తహసీల్దార్ అశోక్ సందర్శించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అశోక్ పాఠశాలలోని వివిధ సౌకర్యాలను పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించడంతో పాటు, వారితో కలిసి భోజనం చేశారు.తహసీల్దార్ అశోక్ మాట్లాడుతూ.. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న ఆహారం, బోధన తదితర అంశాలపై వారితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నామని తహసీల్దార్ అశోక్ తెలిపారు. విద్యార్థుల నుంచి పాఠశాలలోని సౌకర్యాలపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నట్లు పేర్కొన్నారు.పాఠశాలలోని మరుగుదొడ్లు, తరగతి గదులు మంచి స్థితిలో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ విద్యార్థులకు శ్రీరామ్ గ్రూప్ చేయూత..!

♦ ప్రభుత్వ విద్యకు నగదు ప్రోత్సాహం



**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:** పేదరికాన్ని జయించి విద్యలో ప్రతిభ కనబరిచిన జిల్లా పరిషత్తు హై స్కూల్ మల్కాపూర్, కొండాపూర్ మండలం కు చెందిన విద్యార్థిని ఎ. వర్షిత కి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ రూ.5 లక్షల నగదు ప్రోత్సాహకాన్ని అందించింది. ఇటీవల నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి 10 వ తరగతి పరీక్షలో 594 మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబరిచింది. ఆమెతో పాటు మరో విద్యార్థిని కె. మౌనిక కూడా 592 మార్కులు సాధించగా.. రూ.3 లక్షల ప్రోత్సాహకాన్ని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రకటించింది. హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ తరపున ఈ నగదు ప్రోత్సాహకాలను గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల అందజేశారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమించి కష్టపడి చదివి విజయం సాధించిన విద్యార్థులను శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో మరింత కృషి చేసి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ క్యాషి, శ్రీరామ్ ఫైనాన్స్ ఎం డి ప్రవీణ్ ,శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఇండియా మార్కెటింగ్ మేనేజర్ వరుణ్ కిషోర్, శ్రీరామ్ లైఫ్ తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస రెడ్డి, హైదరాబాద్ జోనల్ మేనేజర్ నరేందర్ , సంగారెడ్డి డివిజన్ ఏజీఎం విజయ్ , బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్ , స్థానిక మల్కాపూర్ పాఠశాల హెడ్మాస్టర్ యాదగిరి , ఉపసర్పంచ్ ప్రవీణ్ పాల్గొన్నారు.

# కొండాపూర్ పోలీస్‌స్టేషన్ నుంచే పరారైన పాత నేరస్తుడి అరెస్ట్!

♦ ఫింగర్‌ప్రింట్ ఆధారంగా గుర్తింపు.. గాలింపు అనంతరం పట్టుకున్న పోలీసులు

♦ బీదర్ గమ్మతాండలోని రేకుల షెడ్డులో గురువారం సాయంత్రం అదుపులోకి

♦ కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలింపు



**కొండాపూర్ ప్రజా జ్యోతి** దొంగతనం కేసులో విచారణ నిమిత్తం కొండాపూర్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చిన పాత నేరస్తుడు పోలీసుల కళ్లుగప్పి స్టేషన్ నుంచే పరారైన ఘటనలో పోలీసులు అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఫింగర్‌ప్రింట్ ఆధారంగా గుర్తించిన నిందితుడు వనావత్ అనిల్‌ను పోలీసులు విస్తృతంగా గాలించి అదుపులోకి తీసుకున్నారు. దొంగతనం జరిగిన ప్రాంతంలో లభించిన ఫింగర్‌ప్రింట్ ఆధారాలను పోలీసులు పరిశీలించగా, అవి గతంలో నేరచరిత్ర కలిగిన వనావత్ అనిల్ వేలిముద్రలతో సరిపోలినట్లు గుర్తించారు. దీంతో అతడిని అదుపులోకి తీసుకుని విచారణ నిమిత్తం కొండాపూర్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చారు. అయితే విచారణ సమయంలో పోలీసుల దృష్టిని మళ్లించి అనిల్ పోలీస్‌స్టేషన్ నుంచి తప్పించుకున్నాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు వెంటనే ప్రత్యేక గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం బీదర్ గమ్మతాండ గ్రామ పరిధిలోని ఓ రేకుల షెడ్డులో ఉన్న నిందితుడు వనావత్ అనిల్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని అరెస్టు చేసి కేసు నమోదు చేసిన పోలీసులు కోర్టులో హాజరుపరిచారు. న్యాయస్థానం రిమాండ్ విధించడంతో నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఎస్ఐ సోమేశ్వరి మాట్లాడుతూ.. కొండాపూర్ ఎస్ఐ సోమేశ్వరి మాట్లాడుతూ.. దొంగతనం కేసులో లభించిన ఫింగర్‌ప్రింట్ ఆధారంగా అనుమానితుడిని గుర్తించి విచారణ నిమిత్తం పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ క్రమంలో అతడు పోలీస్‌స్టేషన్ నుంచి పరారైనట్లు పేర్కొన్నారు.వెంటనే అప్రమత్తమైన పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టి బీదర్ గమ్మతాండ గ్రామ పరిధిలోని రేకుల షెడ్డులో వనావత్ అనిల్‌ను పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. అనంతరం అతడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం రిమాండ్‌కు పంపినట్లు వెల్లడించారు.ఫింగర్‌ప్రింట్ ఆధారంగా దొంగతనం కేసు దర్యాప్తులో కీలక పురోగతి సాధించిన పోలీసులు, స్టేషన్ నుంచి పరారైన నిందితుడిని తిరిగి పట్టుకుని రిమాండ్‌కు తరలించడంతో ఘటనకు ముగింపు పలికారు.

# ఊట్లలో వైభవంగా నిమజ్జనోత్సవం

♦ కన్నుల పండువగా శోభాయాత్ర ♦ కోలాటాలు, నృత్యాలతో సందడి



**జిన్నారం(ప్రజాజ్యోతి)** జిన్నారం మున్సిపల్ పరిధిలోని ఊట్ల గ్రామంలో గణపతి నిమజ్జనోత్సవం గురువారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలో మాజీ ఉపసర్పంచ్ ప్రతాప్‌రెడ్డి రూ.76 వేలకు లడ్డూను దక్కించుకున్నారు. అనంతరం లడ్డూను ఆయన కుమారుడు సుప్రీత్‌రెడ్డికి యువజన సంఘం సభ్యులు అందజేశారు.

**శోభాయాత్రలో జోష్..**

నిమజ్జనాన్ని పురస్కరించుకుని నిర్వహించిన శోభాయాత్ర గ్రామ పురవీధుల్లో కన్నుల పండువగా సాగింది. మహిళలు, చిన్నారులు కోలాటాలు, బతుకమ్మ పాటలతో సందడి చేయగా.. యువకులు డీజే పాటలకు నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో కౌన్సిలర్లు బత్తుల మహేష్‌యాదవ్, బి.వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ గంగు రమేష్, మాజీ సర్పంచులు ఆంజనేయులు, గోవిందరాజు, మాజీ వార్డు సభ్యులు, గ్రామస్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మేడికుంద గ్రామంలో
# డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డ్ పంపిణి



**వట్పల్లి ప్రజాజ్యోతి సెప్టెంబర్ 25** వట్పల్లి మండలం మేడికుంద గ్రామంలో శుక్రవారం రోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కొత్త డిజిటల్ రేషన్ కార్డ్స్ లబ్ధిదారులకు సర్పంచ్ చంద్రకళ చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గౌరవనీయులైన మంత్రి దామోదర్ రాజనర్సింహా గారి ఆదేశానుసారం అర్హులైన ప్రతిఒక్క పేదలకు ఆకలితో అలమటించకూడదని, సన్న బియ్యం తో పిల్లలు, పెద్దలు కడుపునిండా తినాలని ఉద్దేశంతో పంపిణి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ఆహార భద్రత కార్డ్ పైననే ప్రతీ సంక్షేమ పథకం ఆధార పడునని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు, గ్రామ కార్యదర్శి చరణ్ రాజ్, ఉపసర్పంచ్ నిర్మల నాగయ్య, వార్డ్ సభ్యులు పోచయ్య, విష్ణు, సురేష్, ప్రేమల, స్వరూప, ప్రభు, డీలర్ ఏర్పుల బేతయ్య మరియు నాయకులు బగిలి వీరప్ప, ప్రవీణ్ గౌడ్, బక్కన్న, శ్రీశైలం, పల్లె క్రిష్ణ, విట్టల్, పీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక సాధికారతకు హ్యాండ్‌మేడ్ జ్యువెలరీ శిక్షణ

**నంగునూరు, సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి):-** మహిళలను ఆర్థికంగా సాధికారత కల్పించి, స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించాలనే లక్ష్యంతో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (జుణ××) ఆధ్వర్యంలో, స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంక్ , నంగునూరులో హ్యాండ్‌మేడ్ జ్యువెలరీ తయారీపై నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాలు పోచయ్య మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఇటువంటి నైపుణ్య శిక్షణలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. హ్యాండ్‌మేడ్ జ్యువెలరీ తయారీకి మార్కెట్‌లో మంచి అవకాశాలు ఉన్నాయని, శిక్షణ ద్వారా నేర్చుకున్న నైపుణ్యాన్ని ఉపయోగించుకుని మహిళలు స్వయం ఉపాధి పొందాలని సూచించారు. అందుబాటులో ఉన్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ‾ూ౦ుఱఅశీఖ్రీ ణ=ణూ సుధీర్ మాట్లాడుతూ, మహిళలు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని ఆర్థికంగా ఎదిగి తమ కుటుంబాలకు అదనపు ఆదాయ వనరుగా నిలవాలని ఆకాంక్షించారు. శిక్షణలో చురుకుగా పాల్గొని, నేర్చుకున్న నైపుణ్యాలను భవిష్యత్తులో ఉపాధి, స్వయం ఉపాధి కోసం ఉపయోగించుకోవాలని సూచించారు. =ాజు× డైరెక్టర్ గేము నాయక్ మాట్లాడుతూ, నేటి కాలంలో నైపుణ్యాభివృద్ధి మహిళల ఆర్థిక స్వావలంబనకు ఎంతో కీలకమని అన్నారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసి, తమతోటి మహిళలకు కూడా మార్గదర్శకంగా నిలవాలని కోరారు. జుణ×× సంస్థ అధికారి శ్రీ ఎడ్మండ్ భూపతి మాట్లాడుతూ, మొత్తం 22 రోజుల పాటు నిర్వహించే శిక్షణలో థియరీతో పాటు ప్రాక్టికల్ శిక్షణ కూడా అందించనున్నట్లు తెలిపారు. శిక్షణలో హ్యాండ్‌మేడ్ జ్యువెలరీ తయారీకి సంబంధించిన వివిధ అంశాలను నేర్చుకుని, శిక్షణ అనంతరం సర్టిఫికెట్ అందజేత, స్వయం ఉపాధి లేదా చిన్న వ్యాపారంగా అభివృద్ధి చేసుకునేలా అవకాశాలను వినియోగించుకోవాలని మహిళలకు సూచించారు. శిక్షణలో ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో, ఆసక్తితో పాల్గొని పూర్తి స్థాయిలో నైపుణ్యం సాధించాలని కోరారు. ఈ సందర్భంగా నంగునూరులో హ్యాండ్‌మేడ్ జ్యువెలరీ తయారీ శిక్షణకు హాజరయ్యే మహిళా అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను నిర్వహించి 25 మంది మహిళలను ఎంపిక చేయడం జరిగింది. 22 రోజుల పాటు జరిగే ఈ శిక్షణలో నైపుణ్యాభివృద్ధితో పాటు, స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించనున్నారు. హ్యాండ్‌మేడ్ జ్యువెలరీ తయారీ ద్వారా మహిళలు తమ ఇంటి నుంచే చిన్న స్థాయి వ్యాపారాన్ని ప్రారంభించి ఆదాయాన్ని పెంపొందించుకునే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీధర్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నితీష్ కుమార్, ఊ/ఊూ ప్రతినిధులు, శిక్షణకు ఎంపికైన మహిళా అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు. నైపుణ్యం -- స్వయం ఉపాధికి బాట, మహిళా సాధికారతకు పునాది అనే లక్ష్యంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.





# గాలివానకు నేలకొరిగిన మక్కజొన్న పంట

• చేతికొచ్చిన పంట దెబ్బతినడంతో రైతుల ఆవేదన

**కొండపాక సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):-** గురువారం సాయంత్రం వీచిన బీభత్సమైన గాలిదుమారానికి చేతికొచ్చిన మక్కజొన్న పంట నేలకొరిగింది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండల పరిధిలోని బందారం, దర్గా గ్రామాల్లో ఒక్కసారిగా ఈదురుగాలులు వీయడంతో మక్కజొన్న పంటలు పెద్దఎత్తున నేలమట్టమయ్యాయి. ఇప్పటికే పంట చేతికొచ్చే దశకు చేరుకోవడంతో గాలివాన కారణంగా పంట దెబ్బతినడం రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. గురువారం సాయంత్రం కొద్దిసేపు గాలి దుమారం బీభత్సం సృష్టించడంతో పంట పొలాల్లోని మక్కజొన్న మొక్కలు పూర్తిగా నేలకొరిగాయి. పంటను కాపాడుకునేందుకు నెలల తరబడి శ్రమించినప్పటికీ, కోతకు ముందే ప్రకృతి వైపరీత్యం రూపంలో నష్టం వాటిల్లిందని రైతులు వాపోతున్నారు. కోతకు సిద్ధమైన సమయంలో పంట నేలకొరగడంతో పెట్టుబడులు చేతికందే పరిస్థితి లేదని, ప్రభుత్వం పంట నష్టాన్ని అంచనా వేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



# గాలివానకు దెబ్బతిన్న పంటల పరిశీలన

• పంట నష్టాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపారాణి

**కొండపాక: సెప్టెంబర్ 25( ప్రజా జ్యోతి):-** కొండపాక మండలంలో గురువారం కురిసిన భారీ గాలి దుమారానికి నేలకొరిగిన మొక్కజొన్న పంటతో పాటు మొగి పురుగు సోకిన వరి పంటలను జిల్లా వ్యవసాయ అధికారి జె. స్వరూపారాణి శుక్రవారం పరిశీలించారు. మండల వ్యవసాయ అధికారి శివరామకృష్ణతో కలిసి బందారం గ్రామంలో పర్యటించి పంటల పరిస్థితిని రైతులను అడిగి తెలుసుకున్నారు. గాలిదుమారానికి నేలకొరిగిన మొక్కజొన్న పంటలను పరిశీలించి, పంట నష్టం గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. అలాగే వరి పంటలో మొగి పురుగు ఉధృతి, పంటపై దాని ప్రభావాన్ని పరిశీలించి రైతులకు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులు పంటల్లో కనిపిస్తున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పంటలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వ్యవసాయ అధికారుల సూచనల మేరకు తగిన చర్యలు చేపట్టాలని స్వరూపారాణి రైతులకు సూచించారు.



## రైతులకు అందుబాటులో విత్తనాలు, ఎరువులు

బందారంలో ఫర్టిలైజర్ షాపు ప్రారంభం



**కొండపాక సెప్టెంబర్ 25( ప్రజా జ్యోతి):** -కొండపాక మండలం బందారం గ్రామంలో ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ (ఎఫ్‌పీవో) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విత్తనాలు, ఎరువుల దుకాణాన్ని జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపారాణి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా ఈ దుకాణాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రైతులు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను సకాలంలో పొందేలా ఎఫ్‌పీవోలు మరింత చురుగ్గా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గోవిందరాజు, వ్యవసాయ శాఖ అధికారులు, ఎఫ్‌పీవో ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కొండపోచమ్మ జలాశయ నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు న్యాయం చేస్తాం: కలెక్టర్ హైమావతి

**ములుగు, సెప్టెంబర్25 (ప్రజాజ్యోతి)** కొండపోచమ్మ జలాశయ నిర్మాణం కోసం సర్వస్వం త్యాగం చేసిన నిర్వాసితులకు ప్రభుత్వం తరఫున అర్హులైన అందరికీ అందించిన న్యాయం చేస్తామని జిల్లా కలెక్టర్ హైమావతి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీని క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్వాసితులతో కలిసి గ్రామంలో పర్యటించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆర్ అండ్ ఆర్ కాలనీలో సమస్యలు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్నాయని నిర్వాసితులకు సంబంధించిన పరిహారం పురాణావాసం అరండార్ ప్యాకేజీలు ఇళ్లస్థలాలు ఇతర పెండింగ్ అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రతిపాదనలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు కాగానే అర్హులైన వారికి నిబంధనల ప్రకారం న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమస్యల పరిష్కారానికి ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పెండింగ్ అంశాలను పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములు త్యాగం చేసిన నిర్వాసితులకు ప్రభుత్వం అందించాల్సిన పరిహారాన్ని అందేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని, ములుగు మండల పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో చెరువు పక్కన నిర్మాణం చేపడుతున్నారని, నిర్మాణాలు చేపట్టకుండా ముందుగానే అధికారులు ఎఫ్టిఎల్ బౌండరీలు ఫిక్స్ చేయాలని, అలాగే చెరువుకు దగ్గరలో ఉన్న భూమిలో ప్లాట్లు ఏర్పాటు చేయద్దని తహసిల్దార్ రవీందర్ రెడ్డిని ఆదేశించారు. కాలనీ నిర్వాసితుల పునరావాసం కోసం చేసిన భూసేకరణ ఎవరికి కేటాయించకుండా నిర్మాణం చేపట్టని భూములను వెంటనే ఆధీనంలోకి తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. స్థలాలు ఆక్రమణకు గురికాకుండా, అట్టి భూములలో పంటలు వేయకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ, సిద్ధిపేట ఆర్డీవో సదానందం, మామిడాల సర్పంచ్. ఎడ్ల పోచయ్య, ఆయా మండలాల తహసిల్దారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.





# విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

**కొండపాక సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):** - కుకునూరుపల్లి మండలం చిన్నకిష్టాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని బంధం చెరువు వెంచర్ వెనుక భాగంలో విద్యుత్ షాక్‌కు గురై గొట్టం గోపాల్‌రెడ్డికి చెందిన ఆవు మృతి చెందింది. ఆవు విలువ సుమారు రూ.80 వేల వరకు ఉంటుందని బాధితుడు తెలిపారు. ఆవు విద్యుత్ షాక్‌తో మృతి చెందిన విషయాన్ని విద్యుత్ అధికారులకు సమాచారం అందించగా, వారు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి పంచనామా నిర్వహించారు. అనంతరం వెటర్నరీ అధికారులకు సమాచారం అందించగా, వారు కూడా సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఆవు మృతితో గోపాల్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు నష్టపరిహారం అందించాలని కోరారు.



## కుకునూరుపల్లిలో పోషణ అభియాన్ కార్యక్రమం



**కొండపాక సెప్టెంబర్, 25(ప్రజాజ్యోతి):-** కుకునూరుపల్లి మండలంలో పోషణ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు



**సిద్దిపేట, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):** బాలికను కిడ్నాప్ చేసి పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న కొమ్ముగళ్ల బాలకృష్ణ (35)కు సిద్దిపేట న్యాయస్థానం 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు 1,05,000 రూపాయల జరిమానా విధించింది. నిందితుడిని దోషిగా నిర్ధారిస్తూ న్యాయమూర్తి వై. జయప్రసాద్ తీర్పు వెలువరించారు. సిద్దిపేట వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 2018 జనవరి 27న బాలిక కిడ్నాప్‌కు సంబంధించి కేసు నమోదైంది. అప్పటి ఇన్‌స్పెక్టర్, దర్యాప్తు అధికారి నందీశ్వర్ రెడ్డి కేసును దర్యాప్తు చేసి పూర్తి వివరాలను సేకరించారు. సాక్ష్యాధారాలను క్రోడీకరించి నిందితుడిపై పటిష్టమైన ఛార్జిషీట్‌ను కోర్టులో దాఖలు చేశారు. కేసు విచారణ సమయంలో ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాదుల ఆత్మారాములు వాదనలు వినిపించారు. పోలీసు శాఖ తరఫున ఇన్‌స్పెక్టర్ పి. మహేందర్ రెడ్డి, సాక్ష్యాల నమోదు ప్రక్రియలో ఇన్‌స్పెక్టర్ వాసుదేవరావు, లైజనింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, సీడీఓ బాపురెడ్డి, భరోసా ఇన్‌చార్జ్ ఇన్‌స్పెక్టర్ బి. దుర్గ, భరోసా లీగల్ అధికారి సౌమ్యతో పాటు భరోసా సిబ్బంది సమన్వయంతో కేసు విచారణకు సహకరించారు. కేసులో పోలీసులు సమర్పించిన సాక్ష్యాలు, సాక్షుల వాంగ్మూలాలు, ఇతర ఆధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడిని దోషిగా నిర్ధారించింది. 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు 1,05,000 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చింది. కేసులో నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతంగా విధులు నిర్వహించిన పోలీసు అధికారులు, సిబ్బందిని సిద్దిపేట సీపీ రష్మీ పెరుమాళ్ అభినందించారు. బాలికలు, మహిళల భద్రతకు పోలీసు శాఖ ప్రాధాన్యత ఇస్తుందని, నేరాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# దేశభక్తిని రగిలించిన వందేమాతరం

• ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి



**సిద్దిపేట, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):** స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ప్రజల్లో దేశభక్తిని రగిలించి, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాట స్ఫూర్తిని నింపిన వందేమాతరం ఒక వజ్రాయుధంలా పనిచేసిందని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వ్యక్తిగత ప్రయోజనాలను పక్కనపెట్టి దేశం కోసం త్యాగం చేయాలనే స్ఫూర్తిని వందేమాతరం ప్రజల్లో కలిగించిందన్నారు. విద్యా భారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్, న్యూఢిల్లీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'నమామి భారతం' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సిద్దిపేట డిగ్రీ కాలేజ్ గ్రౌండ్‌లో ట్రస్మా ఆధ్వర్యంలో వందేమాతరం పూర్తి గేయాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పట్టణంలోని వివిధ ప్రైవేట్ పాఠశాలలకు చెందిన సుమారు 4,000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఉదయం 11 గంటలకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఏకకంఠంతో వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. స్వాతంత్ర్య పోరాటంలో వందేమాతరం నినాదం ప్రజల్లో ఐక్యతను, దేశభక్తిని పెంపొందించిందన్నారు. నేటి తరం విద్యార్థులకు కూడా దేశ చరిత్ర, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. వందేమాతరం గేయం వెనుక ఉన్న దేశభక్తి, త్యాగం, ఐక్యత సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని కోరారు. ట్రస్మా పట్టణ అధ్యక్షుడు మోతుకు నరేష్ కుమార్ మాట్లాడుతూ.. దేశం కోసం సర్వస్వం అర్పించిన మహనీయుల స్ఫూర్తిని నేటి తరానికి అందించడమే నమామి భారతం కార్యక్రమం ఉద్దేశమన్నారు. వేలాది మంది విద్యార్థులు ఒకే వేదికపై వందేమాతరం ఆలపించడం ద్వారా దేశభక్తి భావనను చాటిచెప్పారన్నారు. కార్యక్రమానికి సిద్దిపేట అర్బన్ మండల విద్యాశాఖ అధికారి రాజా ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా, స్కూల్ గేమ్ ఫెడరేషన్ జిల్లా సెక్రటరీ భాస్కర్ రెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ట్రస్మా జిల్లా గౌరవ అధ్యక్షుడు రవీందర్, పట్టణ అధ్యక్షుడు మోతుకు నరేష్ కుమార్, సెక్రటరీ విద్యాసాగర్, ట్రెజరర్ నాగరాజు, యూనియన్ సభ్యులు, పీఈటీలు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.






# గంగమ్మ ఒడికి చేరిన గణనాథుడు

• ఆటపాటలతో అలరించిన చిన్నారులు • జై భవాని ఆధ్వర్యంలో గణనాథుని శోభాయాత్ర

• ప్రత్యేక పూజలు నిర్వహించిన కత్తి కార్తీకగౌడ్, ఎస్సై కీర్తి రాజు

**దుబ్బాక ప్రతినిధి, సెప్టెంబర్ 24( ప్రజా జ్యోతి)** అంగరంగ వైభవంగా గణనాథుడు తన తల్లి గంగమ్మ ఒడి లోకి చేరాడు. నవరాత్రి పూజలు అందుకున్న గణనాథులు గురువారం సాయంకాలం చిన్నారుల నృత్య ప్రదర్శనతో ఆటపాటలతో గణనాథుని పురవీధులకుండా ఊరేగించి తన తల్లి గంగమ్మ గుడిలో నిమజ్జనం చేశారు. దుబ్బాక పట్టణంలోని జై భవాని యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని వద్ద బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్, దుబ్బాక ఎస్సై కీర్తి రాజు శోభాయాత్రలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గణనాధుని ఆశీస్సులతో దుబ్బాక పట్టణ ప్రాంత ప్రజలంతా సుఖసంతోషాలతో సిరిసంపదలతో తులతూగాలని స్వామివారిని కోరుకున్నారు. అంతేకాకుండా శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా చూసుకోవాలని యూత్ సభ్యులకు తెలిపారు. అనంతరం గురువారం ప్రారంభమైన శోభాయాత్ర శుక్రవారం తెల్లవారుజామున దుబ్బాక పట్టణంలోని పెద్ద చెరువులో నిమజ్జనం చేయగా భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడం జరిగింది. చిన్నారులు ఏర్పాటు చేసిన గల్లి గణేష్ నిమర్జనం అందరినీ ఆకట్టుకుంది. ఈ నిమజ్జన కార్యక్రమంలో జై భవాని యూత్ సభ్యులు పాల్గొన్నారు.











## అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తాం

కౌన్సిలర్ హబీబున్నిసా అయ్యూబ్





**పరిగి, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్ హబీబున్నిసా అయ్యూబ్ ఆధ్వర్యంలో శుక్రవారం వార్డులో పెన్షన్ దరఖాస్తుల వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారుల దరఖాస్తులను పరిశీలించి, అవసరమైన వివరాలను ధృవీకరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ హబీబున్నిసా అయ్యూబ్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తూ, సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిజమైన అర్హులకు అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఆమె అన్నారు. ప్రజల సంక్షేమమే తమ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో వడ్డే అంజి, శివాజీ, సైదుల్, ముజామిల్, వార్డు కార్యాలయ సిబ్బంది, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దీన్‌దయాళ్ ఆశయాలు ఆదర్శనీయం

- మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి
- బిజెపి ఆధ్వర్యంలో దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు



**చేవెళ్ల, సెప్టెంబరు 25 (ప్రజాజ్యోతి) :** పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చూపిన మార్గం, ఆయన ప్రతిపాదించిన అంత్యోదయ సిద్ధాంతం నేటి తరానికి ఆదర్శనీయమని చేవెళ్ల మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్‌రెడ్డి అన్నారు. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకుని చేవెళ్లలో బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత్‌రెడ్డి దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలోని చివరి వ్యక్తి అభ్యున్నతే లక్ష్యంగా దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చేసిన ఆలోచనలు దేశ నిర్మాణానికి మార్గదర్శకంగా నిలిచాయన్నారు. దేశం కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకోవడంతో పాటు, ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. అంత్యోదయ స్ఫూర్తితో ప్రతి ఒక్కరి అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఇంద్రసేనరెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి చేగురి ప్రవీణ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పిసరి శ్రీకాంత్‌రెడ్డి, పాగా వెంకటేష్, అభిషేక్‌రెడ్డి, తెలుగు శ్రీనివాస్, పురుషోత్తంరెడ్డి, రవీందర్, చాకలి శ్రీనివాస్, గణేష్, చంద్రశేఖర్‌రెడ్డి, దామోదర్, జై సింహారెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, శ్రీశైలం, అభి తదితరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోల్డ్ అప్రైజర్ల ఛార్జీలు పునరుద్ధరించాలి

- ఎస్బీఐ నాచారం గోల్డ్ అప్రైజర్స్ అసోసియేషన్ డిమాండ్
- నాచారం ఆర్బీఓ మేనేజర్‌కు వినతిపత్రం






**కీసర/సెప్టెంబర్/25 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ఎస్బీఐ అప్రైజర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీరామదాసు గోవర్ధన్ చారి ఉపాధ్యక్షులు శ్రీరామదాసు వెంకటాచారి ప్రధాన కార్యదర్శి కొండోజు విజయ్ చారి కోశాధికారి ప్రవీణ్ చారిల ఆదేశానుసారం గోల్డ్ లోన్ల ప్రక్రియలో కీలక పాత్ర పోషిస్తున్న గోల్డ్ అప్రైజర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎస్బీఐ గోల్డ్ అప్రైజర్ అసోసియేషన్ తరపున నాచారం ఎస్బీఐ గోల్డ్ అప్రైజర్ అధ్యక్షుడు కీసరి ప్రవీణ్ చారి ఆధ్వర్యంలో నాచారం ఆర్బీఓ మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు. ముఖ్యంగా అప్రైజర్లకు చెల్లించే ప్రాసెసింగ్ ఫీజును గతంలో నిర్ణయించిన స్థాయికి పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. అప్రైజర్లకు ప్రస్తుతం చెల్లిస్తున్న ప్రాసెసింగ్ ఫీజు చాలా తక్కువగా ఉందని అసోసియేషన్ పేర్కొంది. ఛార్జీల పెంపు కోసం గత కొన్నేళ్లుగా విజ్ఞప్తులు చేస్తూ వస్తున్నామని, ఈ నేపథ్యంలో ఏప్రిల్ 1, 2026న జారీ చేసిన సర్క్యులర్ ద్వారా ఛార్జీలు పెంచినందుకు బ్యాంకు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపింది. అయితే అనంతరం గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల్లో ఛార్జీలను సగానికి తగ్గించడంతో పాటు, సెప్టెంబర్ 17న జారీ చేసిన సర్క్యులర్ ద్వారా అర్బన్, మెట్రో శాఖల ఛార్జీలను కూడా సగానికి తగ్గించడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రస్తుతం నిర్ణయించిన ఛార్జీలు సుమారు పదేళ్ల క్రితం ఉన్న కనీస ఛార్జీల కంటే కూడా తక్కువగా ఉన్నాయని, రోజువారీ నిర్వహణ ఖర్చులకు కూడా సరిపోవడం లేదని అప్రైజర్లు తెలిపారు. అందువల్ల ఏప్రిల్ 1, 2026న నిర్ణయించిన ఛార్జీలను తిరిగి అమలు చేయాలని కోరారు.

**అప్రైజర్ల ఇతర డిమాండ్లు :**

లోన్ మంజూరైన వెంటనే ఫీజు జమ చేయాలి:

గోల్డ్ లోన్ మంజూరైన వెంటనే అప్రైజర్‌కు రావాల్సిన ప్రాసెసింగ్ ఫీజు ఆటోమేటిక్‌గా వారి ఖాతాలో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. **ప్రత్యేక క్యాబిన్ ఏర్పాటు చేయాలి :** బంగారు ఆభరణాల మదింపు సమయంలో కస్టమర్‌తో పాటు అప్రైజర్ భద్రత, గోప్యతకు ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉన్నందున ప్రతి శాఖలో అప్రైజర్ కోసం ప్రత్యేక క్యాబిన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. **అప్రైజర్ నియామకాల్లో అనుభవానికి ప్రాధాన్యం :** శాఖల్లో అప్రైజర్ ఖాళీలు ఏర్పడినప్పుడు అసోసియేషన్‌కు సమాచారం అందిస్తే, అనుభవం మరియు విశ్వసనీయత కలిగిన వ్యక్తులను సూచిస్తామని తెలిపారు. సరైన అనుభవం లేకుండా కేవలం ఒక రోజు శిక్షణ తీసుకుని నకిలీ ధ్రువపత్రాలతో వచ్చే వ్యక్తులను నియమించడం వల్ల బ్యాంకుకు నష్టం కలిగే అవకాశం ఉందని హెచ్చరించారు.

**అప్రైజర్లతో సమావేశం ఏర్పాటు చేయాలి :** RBO పరిధిలోని అప్రైజర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి గోల్డ్ లోన్ వ్యాపార అభివృద్ధి, కొత్త గోల్డ్ లోన్ పథకాలు, అలాగే అప్రైజర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించాలని కోరారు.

తమ సమస్యలను సానుభూతితో పరిశీలించి పరిష్కరిస్తే, బ్యాంకుపై నమ్మకంతో గోల్డ్ లోన్లను మరింత సమర్థవంతంగా ప్రాసెస్ చేస్తూ బ్యాంకు వ్యాపార అభివృద్ధికి సహకరిస్తామని నాచారం ఎస్బీఐ అప్రైజర్ యూనియన్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాచారం ఎస్బీఐ ఆర్బీఓ అధ్యక్షుడు కీసరి ప్రవీణ్ చారి ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ చారి ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చారి కోశాధికారి బాలకృష్ణ చారి కార్యదర్శి విష్ణుచారి సజ్జనాచారి సందీప్ చారి సాయి వికాస్ చారి లక్ష్మణా చారి వెంకటేశ్వర్లు చారి ప్రేమ్ కుమార్ చారి రాజేష్ చారి భిక్షమయ్య చారి తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి పనులపై తప్పుడు ప్రచారం మానుకోవాలి





చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్

**పరిగి, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తాము కట్టుబడి ఉన్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ తెలిపారు. పట్టణంలోని పలు వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, 16వ వార్డులో చేపట్టిన సీసీ డ్రైన్ నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం లేదని స్పష్టం చేశారు. పనులు జరుగుతున్నప్పటికీ కొందరు బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నారని ఆమె విమర్శించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పట్టణ అభివృద్ధి నిర్లక్ష్యానికి గురైందని, ప్రస్తుతం ఆ పరిస్థితులను సరిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. డ్రైన్‌పై స్లాబ్‌ల ఏర్పాటు కోసం అవసరమైన రాళ్లు నిన్న రాత్రే తీసుకొచ్చినప్పటికీ, ఆ విషయాన్ని తెలుసుకొని కూడా విమర్శలు చేయడం సమంజసం కాదన్నారు.

గంజి రోడ్డులో గతంలో వర్షాకాలంలో మురుగునీరు రోడ్లపైనే ప్రవహించే పరిస్థితి ఉండేదని, చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన వెంటనే ఆ సమస్యను ఎమ్మెల్యే డా.టి.రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి పనులు ప్రారంభించిన విషయాన్ని పట్టణ ప్రజలంతా గమనించారని తెలిపారు.

పట్టణంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు స్పష్టంగా చూస్తున్నారని, అనవసర విమర్శల కంటే అభివృద్ధికి సహకరించడం మంచిదని సూచించారు. గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గుర్తుంచుకుని ప్రతిపక్ష నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మూలవత్ హనుమంతు, కో-ఆప్షన్ సభ్యులు ఆంజనేయులు, బాలరాజు, చంద్రయ్య, జగన్ సేట్, చిన్న నర్సింలు, రామకృష్ణారెడ్డి, రాజేందర్, లక్నాపూర్ సర్పంచ్ సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి





**పరిగి, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):** పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా పరిగి మండల పరిధిలోని రూఫ్ ఖాన్‌పేట్ గేట్ వద్ద శుక్రవారం ఉదయం బీజేపీ నాయకులు ఘనంగా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

కార్యక్రమంలో పాల్గొన్న పరిగి మండల రూరల్ అధ్యక్షురాలు అనసూయ శ్యాంసుందర్ మాట్లాడుతూ, పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన ఏకాత్మ మానవతావాదం, అంత్యోదయ సిద్ధాంతాలు సమాజంలోని చివరి వ్యక్తి అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకున్నవని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.

దీనదయాళ్ ఉపాధ్యాయ దేశసేవకు అంకితభావంతో పనిచేసిన మహనీయుడని, నిరాడంబర జీవన విధానంతో పాటు సామాజిక, రాజకీయ రంగాల్లో విశిష్ట సేవలు అందించారని అన్నారు. పత్రికా రంగంలోనూ ఆయన విశేష కృషి చేశారని, ఆయన ఆలోచనలు నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి అసెంబ్లీ కన్వీనర్ ఉగ్ర నరసింహ, జిల్లా కార్యవర్గ సభ్యుడు రాంరెడ్డి, భీమయ్య, శ్రీనివాస్, రాము, యాదయ్య, రఘు తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వాలు అండగా నిలవాలి

కొప్పుల మహేష్ రెడ్డి

- టీయూడబ్ల్యూజే
- హెచ్ 143 జిల్లా మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ





**పరిగి, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):** ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా జర్నలిస్టులు పనిచేస్తూ ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తారని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు.

వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఈ నెల 27న నిర్వహించనున్న తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే - హెచ్ 143) జిల్లా మహాసభలకు సంబంధించిన గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, ప్రభుత్వానికి ప్రజల మధ్య అనుసంధాన కర్తలుగా కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వారు నిరంతరం సేవలందిస్తున్నారని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, భద్రత కోసం ప్రభుత్వాలు మరింత అండగా నిలవాల్సిన అవసరం ఉందని సూచించారు. జిల్లా మహాసభలు జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి వేదికగా నిలుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్ కుమార్, కౌన్సిలర్ మీర్ తాహెర్ అలీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, పరిగి డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, జిల్లా కన్వీనర్ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు రాము, యూనియన్ నాయకులు బాబయ్య, సతీష్, ముక్తార్, రాఘవేందర్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు నమోదు ప్రక్రియలో అందరు భాగస్వాములవ్వాలి

- బిఎల్‌వోల పనితీరుపై ఆరా - గౌతాపూర్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల కమిషనర్
- రాష్ట్రవ్యాప్తంగా 60 శాతం ఓటర్లకు నోటీసులు ఇచ్చాం - రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి





**తాండూరు సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి :** ప్రస్తుతం కొనసాగుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అందరు కూడా భాగస్వాములు కావలసిన అవసరం ఉందని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈవో) సుదర్శన్ రెడ్డి స్థానిక ప్రజలకు సూచించారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలోని పలు పోలింగ్ కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా పోలింగ్ కేంద్రాల్లో బూత్ స్థాయి అధికారుల పనితీరును ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

తాండూర్ పట్టణంలోని పాత మున్సిపాలిటీ, ఎంపీటీ హాల్, తాండూరు మండలం గౌతాపూర్‌లోని పోలింగ్ కేంద్రాలను సీఈవో సందర్శించారు. ఆయా కేంద్రాల్లో బీఎల్‌వోలు నిర్వహిస్తున్న ఓటరు నమోదు, నోటీసుల పంపిణీ, ధ్రువీకరణ పత్రాల స్వీకరణ తదితర ప్రక్రియలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సిఇఓ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఓటర్లకు సంబంధించి సుమారు 60 శాతం మేరకు నోటీసులు అందజేసినట్లు తెలిపారు. వికారాబాద్ జిల్లాలో మాత్రం 72 శాతం నోటీసుల పంపిణీ పూర్తయినట్లు వెల్లడించారు.

నోటీసులు అందుకున్న ఓటర్లు అందులో పేర్కొన్న వివరాల ప్రకారం అవసరమైన ధ్రువీకరణ పత్రాల నకలును సమర్పించాలని సూచించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్క పౌరుడు ఓటరుగా నమోదు చేసుకునే అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఓటరుగా నమోదు చేసుకోవడానికి వ్యక్తిగతంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం కూడా ఉందని సీఈవో వివరించారు. అలాగే ఆయా ప్రాంతాల్లోని బీఎల్‌వోల సహకారంతో కూడా ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చని తెలిపారు.

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే ఓటర్లకు అందించిన నోటీసులపై క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు ఎదురవుతున్నాయి స్థానిక బీఎల్‌వోలు విధులను ఎలా నిర్వహిస్తున్నారు. అనేదానిపై ఆరా తీశారు. ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అనే అంశాలను తెలుసుకునేందుకే ఈ పరిశీలన చేపట్టినట్లు సుదర్శన్ రెడ్డి తెలిపారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన సందర్భంగా అధికారులు, బీఎల్‌వోల నుంచి ప్రక్రియకు సంబంధించిన వివరాలను సీఈవో అడిగి తెలుసుకున్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నమోదు ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు.

తాండూర్ ఆర్‌డిఓ కార్యాలయంలో తాండూరు సబ్ డివిజన్ పరిధిలోని తహసీల్దార్‌లు, ఎంపిడిఓలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పలు సూచనలు చేశారు. మండలం వారీగా ఇప్పటి వరకు ఎన్ని నోటీసులు జారీ చేశారు, ఇంకా ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయనే వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, అదనపు కలెక్టర్ వెంకటాచారి, తాండూరు ఆర్డీఓ అనిత, తహసీల్దార్ తారా సింగ్, డీఎస్పీ నర్సింగ్ యాదయ్య,తదితర అధికారులు పాల్గొన్నారు.





## కరుణ అజయ్ ప్రసాద్‌కు ఘనంగా సన్మానం

శుభాకాంక్షలు తెలిపిన ముస్లిం సోదరులు



**బషీరాబాద్, సెప్టెంబర్ 25, ప్రజా జ్యోతి :** నూతనంగా సొసైటీ చైర్మన్‌గా ఎన్నికైన కరుణ అజయ్ ప్రసాద్‌ను బషీరాబాద్ ఉపసర్పంచ్ రజాక్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు శుక్రవారం ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా కరుణ అజయ్ ప్రసాద్‌కు శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. సొసైటీ చైర్మన్‌గా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, నూతన బాధ్యతల్లో విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫయాజ్ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ఓల్డ్ బోయిన్‌పల్లిలో నిమజ్జనానికి బయలుదేరిన బొజ్జ గణపయ్య



**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి ఆర్.ఆర్. నగర్‌లో జై శ్రీ గణేశా యూత్ అసోసియేషన్ గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. నవరాత్రుల పాటు ప్రత్యేక పూజలు అందుకున్న బొజ్జ గణపయ్యను శుక్రవారం నిమజ్జనానికి తరలించారు. గణనాథుడి శోభాయాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, గణపతి నామస్మరణతో సందడి చేశారు. డప్పులు, నృత్యాలతో ఉత్సాహంగా సాగిన శోభాయాత్రలో మహిళలు, యువత, చిన్నారులు పాల్గొన్నారు. అనంతరం భక్తిశ్రద్ధలతో గణనాథుడికి నిమజ్జనం నిర్వహించారు.

## డైసన్ వి-16 పిస్టన్ యానిమల్ వాక్యూమ్ క్లీనర్ విడుదల



**హైదరాబాద్, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి) :** డైసన్ సంస్థ కొత్త వి-16 పిస్టన్ యానిమల్ కార్డ్‌లెస్ వాక్యూమ్ క్లీనర్ను భారత్‌లో విడుదల చేసినట్లు డైసన్ ఫ్లోర్‌కేర్ ఇంజినీరింగ్ విభాగం హెడ్ అసఫ్ ఓయ్ శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ రూ.79,900 ధర కలిగిన ఈ మోడల్‌లో ఆల్ ఫ్లోర్ కోన్స్ సెన్స్ క్లీనర్ హెడ్, యాంటీ-ట్యాంగిల్ టెక్నాలజీ, క్లీన్‌కాంపాక్టర్ డస్ట్‌బిన్ ఉన్నాయన్నారు. కొత్త హైపర్‌డైమియం 900డబ్ల్యూ మోటార్ 315ఏడబ్ల్యూ వరకు సక్షన్ పవర్‌ను అందిస్తుందని తెలిపారు. డ్యూయల్ కోనికల్ బ్రష్ బార్, సెన్సర్లు, స్మార్ట్ బ్రష్ టెక్నాలజీతో ఫ్లోర్ రకాన్ని గుర్తించి క్లీనింగ్ పవర్‌ను ఆటోమేటిక్‌గా సర్దుబాటు చేస్తుందని తెలిపారు. మైడైసన్ యాప్ కనెక్టివిటీ, క్రెవిస్ టూల్, హెయిర్ స్క్రూ టూల్ 2.0 కూడా ఇందులో ఉన్నాయని తెలిపారు. డైసన్.ఇన్ వెబ్‌సైట్‌తో పాటు దేశ వ్యాప్తంగా ఉన్న డైసన్ స్టోర్లలో ఇది అందుబాటులో ఉంటుందని తెలిపారు.

## చలో యాదగిరిగుట్ట తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తొమ్మిదవ వార్షికోత్సవం

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ గరిక సుధాకర్



**ఉప్పల్, సెప్టెంబర్ 25, ప్రజా జ్యోతి :** ఉద్యమకారుల ఫోరం 9వ వార్షికోత్సవాన్ని లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం సన్నిధిలో నిర్వహించుటకు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్. చీమ. శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు యాదగిరిగుట్ట లోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్‌లో జరగబోయే సమావేశానికి రాష్ట్రంలోని నలుమూలల నుండి 33 జిల్లాల ఉద్యమకా రులు, ఉద్యమ కారినీలు తరలి వచ్చి ఉద్యమకారుల ఫోరమ్ సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ గరిక సుధాకర్ కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 9 సంవత్సరాల క్రితం ప్రారంభించిన ఉద్యమ కారులను ఫోరం ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి ఉద్యమ కారులను ఏకం చేసి ఉద్యమ స్ఫూర్తిని చాచిన ఉద్యమకారుల ఫోరమ్ అలుపు ఎరగని పోరాటం చేసి వేలాది మంది ఉద్యమ కారులకు అండగా నిలిచినది ఈ సమావేశం ( ఆదివారం) ఈనెల 27వ తేదీన ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తారని గరిక సుధాకర్ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కీర్తి శ్రీనివాస్ , దొమ్మటి కిరణ్ కుమార్ రావు శ్రీనివాస్, శివ కుమార్,ఎరువా అశోక్, బండ వినేష్, రాజేశ్వర్ రావు, శ్రీకాంత్, మహి, తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా విచారణ నిందితునికి జీవితాంతం కఠిన కారాగార శిక్ష

### ఏసిపి గజ్జి కృష్ణను అభినందించిన డిసిపి రామ్ రెడ్డి

సుల్తానాబాద్, సెప్టెంబర్ 25( ప్రజా జ్యోతి): సభ్య సమాజం తలదించుకునేలా ఆరేళ్ల బాలికను కిడ్నాప్ చేసి అత్యాచారం చేసి హత్య చేసిన కేసులో



నిందితుడికి పెద్దపల్లి ఫాస్ట్‌ట్రాక్ ప్రత్యేక కోర్టు జీవితాంతం కఠిన కారాగార శిక్ష విధించింది. బీహార్‌కు చెందిన వినోద్ మాజి (28)కి న్యాయమూర్తి కె. స్వప్నరాణి ఈ తీర్పు వెలువరించారు. నిందితుడికి రూ.28 వేల జరిమానా విధించడంతోపాటు మృతిచెందిన బాలిక తల్లిదండ్రులకు రూ.3 లక్షల పరిహారం అందించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థను ఆదేశించారు.

**రైస్‌మిల్లులో దారుణం:**

పోలీసుల వివరాల ప్రకారం.. ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన బాలిక తల్లిదండ్రులు ఉపాధి కోసం 2024 జూన్ 2న సుల్తానాబాద్ మండలం కాట్నపల్లిలోని మమతా రైస్‌మిల్లుకు వచ్చారు. మిల్లు యాజమాన్యం కేటాయించిన గదిలో ఉంటూ కూలి పనులు చేసేవారు. జూన్ 13 రాత్రి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో కుటుంబ సభ్యులు గది ముందు వరండాలో నిద్రించారు. ఆ సమయంలో నిందితుడు వినోద్ మాజి ఆరేళ్ల బాలికను నిద్రిస్తున్న సమయంలో ఎత్తుకెళ్లి రైస్‌మిల్లు వెనుక వైపు తీసుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. అక్కడ బాలికపై అత్యాచారం చేసి అనంతరం గొంతు నులిమి హత్య చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

**సీసీ కెమెరాలు.. సాంకేతిక ఆధారాలతో ఛేదన:**

బాలిక కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు, ఇతర కూలీలు రాత్రంతా చుట్టుపక్కల గాలించారు. మరుసటి రోజు జూన్ 14న రైస్‌మిల్లు వెనుక బాలిక మృతదేహం లభ్యమైంది. తల్లిదండ్రుల ఫిర్యాదుతో అప్పటి సుల్తానాబాద్ ఎస్ హెచ్ ఓ ఎస్ఐ సీహెచ్. శ్రవణ్‌కుమార్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి కేసు నమోదు చేశారు. దర్యాప్తు బాధ్యతలను ఏసీపీ గజ్జి కృష్ణ చేపట్టారు. ఏసీపీ గజ్జి కృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు సీసీటీవీ ఫుటేజీ, సాంకేతిక ఆధారాలు, భౌతిక సాక్ష్యాలను సేకరించారు. అనుమానితులను విచారించి, సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేసి నిందితుడిని గుర్తించారు. నేరం జరిగిన మరుసటి రోజే జూన్ 14 రాత్రి సుమారు 9.50 గంటలకు సుల్తానాబాద్ బస్టాండ్ నుంచి బీహార్‌కు పారిపోతుండగా వినోద్ మాజిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నేర సమయంలో అతడు ధరించిన ప్యాంటును కూడా స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

**30 రోజుల్లో చార్జిషీట్:**

కేసు దర్యాప్తును వేగంగా పూర్తి చేసిన ఏసీపీ గజ్జి కృష్ణ కేవలం 30 రోజుల్లోనే కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. విచారణ సందర్భంగా




ప్రాసిక్యూషన్ సమర్పించిన సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడిపై నేరం రుజువైనట్లు నిర్ధారించింది. దీంతో జీవితాంతం కఠిన కారాగార శిక్షతోపాటు రూ.28 వేల జరిమానా విధించింది.

**ఏసీపీ గజ్జి కృష్ణకు ప్రత్యేక అభినందనలు:**

కేసులో పకడ్బందీగా దర్యాప్తు నిర్వహించి, కీలకమైన భౌతిక, సాంకేతిక ఆధారాలను సేకరించి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన ఏసీపీ గజ్జి కృష్ణను న్యాయమూర్తి ప్రత్యేకంగా అభినందించారు. కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకెన రవీందర్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి సమర్థవంతంగా వాదనలు వినిపించారు.

**పోలీసు అధికారులకు సీపీ ప్రశంసలు:**

పెద్దపల్లి డీసీపీ భూక్య రామ్‌రెడ్డి పర్యవేక్షణలో, ఏసీపీ గజ్జి కృష్ణ ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు, కోర్టు విచారణలో పోలీసులు సమన్వయంతో పనిచేశారు. సీఐ పొన్నమనేని రంజిత్‌రావు, సుల్తానాబాద్ ఎస్ఐ పి. చంద్రకుమార్, కోర్టు కానిస్టేబుల్, లైజన్ అధికారులు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది కేసు విచారణలో సహకరించారు. వారి సేవలను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు. చిన్నారులపై లైంగిక దాడులు, హత్యలకు పాల్పడే వారికి చట్టపరమైన పరిణామాలు తప్పవనే విషయాన్ని ఈ తీర్పు మరోసారి స్పష్టం చేసిందని పోలీసులు పేర్కొన్నారు.

## కాంగ్రెస్ కార్యాలయ పనులను పరిశీలించిన మంత్రి

ఎండపల్లి, సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి: మండలంలోని రాజారాంపల్లిలో నిర్మిస్తున్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయ పనులను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు.



కార్యాలయంలో ఆఫీస్ రూమ్, వెయిటింగ్ హాల్ నిర్మాణానికి మంత్రి భూమిపూజ చేశారు. దసరాలోపు పనులు పూర్తి చేసి కార్యకర్తలకు కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ కార్యవర్గ సభ్యుడు తాటిపర్తి శైలేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు మద్దుల గోపాల్‌రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ నేతలు రూప్ల నాయక్, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ పనులను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలి

### గ్రామ పంచాయతీ భవనం, అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

భీమారం, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి): భీమారం మండలంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శుక్రవారం ఆకస్మికంగా పర్యటించి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. రాజలింగంపేట గ్రామంలో నిర్మాణంలో ఉన్న





గ్రామ పంచాయతీ భవనాన్ని పరిశీలించి పనుల పురోగతి, నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశిత ప్రమాణాల ప్రకారం పనులు చేపట్టి, వేగవంతంగా పూర్తి చేసి నిర్ణీత గడువులోగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం భీమారం గ్రామంలో నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి పనుల పురోగతి, నాణ్యత, మౌలిక వసతులపై వివరాలు తెలుసుకున్నారు. చిన్నారులకు సురక్షితమైన, అనుకూలమైన వాతావరణం కల్పించేలా నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ ఎలాంటి జాప్యం లేకుండా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసీల్దార్ వసంత, ఇంజనీర్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడిని దర్శించుకున్న మంత్రి అడ్లూరి

ఎండపల్లి, సెప్టెంబరు 25, ప్రజా జ్యోతి: మండలంలోని రాజారాంపల్లి గ్రామంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి



లక్ష్మణ్‌కుమార్ శుక్రవారం పర్యటించారు. గ్రామంలోని ఆదర్శనగర్‌లో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని మంత్రి సందర్శించి గణనాథుడిని దర్శించుకున్నారు.మంత్రి రాకతో మండపం వద్ద ఉత్సాహపూరిత వాతావరణం నెలకొంది. ఆదర్శ యూత్ సభ్యులు మంత్రికి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నిర్వాహకులను మంత్రి అభినందించారు. ఆయన వెంట స్థానిక సర్పంచ్ సంఘ రమేష్,ఉప సర్పంచ్ మెరుగు జానీ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చంద్రారెడ్డి,నాయకులు, ఆదర్శ యూత్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రతిభ పురస్కారాలకు మంత్రి అడ్లూరికి ఆహ్వానం

బుగ్గారం సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి): ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో ఈ నెల 27న



ఉత్తమ ఉపాధ్యాయుల ప్రతిభ పురస్కారాల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నారు. జిల్లాలోని వివిధ ప్రైవేటు పాఠశాలల్లో విద్యాబోధన చేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులను ఈ సందర్భంగా సత్కరించనున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను ట్రస్మా జగిత్యాల జిల్లా ప్రతినిధులు ఆహ్వానించారు. కార్యక్రమానికి హాజరై ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించాలని కోరారు. మంత్రి అడ్లూరిని ఆహ్వానించిన వారిలో ట్రస్మా జగిత్యాల జిల్లా అధ్యక్షుడు బోయిన్‌పల్లి శ్రీధర్‌రావు, గౌరవ అధ్యక్షుడు భోగ రవిప్రసాద్, పట్టణ కోశాధికారి కొంగల రవీందర్‌రెడ్డితో పాటు ఉమ్మడి ధర్మపురి ప్రాంతానికి చెందిన ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రతినిధులు ఉన్నారు.

## పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

ముస్తాబాద్: సెప్టెంబర్ 25( ప్రజా జ్యోతి ): పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకుని ముస్తాబాద్ మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ మండల కార్యాలయంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల



అధ్యక్షులు సొల్ల క్రాంతికుమార్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సొల్ల క్రాంతికుమార్ మాట్లాడుతూ.. పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ తన జీవితాన్ని దేశ సేవకు అంకితం చేసి, ఏకాత్మ మానవతావాదం, అంత్యోదయ వంటి గొప్ప సిద్ధాంతాలను సమాజానికి అందించారని కొనియాడారు. సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు చేరాలన్నదే ఆయన ఆశయమని పేర్కొన్నారు. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ఉజ్వల, జనధన్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, స్వచ్ఛ భారత్, దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన వంటి పథకాల ద్వారా పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందన్నారు. "సబ్ కా సాత్ – సబ్ కా వికాస్ – సబ్ కా విశ్వాస్ – సబ్ కా ప్రయాస్" స్ఫూర్తితో ప్రతి వర్గానికి అభివృద్ధి ఫలాలు అందేలా పనిచేయడమే దీన్‌దయాళ్ ఉపాధ్యాయకు నిజమైన నివాళి అని అన్నారు. 2047 నాటికి ఆత్మనిర్భర్, సమృద్ధ, సమర్థ, సంపన్న భారత నిర్మాణానికి ప్రతి బీజేపీ కార్యకర్త క్రమశిక్షణతో, నిస్వార్థంగా ప్రజాసేవకు అంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లరపు సంతోష్ రెడ్డి, మెరుగు అంజగౌడ్, గోపి, జిల్లెళ్ల మల్లేశం, బాధ నరేష్, కోలా కృష్ణ, ధీటి సత్యం, మార్గాల వేణుగోపాల్, వినయ్, యాదగిరి, ప్రవీణ్, ఒరగంటి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## "డాజిల్"స్టోర్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ,సెప్టెంబర్,25:ప్రజాజ్యోతి. వేములవాడపట్టణంలోనిసెకండ్ బైపాస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన డాజిల్ స్టోర్ ను ప్రారంభించిన






మున్సిపల్ చైర్మన్,పుల్కం రాజు అనంత రం స్టోర్‌ను నిర్వాహకులు అ నిల్,వెంకటేష్‌లకుశుభాకాంక్షలుతెల ిపారు...
వేములవాడ పట్టణంలో నూ తన వ్యాపార సంస్థలు ప్రారంభం కావడం స్థానికంగా వ్యాపా ర,ఉపాధి అవకాశాల విస్తరణ కుదోహదపడుతుందనిచైర్మన్,పుల్కం రాజు అన్నారు.... ప్రజలకు నాణ్యమైన సేవలు, ఉత్పత్తులను అందిస్తూ డాజిల్ స్టోర్ మంచి ఆదరణపొందాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమం లోవేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి. రాజు, కౌన్సిలర్ సిరిగిరి సంగీత శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నా రు

## భూసేకరణలో దళారుల చేతిలో మోసపోవద్దు: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నేరుగా నష్టపరిహారం చెల్లింపు

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి: పెద్దపల్లి జిల్లాలోని రామగుండం, ఎన్టీపీసీ, సింగరేణి, రాజాపూర్ ప్రాంతాలలో జరుగుతున్న భూసేకరణతో పాటు, జాతీయ రహదారులు, రైల్వే మార్గాల విస్తరణ నిమిత్తం జరుగుతున్న భూసేకరణ ప్రక్రియకు సంబంధించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం నేరుగా బాధితులకే నష్టపరిహారం అందుతుందని, ఎవరైనా మధ్యవర్తుల మాటలు నమ్మి మోసపోవద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. రామగుండం, ఎన్టీపీసీ, సింగరేణి, రాజాపూర్ ప్రాంతాలలో సింగరేణి సంస్థకు సంబంధించిన భూసేకరణ జరుగుతుండగా, జిల్లాలో వివిధ ప్రాంతాలలో కొత్త



జాతీయ రహదారులు, రైల్వే మార్గాల నిర్మాణం కోసం భూములు సేకరిస్తుండగా, కొంతమంది దళారులు, మధ్యవర్తులు ప్రవేశించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ నష్టపరిహారం ఇప్పిస్తామని నమ్మిస్తూ అమాయక ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. భూమి కోల్పోతున్న బాధితులు ఎవరూ ఇలాంటి దళారులు, మధ్యవర్తుల మాయ మాటలను నమ్మి మోసపోవద్దని, ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రావాల్సిన నష్టపరిహారాన్ని ప్రభుత్వ అధికారులే నేరుగా బాధితులకు తెలియజేసి అందజేస్తారని, పరిశ్రమలు, సింగరేణితో పాటు నేషనల్ హైవేస్, రైల్వే భూసేకరణ విషయాలలోనూ మధ్యవర్తులు ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసినా, మోసపూరితంగా వ్యవహరించినా వెంటనే సంబంధిత అధికారులకు, పోలీసులకు సమాచారం అందించాలని, అనధికార వ్యక్తులను నమ్మి మోసపోవద్దు జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఫార్మసిస్టుల సేవలు అభినందనీయం

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పవిత్ర


పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి: ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర అధ్యక్షతన జిల్లా ఫార్మసిస్టుల బృందం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో డాక్టర్ వై. పవిత్ర కేక్ కట్ చేసి ఫార్మసిస్టులకు ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఫార్మసీ రంగం ప్రాధాన్యతను వివరిస్తూ ప్రతి



ఫార్మసిస్టు తన ఉద్యోగ ధర్మాన్ని సక్రమంగా నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడంలో ముందువరుసలో ఉంటారని అన్నారు. ఫార్మసిస్టుల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. వైద్యుడి అనంతరం ప్రతి వ్యాధిగ్రస్తుడి ఆరోగ్యం, ప్రాణాలను కాపాడడంలో ఫార్మసిస్టు కీలక పాత్ర పోషిస్తారని, ఫార్మసిస్టుగా పనిచేస్తున్నందుకు ప్రతి ఒక్కరూ గర్వపడాలని తెలిపారు. అనంతరం ఫార్మసీ ఆఫీసర్ల బృందం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై. పవిత్రను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సుధాకర్ రెడ్డి, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ లక్ష్మీ భవాని, డాక్టర్ సంజనేష్ కుమార్, ఫార్మసీ ఆఫీసర్లు రజిత, అరుణ, సదాశంకర్, ప్రభాకర్ తదితరులు, ఆరోగ్య విద్యా బోధకులు మధుసూదన్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ గొల్లపెల్లి పాఠశాలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ రాజగౌడ్

గొల్లపెల్లి సెప్టెంబర్ 25 ప్రజాజ్యోతి: జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజగౌడ్ గొల్లపెల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన



మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి విద్యా ప్రమాణాల మెరుగుదలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు ఈ కార్యక్రమం లో ఎంఇఓ మరియు ఉపాధ్యాలు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రగతిలో ఘనంగా గో విజ్ఞాన పరీక్షలు

రాయికల్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి) విద్యార్థులకు గో విజ్ఞాన పరీక్షలను నిర్వహించారు. విద్యార్థుల్లో గోవుల పట్ల అవగాహన, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, గో సంరక్షణ ప్రాధాన్యతపై జ్ఞానాన్ని పెంపొందించే ఉద్దేశంతో ఈ పరీక్షలను నిర్వహించినట్లు పాఠశాల



యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పరీక్షల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. గో సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, దేశీయ పశుసంపద ప్రాధాన్యత తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠ్యాంశాలతో పాటు ఇటువంటి విజ్ఞాన పరీక్షలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో సాధారణ జ్ఞానం, ఆసక్తి, పోటీతత్వ స్ఫూర్తి పెంపొందుతుందని పాఠశాల ప్రతినిధులు పేర్కొన్నారు.పరీక్షల నిర్వహణలో ఉపాధ్యాయులు విద్యార్థులకు అవసరమైన సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ గో సేవ ఖండ ప్రముఖ్ శ్రీ గద్దె సుమన్ పాల్గొన్నాడు.

## కొండాపూర్ పాఠశాలలను సందర్శించిన జిల్లా విద్యాధికారి

మేడిపల్లి: సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి: మేడిపల్లి మండలంలోని కొండాపూర్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాధికారి కె. రాము శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్స్ తదితర అంశాలను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు అందిస్తున్న బోధనా తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా విద్యాధికారి.. భోజనం నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సౌకర్యాలు



అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆకుల లక్షి నరసయ్య, గ్రామ సర్పంచ్ యాగండ్ల సంజన శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు సత్తార్ ఖలీదు, వేణుగోపాల్, సీఆర్పీ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కొత్త చెరువు-జీకే బంజారా రహదారి పనులకు శంకుస్థాపన

రఘునాథపాలెం ప్రజా జ్యోతి రఘునాథపాలెం: మండలంలోని పాపటపల్లి తండా నుంచి కొత్త చెరువు మీదుగా జీకే బంజారా వరకు రూ.25 లక్షలతో రహదారి నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు పనులకు శ్రీకారం చుట్టారు. ఎన్నో ఏళ్లుగా రహదారి ఇబ్బందులతో రైతులు, మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం లభించనుంది. రహదారి పూర్తయితే





పాపటపల్లి--జీకే బంజారా మధ్య రాకపోకలు సులభతరం కానున్నాయి. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ద్రాక్ష వతి, వెంకట్ నారాయణ,ఉపసర్పంచ్ లక్ష్మి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ లక్ష్మణ్ గౌడ్, తగరం రవీందర్, ఏలేశ్వరావు, కొండయ్య, దస్తగిరి, దంతాల రాజు ఉపేందర్, భద్రయ్య,లాలు, వార్డు సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లీ, బిడ్డల సంక్షేమ లక్ష్యంగా అంగన్వాడి కేంద్రాలు

• ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్యారాణి

చింతకాని సెప్టెంబర్25(ప్రజా జ్యోతి) తల్లీ ,బిడ్డలు,బాలింతల సంక్షేమ లక్ష్యంగా అంగన్వాడీ కేంద్రాలు పని చేస్తున్నాయని ఐ.సి.డి.ఎస్ చింతకాని సెక్టార్ సూపర్వైజర్ సంధ్యారాణి అన్నారు. శుక్రవారం చింతకాని మండల పరిధిలోని రేపల్లెవాడ అంగన్వాడి కేంద్రంలో టీచర్ ఉప్పలమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన 9వ జాతీయ పోషణ మాసం కార్యక్రమంలో సంధ్యారాణి మాట్లాడుతూ గర్భిణీ గా గుర్తించిన వెంటనే అంగన్వాడి కేంద్రంలో పేరు నమోదు చేసుకుని,ఆరోగ్యశాఖ సహకారముతో అందించే వ్యాధి నిరోధక టీకాలు, అంగన్వాడి టీచర్ల సలహాలు, సూచనలు పాటిస్తూ, కేంద్రాల నుంచి అందించే పోషక విలువలు కలిగిన ఆహారం



తీసుకోవాలని సూచించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంబికా, ఉప సర్పంచ్ కృష్ణ, గ్రామ కార్యదర్శి రామారావు, చిన్నారులు, బాలింతలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

• లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి చెక్కులను అందజేత

రఘునాథపాలెం, ప్రజా జ్యోతి ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం గణేశ్వరం, కొర్లబోడు తండా గ్రామాల్లో శుక్రవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో, ఆయన ఆదేశాల మేరకు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి చెక్కులను అందజేశారు.గణేశ్వరంలో సర్పంచ్ భుక్య నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ వల్లూరి





శ్రీనివాసరావు చెక్కులు పంపిణీ చేయగా, కొర్లబోడు తండాలో సర్పంచ్ చిన్నయ్య నాయక్ లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుగులోత్ నాగేష్, వార్డు సభ్యురాలు భూక్యా స్వాతి భాస్కర్, దరవత్ విష్ణు, భూక్యా వినోద్, గ్రామశాఖ అధ్యక్షుడు గాజుల రమేష్, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## ఘనంగా ఫార్మసీ దినోత్సవ వేడుకలు

• ఫార్మసిస్టుల సేవలను గుర్తించాలి: డాక్టర్ హారిక

చర్ల, సెప్టెంబర్ 25:(ప్రజా జ్యోతి): ప్రపంచ ఫార్మసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ హారిక ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఫార్మసిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ హారిక మాట్లాడుతూ ఈ ఏడాది ప్రపంచ ఫార్మసీ దినోత్సవ నినాదం "ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ఫార్మసిస్టుల సాధికారత" అని తెలిపారు. వైద్యులు, రోగుల మధ్య ఫార్మసిస్టులు వారధిగా పనిచేస్తూ సరైన మందులను, సరైన మోతాదులో అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు .మందుల వల్ల కలిగే దుష్ప్రభావాలను గుర్తించడం, ఔషధాల నిల్వ, గడువు తేదీలను పర్యవేక్షించడం వంటి బాధ్యతలను ఫార్మసిస్టులు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. యాంటీబయాటిక్స్ వినియోగం, డెంగ్యూ, మలేరియా, రక్తపోటు, మధుమేహం తదితర వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించడంలోనూ వారి పాత్ర ముఖ్యమన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయిలో ప్రభుత్వం అందించే ఉచిత మందులను ప్రజలకు పారదర్శకంగా పంపిణీ చేయడంలో



ఫార్మసిస్టులు కీలకంగా వ్యవహరిస్తున్నారని అన్నారు . ఫార్మసిస్టుల సేవలు లేకుండా ఆరోగ్య వ్యవస్థ సంపూర్ణం కాదని, వారి సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించి గౌరవించాలని డాక్టర్ హారిక కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్బీఎస్కే డాక్టర్ స్ఫూర్తి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామలక్ష్మి, ఫార్మసిస్టు నరసింహారావు, ఆర్బీఎస్కే ఫార్మసిస్టు దర్గా, నర్సింగ్ ఆఫీసర్ సుశీల, ఉమ, ల్యాబ్ టెక్నీషియన్ గోపి, ఆర్బీఎస్కే ఏఎన్ఎం భారతి, కామాటి స్వరూప, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి

• జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ పిలుపు

చర్ల, సెప్టెంబర్ 25:(ప్రజా జ్యోతి): ఆదివాసీల హక్కులు, భూములు, విద్య, ఉద్యోగాలు, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం కోసం రాజ్యాంగం కల్పించిన రక్షణలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు అక్టోబర్ 5న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.చర్ల మండల కేంద్రంలో శుక్రవారం జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. జీఎస్పీ జిల్లా అధ్యక్షుడు భీరబోయిన శేఖర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాయం సత్యనారాయణ మాట్లాడుతూ ఐదో షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసీల భూములు, సహజ వనరులను పరిరక్షించే 1/70 చట్టాన్ని కాపాడేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 1/70 చట్టానికి సంబంధించి సుప్రీంకోర్టులో కొనసాగుతున్న కేసుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి ఆదివాసీల హక్కులకు రక్షణ కల్పించే విధంగా



ప్రతివాద పిటిషన్ దాఖలు చేయాలని కోరారు.ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల భూముల పరిరక్షణ, భూ అక్రమాల నివారణకు సంబంధిత చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆదివాసీల హక్కుల సాధనే లక్ష్యంగా చేపట్టనున్న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో ఏజెన్సీ ప్రాంత ఆదివాసీలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడు ఇర్పా అంజిబాబు, జిల్లా కార్యదర్శి భీరబోయిన అరుణ, నాయకపోడు సంఘం మండల అధ్యక్షుడు వంటకాల మహేష్, మండల కార్యదర్శి నీలం వెంకటరమణ, సింగ శ్రీను, మడకం రాము, ఇర్ప రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అలుగు పారుతున్న చెరువు మాదారం

• వర్షాలతో పరవాళ్ళు తొక్కుతున్న జలపాతం • భారీ వర్షాలతో, మత్స్యకారుల సందడి
• పండుగల సంతరించుకుంటున్న చెరువు మాదారం, అలుగు ప్రాంతం

నేలకొండపల్లి, సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో నెలకొండపల్లి మండల కేంద్రంలోని చెరువు మాదారం చెరువు ప్రకృతి సోయగారాలతో కనువిందు చేస్తుంది. అలుగు పైనుంచి జూలు వారుతున్న వర్షపు ధరలు అందమైన జలపాతంగా మారి చూపర్ను కట్టిపడేస్తున్నాయి. భారీ వర్షాలు రావడంతో, అలుగు పోసి జలధారులు కిందికి జూలు వాడటంతో ఆ ప్రాంతంలో సందర్శకులతో సందడి కనిపించింది.

**అలుగు పారటంతో సందర్శకుల సందడి.**

అలుగు మారటంతో సందర్శకుల సందడి మరింత పెరిగింది. నెలకొండపల్లి మండల ప్రజలతోపాటు,



ఎన్టీఆర్ జిల్లాతో పాటు, హైదరాబాద్ నుండి కూడా సందర్శకుల సందడి మరింత పెరిగింది. ఈ ప్రాంతాన్ని వీక్షించేందుకు యువత కుటుంబాలు జలపాతాన్ని వీక్షించేందుకు వస్తుంటారు. ఈ జల ధారల మధ్య సెల్ఫీలు ఫోటోలు తీసుకుంటూ ప్రకృతి అందాలు ఆస్వాదిస్తున్నారు.

**పర్యాటక ప్రాంతంగా తీర్చిదితే..**

చెరువు మాదారం చెరువు అలుగు పోయడంతో, సహజ అందాలను కాపాడుకునే అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తే చెరువు మాదారం ప్రత్యక్ష పర్యాటక గుర్తింపు వచ్చే అవకాశం ఉందని ప్రజలు పేర్కొంటున్నారు.



సందర్శకులకు సురక్షితమైన నడక మార్గాలు, కూర్చునేందుకు వారికి పార్కింగ్, త్రాగునీరు, పరిశుభ్రతతో పాటు జలపాతం వద్ద ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

**మత్స్యకారుల సందడి.**

నిన్నటి వరకు ఏడాది తలపించే చెరువు.. నేడు చెరువు నిండు నీటితో తుడుకిసలాడుతుంది. ఆయకట్టు రైతులు



చుట్టూ పక్క ల గ్రామ ప్రజలు ఆందోళన చెందారు. ఎట్టకేలకు ఇటీవల కురిసిన వర్షాలకు వరద నీరు భారీగా రావడంతో చెరువు నుండి అలుగు పోస్తుంది. నిన్నటి వరకు ఎండిన చెరువు ఒకసారిగా నీటితో కనిపించడంతో భారీ సంఖ్యలో చెరువు వద్దకు వచ్చి సందడి చేస్తున్నారు. మత్స్యకారులు వలలు వేసి, తక్కువ ధరలకు చేపలు అమ్మకాలతో, పండుగ వాతావరణం సంతరించుకుంది.



**రోడ్డు మార్గం లేక అవస్థలు..**

భారీ వర్షాలు కారణంగా, ఏళ్ల తరబడి, తాత్కాలికంగా వేసే రోడ్లన్నీ, భారీ వర్షాలతో కుట్టకపోవడంతో, సందర్శకులకు ఇబ్బందిగా మారింది. ప్రభుత్వాలు మారిన, ఇక్కడ పట్టించుకునే నాధుడే లేడంటూ, సందర్శకులు వాపోతున్నారు. చెరువు మాదారం నుండి... మంగాపురం వల్లభి రావి గూడెం వెళ్లే ప్రజలు, రోడ్డు కొట్టకపోవడంతో, అవస్థలు పడుతున్నారు. ఇకనైనా అధికారులు, స్పందించి రోడ్డు మార్గం వేస్తారో లేదో వేచి చూడాల్సిందే..

## గోదావరి వరద పరిస్థితిపై అధికారులందరూ ఆ ప్రముత్తంగా ఉండాలి

• జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 25 ,(ప్రజా జ్యోతి) తుఫాన్ కారణంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి క్రమేనా పెరుగుతున్న గోదావరి వరద పరిస్థితి పై అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు, వరద పరిస్థితిపై శుక్రవారం కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులు, తహసీల్దార్లతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వర్షపాతం, గోదావరి నీటిమట్టం, రహదారులు, వంతెనలు, పాఠశాలలు, పంటలు, ఇళ్ల నష్టంపై మండలాల వారీగా వివరాలు తెలుసుకున్నారు. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రాణహిత నుంచి సుమారు లక్ష క్యూసెక్కుల ప్రవాహం వస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల ప్రకారం నీటిమట్టం 25 నుంచి 30 అడుగుల వరకు



పెరిగే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమాల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు, బారికేడింగ్, సిబ్బంది విధులను పర్యవేక్షించాలని ఆదేశించారు.జిల్లాలోని పాత వంతెనలు, కల్వర్టులు, రహదారులను పరిశీలించి ప్రమాదకర ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ములకలపల్లి వద్ద దెబ్బతిన్న వంతెనపై రాకపోకలను నిలిపివేసి ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. దెబ్బతిన్న బ్రిడ్జి పనికి మరమ్మతుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలను వినియోగించకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కలెక్టర్ సూచించారు. తాగునీరు, మధ్యాహ్న భోజనం కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రస్తుతం వర్షాలతో పంటలకు ఎలాంటి నష్టం లేదని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. పంటలు, ఇళ్ల నష్టం తదితర పరిస్థితులను పరిశీలించి నష్టం ఉంటే వెంటనే నివేదించాలని కలెక్టర్ సూచించారు.అధికారులు హెడ్క్వార్టర్లలో అందుబాటులో ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించాలని కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

# ముంపు ప్రాంతాల్లో అధికారుల పర్యటన

• వర్షాలతో ఐదు గ్రామాలకు రాకపోకల కష్టాలు • ఈతవాగు బ్రిడ్జి ముంపుతో నిలిచిన రాకపోకలు
• వర్షాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: లింగాపురం ఉపసర్పంచ్ నాని

చర్ల, సెప్టెంబర్ 25:(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో చర్ల మండలంలోని కొత్తపల్లి, లింగాపురం, గొంపల్లి, మొగళ్ళపల్లి, జీపీపల్లి గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లడంతో పాటు చిన్న వంతెనలు ముంపునకు గురవుతున్నాయి. ముఖ్యంగా ఈతవాగు బ్రిడ్జి ముంపునకు గురికావడంతో ఆయా గ్రామాల ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.రైతులు వ్యవసాయ పనులకు వెళ్లడం, విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడం, అత్యవసర వైద్యం కోసం ఆసుపత్రులకు చేరుకోవడం, ఉపాధి పనులకు వెళ్లే కార్మికులు, నిత్యావసర సరుకులు తెచ్చుకునే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పరిస్థితిని గమనించిన అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామాల్లో పర్యటించి ప్రజలకు పలు జాగ్రత్తలు సూచించారు.చర్ల సీఐ రాజు వర్మ, తహసీల్దార్ శ్రీనివాసరావు, లింగాపురం గ్రామపంచాయతీ కార్యదర్శి నరసింహారావు, ఉపసర్పంచ్ తడకల నరేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బండారు రామకృష్ణతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులతో కలిసి పరిస్థితిని పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా అధికారుల నుంచి సూచనలు అందిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు, ప్రజాప్రతినిధులు సూచించారు. అవసరమైతే లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత



ప్రాంతాలకు తరలించే అవకాశం ఉంటుందని, ఎవరూ వాగులు, వంకలు, ముంపు ప్రాంతాల్లోకి వెళ్లవద్దని హెచ్చరించారు. ప్రజలకు అధికారులు, ప్రజాప్రతినిధులు నిత్యం అందుబాటులో ఉంటారని తెలిపారు.

# అర్నాబ్ తుఫాన్ బాధితులకు అండగా ఉంటాం

• అధైర్య పడకండి బాధితులకు త్వరలోనే నష్టపరిహారం: ఎమ్మెల్యే కూనం నేని భరోసా

కొత్తగూడెం కలెక్టరేట్, పాల్వంచ/ సెప్టెంబర్ 25,(ప్రజా జ్యోతి) ఇటీవల కురిసిన భారీ వర్షాలు, తుఫాను బీభత్సానికి తీవ్రంగా దెబ్బతిన్న మండల పరిధిలోని దంతాలబోరే ఎస్ కాలనీ గ్రామాన్ని స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు శుక్రవారం అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అర్నాబ్ తుఫాను సృష్టించిన నష్టాన్ని, గ్రామంలో కూలిపోయిన ఇళ్లను అయిన పరిశీలించారు. సర్వస్వం కోల్పోయిన బాధితులను కలిసి వారిని ఓదార్చారు. అన్ని విధాలా అండగా ఉంటామని అధైర్యపడవద్దని వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్థులు తమకు జరిగిన ఆస్తి నష్టం, విద్యుత్ లేక పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే కూనంనేని వెంటనే గ్రామంలో నిలిచిపోయిన విద్యుత్‌ను పునరుద్ధరించడానికి తక్షణ చర్యలు చేపట్టాలని, వైద్య





శిబిరం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇళ్లు దెబ్బతిన్న పేదలకు ప్రభుత్వ నియమావళి ప్రకారం నష్టపరిహారం అందేలా త్వరగా నివేదికలు తయారు చేయాలని రెవెన్యూ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి గ్రామానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయిస్తామని బాధితులకు హామీ ఇచ్చారు, ఎమ్మెల్యే వెంట సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, తహసిల్దార్ దారా ప్రసాద్ ఎం.పి.డి.ఓ.రాజారావు , ఎలక్ట్రికల్ డి ఈ , ఏఈ లు అగ్రికల్చరల్ ఏవో, జిల్లా కార్యవర్గ సభ్యులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు నిమ్మల రాంబాబు, నారాయణపేట సర్పంచ్ సరస్వతి, నాయకులు కోలేటి రాంబాబు, ప్రేమచంద్, ప్రశాంత్, సాయిలి శ్రీను, సిహెచ్ శ్రీను, సాయిలి ఎంకన్న, వెల్లంకి శివరావు, సత్యనారాయణ రాజు, మేక రాంబాబు, జకరయ్య, అమీర్, మోహన్, అల్లి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ నిర్వహణ నిర్లక్ష్యం తోనే రిమ్స్ లో చిన్నారుల మృతి

## ఆదిలాబాద్ ఎం.పీ జీ నగేష్

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 25,(ప్రజా జ్యోతి):
రాష్ట్ర ప్రభుత్వం నిర్వహణ నిర్లక్ష్యంతోనే ఆదిలాబాద్ రిమ్స్ లో అభం శుభం తెలి యని చిన్నారులు మృతి చెందారని ఆదిలాబాద్ పార్ల మెంట్ సభ్యులు గోడం నగే ష్ అన్నారు. శుక్రవారం రి మ్స్ పిల్లల వార్డు నీ పరిశీ లించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రిమ్స్ లో గ తంలో ఉన్నా ప్రభుత్వం కా నీ





ఇప్పుడున్న ప్రభుత్వం కా నీ వెనక బడిన ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించిన రిమ్స్ పై నిర్లక్ష్యమే కారణమని అ న్నారు. కేంద్ర ప్రభుత్వం సూ పర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించిన నిర్వహణ చేయ వలసిన రాష్ట్ర ప్రభుత్వం గా లికి వదిలేసిందని అన్నారు. ఆసుపత్రిలో సరైన సిబ్బంది లేక పోవడం సూపరైంటెంట్ లేడు, ఆర్.ఓ లేరు, అటెండ ర్ నుంచి డైరెక్టర్ వరకు ఒకే ఒక్కరూ గా వ్యవహరి స్తు న్నారని అన్నారు.ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. అనంతరం సంఘటన విచా రణ అధికారి ఐటిడిఏ పీవో యువరాజ్ స్మార్ట్ అడిగి వివరణ తెలుసుకున్నారు. వారితో బీజేపీ రాష్ట్ర కౌన్సి ల్ మెంబర్ తాటిపల్లి గంగా ధర్ రావు మాజీ రైల్వే బోర్డు మేంబర్ జి వి రమణ,మాజీ జడ్పీటీసీ నారాయణ, నా యకులు కనపర్తి చంద్ర కాం త్ జాదవ్ రమేష్ సదా నం ద్, రాజేశ్వర్, బోరే రవీంద ర్, అరుణ్, చట్ల సుఖదేవ్, భూమయ్య తదితరులు ఉన్నారు.

## రిమ్స్ అగ్ని ప్రమాద ఘటన లోమృతి చెందిన చిన్నారి కుటుంబానికి రూ.5 లక్షలు

### మూలగూడ గ్రామంలో చి న్నారి కుటుంబాన్ని పరా మ ర్శించిన ఐటీడీఏ ప్రాజెక్టు అ ధికారి మంద మకరందు

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 25, (ప్రజాజ్యోతి):
గత సోమవారం రాత్రి రిమ్స్ ఆసుపత్రిలో జరిగిన అగ్ని ప్రమాదంలో మృతి చెందిన మూలగూడ గ్రామానికి చెం దిన చిన్నారి కుటుంబాన్ని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శుక్రవారం పరామర్శించారు. ఆసిఫాబాద్ జిల్లా లింగాపూ ర్ మండలం మూలగూడ గ్రామానికి చేరుకున్న ప్రాజెక్టు అధికారి, చిన్నారి తల్లిదం డ్రులను కలిసి ఘటనకు సం బంధించిన వివరాలను అడి గి తెలుసు కున్నారు. ఈ సం దర్భంగా చిన్నారి మృతి ప ట్ల ప్రాజెక్టు అధికారి తీవ్ర వి





చారం వ్యక్తం చేశారు. చి న్నారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రభు త్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆపద సమయంలో బాధిత కుటుం బానికి అవసరమైన సహా య సహకారాలు అందిం చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపా రు. రిమ్స్ ఆసుపత్రిలో జరి గిన అగ్ని ప్రమాదంలో చి న్నారి మృతి చెందడంతో బాధిత కుటుంబానికి తెలం గాణ ప్రభుత్వం తరపున మంజూరైన రూ.5 లక్షల ఆ ర్థిక సహాయానికి సంబంధిం చిన చెక్కును ప్రాజెక్టు అధి కారి చిన్నారి తల్లిదండ్రులకు అందజేశారు. ప్రభుత్వం త రపున అందుతున్న ఆర్థిక స హాయాన్ని కుటుంబ అవస రాలకు వినియోగించు కో వాలని సూచించారు. బాధి త కుటుంబ పరిస్థితిని అధి కారులు సైతం పరిశీలించి, వారికి అందాల్సిన ప్రభుత్వ సహాయ కార్యక్రమాలు, సం క్షేమ పథకాలపై అవసరమై న చర్యలు తీసుకో వాలని ప్రాజెక్టు అధికారి సంబంధిత అధికారులకు సూచించారు. కుటుంబానికి ప్రభుత్వ పరం గా అందాల్సిన సహాయాన్ని నిబంధనల ప్రకారం అందిం చేందుకు అధికారులు సమ న్వయంతో పనిచేయాలని తెలిపారు.ఈ సందర్భంగా చిన్నారి తల్లిదండ్రులు ప్ర భుత్వానికి కృతజ్ఞతలు తె లిపారు. తమ కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహా యం అందించినం దుకు అధి కారులకు ధన్యవాదాలు తె లియజేశారు.ఈ కార్యక్ర మంలో ఏపీఓ పీవీటీవీ ఆ త్రం భాస్కర్ , ఎంపీడీఓ, మండల వ్యవసాయ అధి కారి, ఏఈ (హౌసింగ్) తది తర అధికారులు పాల్గొన్నా రు.

# ఎస్ఐఆర్‌లో పొరపాట్లకు తావులేకుండా చూడాలి

### - అర్హులైన ఓటరు పేరు తొలగకూడదు.. డూప్లికేట్, అనర్హులపై క్షుణ్ణంగా పరిశీలించాలి - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):
ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్– 2026) ప్రక్రియను పూర్తి పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం వికారాబాద్ జిల్లాలో పర్యటించిన ఆయన కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దీపక్ తివారితో కలిసి ఆలంపల్లి 169, 170, శివారెడ్డిపేట 133, 134 పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్ఓల నుంచి ఇప్పటివరకు జారీ చేసిన నోటీసులు, పెండింగ్‌లో ఉన్న నోటీసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఓటర్లు సరైన ధ్రువపత్రాలు సమర్పించని సందర్భాల్లో నిబంధనల ప్రకారం ఆర్ఐ ద్వారా పంచనామా నిర్వహించాలని సూచించారు. అనంతరం కలెక్టరేట్‌లో వికారాబాద్, పరిగి, కొడంగల్ నియోజకవర్గాల ఈఆర్ఓలు, తహసీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఓటర్ల వివరాల పరిశీలన, పాత ఓటర్ల జాబితాలతో మ్యాపింగ్, నో మ్యాపింగ్, అనోమలీస్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అర్హత ఉన్న ఒక్క ఓటరు పేరు కూడా తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అదే సమయంలో అనర్హులు, డూప్లికేట్ ఎంట్రీలు, చిరునామా మార్పులను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని స్పష్టం చేశారు.





ఇంటింటి వెరిఫికేషన్, ధ్రువపత్రాల పరిశీలన, డేటా ఎంట్రీ, మ్యాపింగ్ తదితర ప్రక్రియలను బాధ్యతాయుతంగా నిర్వహించాలని బీఎల్ఓలను ఆదేశించారు. పెండింగ్ అంశాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, ప్రతి దరఖాస్తు, అభ్యంతరం, నోటీసు, ఫైల్ డిస్పోజల్ వివరాలను రికార్డుల్లో నమోదు చేయాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎదురయ్యే సాంకేతిక, క్షేత్రస్థాయి సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రక్రియపై రాజకీయ పార్టీలకు పూర్తి అవగాహన కల్పించేందుకు సంబంధిత నాయకులతో సమావేశాలు నిర్వహించాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటాచారి, ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుటుర్, డీఎస్పీ అంజయ్య, డీఆర్ఓ స్వర్ణలత, ఆర్డీఓ వాసుచంద్ర, మూడు నియోజకవర్గాల మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ రహదారుల అభివృద్ధికి వేగం..

### అక్టోబర్ 25 నుంచి హ్యామ్ రోడ్ల పనులు..: మంత్రి ధనసరి అనసూయ సీతక్క..

హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 ప్రజాజ్యోతి:
గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. హనుమకొండ కలెక్టరేట్‌లో ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా హ్యామ్ విధానంలో 18,472 కిలోమీటర్ల గ్రామీణ రహదారులను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. తొలివిడతలో 7,448 కిలోమీటర్ల మేర రోడ్ల పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. సుమారు 3 వేల గ్రామపంచాయతీల పరిధిలో ఈ పనులు కొనసాగుతాయని చెప్పారు. రోడ్ల నిర్మాణంతో పాటు 15 ఏళ్ల పాటు వాటి నిర్వహణ బాధ్యతను కాంట్రాక్టర్లే చేపట్టేలా ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో హ్యామ్ రోడ్ల పనులు ప్రారంభించే తేదీలను కాంట్రాక్ట్ ఏజెన్సీలకు నిర్దేశించినట్లు తెలిపారు. అక్టోబర్ 25 నుంచి కొన్ని పనులు, నవంబర్ మొదటి వారం నుంచి మరికొన్ని పనులు ప్రారంభించాలని ఆదేశించినట్లు చెప్పారు. ప్రతి ఆవాసం నుంచి గ్రామపంచాయతీకి, గ్రామపంచాయతీ నుంచి మండల కేంద్రానికి రహదారి సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ప్రాజెక్టును చేపట్టిందన్నారు. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలపై అసెంబ్లీలో చర్చించినట్లు మంత్రి తెలిపారు. ఉపాధి హామీ పనులను కేవలం ఉపాధి కల్పనకే పరిమితం చేయకుండా గ్రామాల్లో శాశ్వత ఆస్తుల నిర్మాణానికి వినియోగిస్తున్నామని చెప్పారు. జలసిరి కార్యక్రమం కింద ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి గ్రామానికి ఊటకుంట, పంటలకు పంట కుంటలు, ఏజెన్సీ గ్రామాల్లో వాగుల వద్ద చెక్‌డ్యామ్‌ల నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా గ్రామాల సమగ్ర అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి, గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో చేపట్టాల్సిన పనులను మ్యాప్ రూపంలో సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామీణాభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని చెప్పారు. ఉపాధి హామీ పథకంలో పంట కుంటలు, పశువుల కొట్టాలు, కోళ్ల పెంపక కేంద్రాలు వంటి పనులను కూడా చేపడుతున్నట్లు తెలిపారు. తాగునీటి సమస్యలపై మంత్రి మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో కొన్ని ప్రాంతాల్లో భూగర్భజలాలు తగ్గి, వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయని చెప్పారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటి వనరులు తాగునీటి అవసరాలకు సరిపడే స్థాయిలో ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో స్పెషల్ సీఎస్ దాన కిషోర్, కమిషనర్ దివ్య దేవరాజన్, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్‌తో పాటు ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాలకు చెందిన అధికారులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.







# పోలీసులపైకి దూసుకొచ్చిన కారు

### ఇద్దరు కానిస్టేబుళ్లకు తీవ్ర గాయాలు

కరీంనగర్, సెప్టెంబర్ 25,(ప్రజాజ్యోతి):
గణేష్ నిమజ్జనం బందోబస్తులో భాగంగా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్న పోలీసుల పైకి కారు దూసుకొచ్చింది.ఆదర్శనగర్ బోర్డు వద్ద శుక్రవారం తెల్లవారుజామున





2 గంటల సమయంలో జరిగిన ఈ ప్రమాదంలో ఇద్దరు కానిస్టేబుళ్లు తీవ్రంగా గాయపడ్డారు.కరీంనగర్ త్రీటౌన్ సీఐ తిరుమల్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన కానిస్టేబుళ్లు శివకుమార్,రాజరత్నం ద్విచక్రవాహనంపై ట్రాఫిక్ మళ్లింపు విధులు నిర్వహిస్తుండగా చొప్పదండి వైపు వెళ్తున్న టీఎస్ 11 ఈఎల్ 8787 నంబరు గల హ్యుందాయ్ క్రెటా వారి వాహనాన్ని ఢీకొట్టింది.కారు ఢీకొట్టడంతో ఇద్దరు కానిస్టేబుళ్లు రోడ్డుపై పడిపోయారు.వారి తల,కాళ్లకు గాయాలై రక్తస్రావమైంది.వెంటనే వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.కారు నడుపుతున్న గాసికంటి అరవింద్‌కు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలో మద్యం ఉన్నట్లు నిర్ధారణ అయింది.ఈ ఘటనపై కేసు నమోదు చేసి ప్రమాదానికి దారితీసిన పూర్తి కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

# మోటార్లు నడిపి రిజర్వాయర్లను నింపాలి

ఉద్దేశంతో కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవస్థను నిర్మించి, 141 టీఎంసీల సామర్థ్యం గల రిజర్వాయర్లను ఏర్పాటు చేశారని వెల్లడించారు. గోదావరిలో వరద వచ్చినప్పుడు ఆ నీటిని ఒడిసిపట్టి రిజర్వాయర్లను నింపితే రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుంద న్నారు. ఒకవైపు వర్షాభావ పరిస్థితులు, మరోవైపు గోదావరిలో భారీ వరద ప్రవాహం ఉన్నా, ఆ నీటిని ఎత్తిపోసి రిజర్వాయర్లను నింపడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం ఆందోళన కలిగిస్తోందని తెలిపారు. నీళ్లు అందక పంటలు ఎండిపోతుంటే, మీరు మాత్రం ప్రాజెక్టుల మీద రాజకీయాలు చేస్తూ పంటలు ఎండగొడుతున్నారని విమర్శించారు. గోదావరి జలాలను లిఫ్ట్ చేయకుండా చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. ఒకవైపు గోదావరిలో వరద ప్రవాహం కొనసాగుతుంటే, మరోవైపు అన్నపూర్ణ రిజర్వాయర్, రంగనాయక సాగర్ రిజర్వాయర్ డెడ్ స్టోరేజీలో ఉన్నాయని, మల్లన్న సాగర్ రిజర్వాయర్‌లో ప్రస్తుతం 13 టీఎంసీలు మాత్రమే ఉండడం ఆందోళన కలిగిస్తుందన్నారు. ఇక్కడ 50 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం అందుబాటులో ఉందన్నారు. మల్లన్న సాగర్ నిండుకుండలా మారితే హైదరాబాద్ తాగునీటి అవసరాలతో పాటు, మూసీ ప్రాజెక్టుకు కూడా ఇక్కడి నుంచి నీటిని తరలించే అవకాశం ఉంటుందని సూచించారు. కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్‌లోనూ 15 టీఎంసీలకు కేవలం 6 టీఎంసీలే ఉన్నాయని, ఇక్కడికి సైతం నీటిని ఎత్తిపోస్తే యాదాద్రి భువనగిరి జిల్లాలోని బస్వాపూర్, గంధమల్ల రిజర్వాయర్లకు ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. ఎల్లంపల్లిలో నీటి ఎత్తిపోతలు ప్రారంభిస్తే మిడ్ మానేరు సహా అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, గంధమల్ల, బస్వాపూర్ రిజర్వాయర్లకు నీటిని తరలించడంతో పాటు హైదరాబాద్ తాగునీటి అవసరాలకు కూడా పూర్తి పరిష్కారం లభిస్తుందని సూచించారు. ఈ రిజర్వాయర్లను నింపడం వల్ల దాదాపు 5 లక్షల ఎకరాల సాగు విస్తీర్ణానికి దోహదం చేసినట్లవుతుందని తెలిపారు. మరోవైపు మిడ్ మానేరు దిగువన ఉన్న లోయర్ మానేరు డ్యాం (ఎల్.ఎం.డి.)లో ప్రస్తుతం 11 టీఎంసీలు మాత్రమే ఉన్నాయని, ఇక్కడికి నీటిని తరలిస్తే కరీంనగర్, వరంగల్ జిల్లాల సాగు, తాగునీటి అవసరాలు తీరుతాయని వివరించారు. పెద్దపల్లి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్, యాదాద్రి భువనగిరి, మేడ్చల్–మల్కాజ్‌గిరి, హైదరాబాద్ జిల్లాల్లోని రైతులు, ప్రజలకు ఎంతో మేలు చేసిన వారవుతారని తెలిపారు. సిద్దిపేట జిల్లా నర్మెట్టలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన పామాయిల్ ఫ్యాక్టరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారని లేఖలో పేర్కొన్నారు. పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నిర్వహణ కోసం రంగనాయక సాగర్ రిజర్వాయర్ నుంచి నీటిని తరలించేందుకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశామని , రంగనాయక సాగర్‌లో నీళ్లు లేకపోవడం వల్ల పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నిర్వహణ ఇబ్బందిగా మారిందని వెల్లడించారు. గోదావరి నదిలో ఎల్లంపల్లి వద్ద వరద ప్రవాహం భారీగా కొనసాగుతున్నది. ఈ పరిస్థితిని అనుకూలంగా మార్చుకొని అన్ని మోటార్లను నడిపి నీళ్లు లిఫ్ట్ చేసే అవకాశం ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఉద్దేశపూర్వకంగా మీరు చేస్తున్న నిర్లక్ష్యం రైతుల పాలిట శాపంగా మారుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. జలకళతో కనిపించాల్సిన రిజర్వాయర్లు ఎండిపోయి కనిపిస్తున్నాయంటే దానికి కారణం నీటి నిర్వహణలో ప్రభుత్వ వైఫల్యమేనని విమర్శించారు. రాజకీయాలను పక్కన పెట్టి రైతు ప్రయోజనాల కోసం ఆలోచించాలని, ప్రకృతిపై నెపం నెట్టి రైతులకు సాగు నీళ్లు ఇచ్చే బాధ్యత నుంచి తప్పించుకోవద్దని కోరారు.



### కేరళం రాజకీయాలతో దిల్లీలో

# సునామీ రేపుతుంది

పురస్కారానికి ఎంపిక చేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు లౌకిక శక్తులన్నీ ఏకం కావాలని పిలుపునిచ్చారు. మతతత్వ శక్తులను వ్యతిరేకించడమే ఆర్యదాన్ మొహమ్మద్‌కు అసలైన నివాళి అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశంలో ఓట్ల దొంగతనం, పార్టీల దొంగతనం, నిధుల దొంగతనం జరుగుతోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం దేశ యువత భవిష్యత్తును దొంగిలిస్తోందని విమర్శించిన ఆయన, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాజ్యాంగ వ్యతిరేక శక్తులను ఓడించాలని ప్రజలను కోరారు. రాహుల్ గాంధీ తదుపరి భారత ప్రధాని అవుతారని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. దేశ భవిష్యత్తును నిర్దేశించే రాజకీయ పోరాటం "గాంధీ పరివార్", "సంఘ్ పరివార్" మధ్యే జరుగుతోందని ఆయన అభివర్ణించారు. ఆర్ఎస్ఎస్ మతం, కులం, ప్రాంతం, భాషల పేరుతో దేశాన్ని విచ్ఛిన్నం చేస్తోందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ఈ దేశం సంఘ్ పరివార్ వైపు ఉంటుందా లేక గాంధీ పరివార్ వైపు ఉంటుందా అనేది తేల్చుకోవాల్సిన సమయం వచ్చిందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.



# ఆర్టీసీ ఎన్నికల్లో టీడబ్ల్యుయూకే కాంగ్రెస్ మద్దతు

మారింది. తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ (టీడబ్ల్యుయూ)కు పార్టీ తరఫున పూర్తి మద్దతు ఇస్తున్నట్లు టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు.ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో టీడబ్ల్యుయూకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉంటుందని మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. ఈ విషయాన్ని పార్టీ నాయకులు, ఎమ్మెల్యేలు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులకు తెలియజేసినట్లు తెలుస్తోంది. తమ నియోజకవర్గాల పరిధిలోని ఆర్టీసీ డిపోల్లో టీడబ్ల్యుయూకు సహకారం, సమన్వయం అందించాలని పార్టీ శ్రేణులకు సూచించినట్లు సమాచారం. మహేశ్ కుమార్ గౌడ్ అధ్వర్యంలో జరిగిన ఎన్నికల సన్నాహక సమావేశంలో కాంగ్రెస్ నేతలు, టీడబ్ల్యుయూ ప్రతినిధులు పాల్గొన్నారు. కార్మికుల సమస్యలు, పని పరిస్థితులు, పెండింగ్ అంశాలు, ఆర్టీసీ భవిష్యత్ తదితర అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. టీడబ్ల్యుయూ విజయం కోసం క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఆర్టీసీ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ మరో కీలక నిర్ణయం తీసుకుంది. టీపీసీసీ ఉపాధ్యక్షుడు, జీహెచ్ఎంసీ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్‌ను పార్టీ ఎన్నికల సమన్వయకర్తగా నియమించింది. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ నేతలు, కార్మిక సంఘం ప్రతినిధుల మధ్య సమన్వయం చూసే బాధ్యతను బొంతు రామ్మోహన్‌కు అప్పగించింది. డిపోల వారీగా పార్టీ నాయకులు, కార్మిక సంఘం ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ వ్యూహం సిద్ధం చేసుకుంటోంది. అయితే ఎన్నికల్లో తుది నిర్ణయం ఆర్టీసీ కార్మికుల ఓట్ల ద్వారానే వెలువడనుంది. తెలంగాణ ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల షెడ్యూల్‌ను కార్మిక శాఖ ఈనెల 18వ తేదీన విడుదల చేసింది. షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 9వ తేదీన ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. రహస్య బ్యాలెట్ విధానంలో ఎన్నికలు నిర్వహిస్తారు. పోస్టల్ బ్యాలెట్ కోసం అక్టోబర్ 14, 15వ తేదీలను కేటాయించారు. అక్టోబర్ 17వ తేదీన ఫలితాలను ప్రకటించనున్నారు. చివరిసారిగా ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు 2016లో జరిగాయి. దీంతో సుదీర్ఘ విరామం తర్వాత జరుగుతున్న ఈ ఎన్నికలకు కార్మిక సంఘాలు ప్రాధాన్యం ఇస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ డిపోల్లో ఇప్పటికే ప్రచార కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఆర్టీసీలో గుర్తింపు సంఘం హోదా కోసం పలు కార్మిక సంఘాలు పోటీకి సిద్ధమవుతున్నాయి. తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్‌తో పాటు ఎంప్లాయిస్ యూనియన్, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్, కార్మిక సంఘ్, తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ వంటి సంఘాలు ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేందుకు సిద్ధమవుతున్నాయి.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967